భారతి

వ్యవస్థాపకులు
దేశోద్ధారక నాగేశ్వరరావుపంతులు

ఆగష్టు 1976

వెల: రూపాయిన్నర

1

KLVA104M134

భారతి

మాసపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938-1972)

*

ఆగస్టు 1976

సంపుటము : 53 సంచిక : 8

విడిప్రతి వెల రూపాయిన్నర

వన్యమృగ సంరక్షణ: నూతన దృక్పథం అవసరం

నేడు వన్యమృగాలు చాలా తక్కువగా ఉన్నాయి. వాటికి తగిన రక్షణ చాలా అవసరం. చట్ట విరుద్ధమైన వేట, వలవేయడాన్ని అరికట్టడంలో మాకు తోడ్పడండి. వన్యమృగ సంరక్షణలో మీ సహకారాన్ని కోరుతున్నాం.

1972వ సంవత్సరపు వన్యమృగ సంరక్షణ చట్టం క్రింద దిగువ చర్యలు నేరంగా పరిగణించబడతాయి. యీ చట్టం 1973 ఆగస్టు 1వ తేదీనుండి ఆంధ్రప్రదేశ్‌లో అమలులో ఉంది.

1. అటవీ ప్రాంతాల లోపలగాని, వెలుపలగాని లైసెన్సు లేకుండా వేటాడడం చట్టవిరుద్ధం.

2. పెద్దపులి, చిఱుతపులి, నల్లజింక, తోడేలు, అడవిదున్న, మొసలి, నెమలి, బాతి కొంగలను వేటాడడం పూర్తిగా నిషేధించబడింది. చట్టాన్ని అతిక్రమించిన వారికి ఆరునెలలనుండి ఆరు సంవత్సరాలవరకు జైలుశిక్ష, రు. 500 లకు తక్కువ కాకుండా జరిమానా విధిస్తారు.

3. చట్టంలోని 1వ షెడ్యూలు 2వ షెడ్యూలులోని రెండవ విభాగంలో నిర్దేశించిన పెద్దపులి, చిఱుతపులి, నల్లజింక, నెమలి, మొసలి, యితర జంతువులనుండి లభించిన ఉత్పత్తులను, మృగాల వస్తువులను, ట్రోఫీలను కలిగివున్న యజమానులు ఆ వివరాన్ని ప్రకటించాలి.

4. లైసెన్సు లేకుండా వేటాడి పట్టుకున్న జంతువులు, జంతువుల వస్తువులు ట్రోఫీలలో గానీ, వన్యమృగాలనుండి పొందిన మాంసం విషయాలలోగానీ వ్యాపార వాణిజ్యాలు జరపడం చట్టవిరుద్ధమైన చర్య.

5. లైసెన్సు లేకుండా వన్యమృగాలనుండి పొందిన మాంసాన్ని వండడం, పట్టించడం, నిషేధించబడింది.

6. లైసెన్సు డీలర్లనుండి వన్యమృగాలను, పక్షులను, జంతువుల వస్తువులను, ట్రోఫీలను కొనుగోలు చేయడం చట్టవిరుద్ధమైన చర్య. అటువంటి వాటిని కొనుగోలు చేయవద్దు.

7. లైసెన్సు లేకుండా వన్యమృగాల ట్రోఫీలు చర్మాల వ్యాపారం చట్టవిరుద్ధమైనది. యిటువంటి చర్యలనుగూర్చి తెలిపేవారికి తగిన బహుమతి యివ్వబడుతుంది.

* అంతరించిపోతున్న మన వన్యమృగ జాతులను సంరక్షించడంలో మాకు తోడ్పడండి. దొంగతనంగా వన్యమృగాలను వేటాడేవారిని గూర్చి, వన్యమృగాలను చంపేవారిని గూర్చిన సమాచారాన్ని సమీపంలోని అటవీశాఖాధికారికి గానీ, వన్యమృగాల ఛీఫ్ వార్డెన్‌కు గాని తెలియజేయండి. మీకు ఉచిత బహుమతి లభిస్తుంది.

** పెద్దపులి, చిఱుతపులి చంపిన పశువుల యజమానులకు నష్టపరిహారం చెల్లించబడుతుంది సమీపంలోని అటవీశాఖాధికారినిగాని, వన్యమృగ ఛీఫ్ వార్డెన్‌ను గాని సంప్రదించండి.

*** ఇతర వివరాలకు సంప్రదించండి :

వన్యమృగ ఛీఫ్ వార్డెన్, అడవుల అదనపు ప్రధాన సంరక్షణాధికారి,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు-500004.
(ఫోన్ నం : 30531)

No : 18/C3/76

3

విషయానుక్రమణిక

ఆగస్టు 1976

వసుమతి కిరీటంలో తురాయిపూలు ...	శ్రీ సోమసుందర్	4
పాలకురికి సోమేశ్వర చరిత యక్షగానము	కళాప్రపూర్ణ నిడుదవోలు వేంకటరావు	7
మానస సరోవరంలో ...	శ్రీ వి. లక్ష్మీపతిరావు	14
ద్రవ్యోల్బణము – నిరుద్యోగము	శ్రీ వి. శ్రీరామచంద్ర	16
అందాక...అ దాకా...అన్దాక	శ్రీ వి. మోహన్ ప్రసాద్	19
పంచపాత్ర	శ్రీ కె. ఎస్. వి. నరసింహం	21
రాత్రులు	శ్రీ దిలావర్	26
ఊహా విహంగం	శ్రీ ఎస్. శ్రీవత్స	28
పురాతన జైన అవశేషములు – ఆంధ్రకోస్తా ప్రాంతమునకు జైన వలసలు	డా. టి. వి. జి. శాస్త్రి	29
అమృతస్యపుత్రాః	శ్రీ పాడూరి	35
స్వర్గీయ కోకా సుబ్బారావు : రాజ్యాంగ సంస్కరణలు	శ్రీ కాకుమాను తారానాథ్	37
వీక్షణ	కేవస్వి	42
వెట్టి వెంకన్న	శ్రీ బులుసు వెంకటేశ్వరులు	44
సాహిత్యంలో సృజన	శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం	45
శ్రీకృష్ణదేవరాయలు : రాజనీతి; గిరిజనప్రాంత పరిపాలన	శ్రీ రాపాక ప్రకాశరావు	47
వేమన - స్త్రీ	పి. భారతి	49
లేఖలు (కలహారగంప)		51
గ్రంథ విమర్శలు		53

వసుమతి కిరీటంలో తురాయిపూలు...

శ్రీ సోమసుందర్

అలనాటి చీకటి వేకువలో

ఎలా ఎందుకన్నారబ్బా, గురుదేవులు? [1]
నేడు నా జాలికెన్నో నవ్యోషస్సులు...
చూడు తెరలి తెరలి సాగే లాజా ఉగాదులు!

వస్తూనే కొత్త తళతళలలో ఈ పెద్దని ఎదుర
పూస్తూ పూస్తూన్న పల్లెల్ని, ఎర్రెర్రని పొదుగుల్ని
అందుకే కాబోలు తెచ్చింది పాటపాంతో సహా!

ఈ పురాణ భవంతిని ప్రేతాలవలె
వదలని చీకటి తెరలు
దర్జాగా ప్రజల రక్తాన్ని పీల్చిం చెప్పిన మిటలు
తాముగా వచ్చి జరుపుతున్నాయి:
వలంటరీ డిస్క్లోజర్!
వర్తమానం మస్తకంపై ప్రేలాడే బూజులు
రేపటి ప్రత్యూషంలో సురభిళిస్తాయి జాజులుగా!
నిజ జీవితారోహణంలో
ఉద్యమోత్సాహ భంజకాలు
నేడు మటుమాయ మవుతూన్న సాల భంజికలు!

పరభాగ్యోప జీవుల వందిమాగధులైన!
పాత కవిగాళ్ళ అవకాశవాదరాంధోళ్ళు
ఔచిత్యం ఎరుగక దుఃఖభాజనంగా మ్రోగే చప్పుళ్ళు
ఉగాది వస్తోందనగానే అంతరించిపోయేం అంటున్నారు?
పాత నాగరికతా పురోభాగులైన పాలక గద్దలు
హాయిగా విశ్రాంతి తీసుకుంటున్నారా —
పహరాల పరిరక్షణలో!

నిన్న జ్ఞాపకం ఉందా?
టోపీ చంకక్రింద దాచుకుని
దొంగలా పంటసొర్లాగి తూలుతూవచ్చిన
ప్రహిభిషను కానిస్టేబు కాలపారంబాప్పి పంపుతిని
నిర్బంధంగా తీసుకుంటున్నాడా విశ్రాంతి?

2

ఈ ఉగాది చిత్రమేమిటోగాని
కాల కర్కోటకుని కాటందుకుని
నలరూపు చెడిన సమస్త భయంకర బాహుకున్ని
శాప విముక్త పునరుజ్జీవిత మానవీయునిగా
రమణీయ నిషధేశ్వరుడిగా మార్చింది!
సోదానవుడు ఋతుబద్ధ మంగళాకారుడై
సాక్షాత్కరిస్తున్నాడు సర్వత్రా!
నిన్నటి దండకారణ్యాన్ని
సంగీత స్వగీత సుందర వనాలుగా తీర్చింది!
పాతకవుల పాడు బుర్రలలో సైతం
కస్తూరికా పరిమళాల గుసగుసలె!

నిన్నటి రొప్పుచెంటుల ఫోటోగ్రాఫర్లు
నగర హేమంత నిశీధాల రోడ్లపై
నవ జ్వాలికా[2] సుమమోత్సవం కోసం
అన్వేషిస్తున్నా రనారతంగా!
వివేక భ్రష్ట సంహితాల తాపం పాతలు మోసే —
ఖరదూషణులు కాలేక
నవ వర్ణాంజలుల గోపిస్తున్నారు!

నిన్నటి నిదాఘంలో ఆగిపోయాయా
ఎందుకో చెప్ప చెయ్యకుండా ప్యూన్ సురటులు
గాలి స్తంభించిందా, స్వేదం స్రావించిందా?
గ్రీష్మం దాని సంతప్త దినాల్ని కాల్చిందా
జ్ఞాపకముందా?... ఇదేమిటో చిత్రం ఈవేళ
పంకా లాగనంలేదు, దీపాలారపంలేదు;
కుళాయిల నీళాయితీ మారింది!

నేడు లోకం కొత్త షోకులతో మురిసింది
మా పెరట్లో పొగడ చెట్టు కొత్త దుస్తులలో మురిస్తుంది.
అందుకనేనా అన్నాడా వృద్ధుడు?[3]
పెక్కాటూ వ్యాస సంతతి వారు—
"ఇది అనుగానున పర్వ మిత్రా"— అని!

3

ఇంత చిక్కని చీకటి నిశ్శబ్దంలో
ఊర్పులు విసి ఆ గుసగుస లేమిటో కనిపెట్టు...
చంద్రా జపానుమహార్ణవా,[4]
ఆ విస్మృత కిరాయి కింకర్ల కాపు కదా ?
అప్రమత్తంగా ఉండామిప్కి, అనుమానంగా ఉంది.

పుడమీ నీ ఒడిలోని కలికి
నేడు దుర్మోహాంపిద ఒంపు
చెలియ కన్నులొక్కసారి అవధరించు !
ఘస్సాలా[5] లో ముందేటుల పగిలిన
ఎర్రని గాజుల ప్రోగులు మళ్ళీ ఇక్కి తురాయి పూవులై
వసుమతీ, ఏ చెంపపై పూచునా, ఈ వసంతాన?

యమునా కావేరి నదుల జలక్రీడలాడిన
పురా ప్రణయ గాథల గడుల గాఢంగా
మళ్ళీ లక్షింపకో రావా ఈ ఉగాదికి?
గంగా గోదావరుల కరస్పర్శ కావించి
కులుకీ, పలుకీ, విరులీ; ఆనియుండవా?

ఘస్సాలా విషాదగాథ తప్పుకునే నా
మనసే కెరటాలలో తరిమే నిట్టూర్పులు ?
తోయాల లయంలో నిశ్వసించే శోకాలు?
ఎరుపు గుండెల కిమవ కెరటాలలో ఆశాకిరణాలు ?

4

ఈ నవ వసంత మైత్రిన అనుశాసన పర్వంలో
భుజములంతా భుజాల మాదిరిగా
అహరహం జాగృతులై ఉండాలి !
ఉత్తిష్ఠోత్తిష్ఠ బలాఢ్యదండపాణులై
దారుణ్య గారుత్మత శాఖాయు గదాధారులై
సహాస రుచిర రత్నహారులై
అనవరత జాగరూకులై—ఉండాలి !

పుడమిని గడాబడించుకొన్న
ఊడల వ్రేలింక లుటుకాయింది
పెంపెంపురాలు పరిమళ్ళాల కేదారాలు !

బలవంతాన బీళ్ళుగా, ఉష్ణరక్తక్షేత్రాలుగా
మార్చబడిన కంపు నేడు
రాజనాల రాసుల గుమ్మరించే సుక్షేత్రాలు !

ఇంకెందుకు?—నిన్న మా ఊళ్ళో
సమస్త భారతమూ ఒక్కటిదే !
నేడో—సమస్తమూ సమస్త మానవులిదిగ
రాక్షస వత్సరం ముందుగా అంత భయపెట్టిందా
రాక్షసుల విజృంభణతో హత్యలతో
దేశం అతలాకుతల మవుతుందనిపించిందా?
కాని చిత్రం, రక్షస్సమీకృత శీతల సమీరమై
హాయిగా వీచింది కదూ !
దౌష్ట్యాల పరాంకోటిని పదముక్రింద నొక్కింది;
నిన్న ప్రతి పరమాణువూ అవమానార్ద్ర కురిసేదా ?
నేడో జాగృత సమాజ హ్రాశతమై
భారత నవ వసంతారావ మంటూ
నవజీవన చైతన్యంతో తరంగించింది !

5

ఈ రసవత్తరుణంలో నిటాయుగా నిలచే ఉండాలి
ప్రతిభాలయూ మంజాస్యాలసం చేసి...
ఇదిగో...ఇప్పుడే...ఈ దారినే...
వెంచేస్తోంది వసంతం !
లెండి లెండి, స్వాగతం పలకండి!

మామిళ్ళలో పుంస్కోకిల గొంతెత్తి గానంచేస్తే
భారత శాంతివనంలోని పికీ ప్రణయసంరంభం ప్రతిధ్వనించిది!
క్రెమ్లిన్ గోపురాగ్రం నుంచి బయల్వెడిన
తెల్లని శాంతి పావురం—వీరాల విహాయసమంతటా
పచ్చటిఋకొట్టి పచ్చి పచ్చి హోళీల్లా యుగళాల్లా వాలించి
చిరునవ్వులు చిలకరిస్తూ అంబరాన్ని పంచరించింది
గంగా ఓల్గా నదుల తల్లులు ఇవే వసంతంలో
అప్యాయనంగా మార్చుకుంటున్నాయి—
తమ కర్మ పతంగాలను పరస్పరం !

బ్రహ్మపుత్ర నదీతీరాన వెలసిన కథకే నృత్యం
కృష్ణాతీర కూచిపూడి భామాకలాపంలా
పయ్యమందమున్న నటిన యుగాని కిడేనాంచ

గంగాతీర రాంపూర్ ఘరానా[6]
భారత భారతి మకుటధారి సలీమా!
కావేరీనది గమకయుక్తమైన ఒయ్యారాల
వడుపు వెడగులతో నేడే మన శ్రుతుల మేళవించి
సావేరీవర్ణం ఆలపిస్తోంది శ్రవణపేయంగా!
ఆధునిక భారతి నవసంస్కృతి మహోత్సవాన్ని
హంసతూలికలతో విరచిస్తోంది!

6

నేటి ప్రతినరుడూ ఒక దావూదు[7]
పర్వతాలవంటి గోలియత్[8] లంతా
నీరై పోత్తేళ్ళగా పడిశారు
పటిష్ఠ శిలాగాత్రాల విడిచారు
కూడబెట్టిన పరకీయ ద్రవ్యసమాహారాన్ని
కన్నీటి బిందువులుగా రాలుస్తూ విడిచారు!
తమకు నిన్న స్వాధీనమైన ఆవరణంలోనే
తునాతునకలై చచ్చిపడ్డారు చిన్నాభిన్నంగా!

వర్తమాన సామాజిక మానవుడు—డేవిడ్
సహజమైన భుజకీర్తులతో మెరిసే నరుడు
ఇప్పుడే—ఇదే దారినే—వస్తున్నాడు
స్మిత వాసంతికా ద్వితీయుడైన స్మరుడు

నేడు నా తల్లి భారత వసుమతి
నేత్రద్వయిలో సూర్యేందుకాంతుల్ని
సదా ప్రజ్వలిత మెరిపిస్తున్న అట్లాంటా[9]!
ఈ పురాణ ధరిత్రి నేడు మేలుకొన్న అర్కా కుస్

ఈ సహోత్సాహ చైతన్య వసుమతి జోన్ ఆఫ్ ఆర్క్
తన కిరీటంలో తురుముకుంటోంది
ఎర్ర ఎర్రని తురాయి పూవుల పంక్తి!

* * *

[టీక :— 1. "నా కుసుమ్ములులేవు నా ఉగాదులులేవు" అనే కృష్ణశాస్త్రిగారి ప్రఖ్యాత కవితాపాద స్ఫురణ. 2. వన జ్వాలికా కుసుమం : Flame of the forest అని ఆంగ్లంలో పిలవబడే తురాయిపూవు శ్రీ శేషేంద్రశర్మ కావించిన అనువాదం. 3. వ్యాసపంక్తిలి సద్యుడు ఆచార్య వినోబాభావే! 4. జపాకుసుమాలు — ఎర్రనిపూవులు. 5. భక్రాలా—ఇటీవల భూగర్భ నదీ జలాలు ముంచెత్తగా సుమారు ఐదువందలమంది పనివారిని పొట్టను పెట్టుకొన్న బొగ్గు గని. 6. రాంపూర్ ఘరానా—హిందూస్తానీ సంగీత పితామహుడు తాన్‌సేన్ కన్పించి విడిచిన వారసత్వం. అది మనోహర విజేత సంపదవంటిది. 7. దావూదు—డేవిడ్‌కు మరో రూపం. అతడు పిన్నవాడు సామాన్యుడు. గోలియత్ కుంభకర్ణుని వంటి పర్వతాకారుడు. రాక్షసుడు. కాని వాడు చివరికి దావూదు చేతిలో చచ్చాడు. ఇది బైబిలు కథ. 8. అట్లాంటా: గ్రీకు పురాణాల ప్రఖ్యాతమైన వీరవనిత. ఆమె నేత్రద్వయిలో సూర్య చంద్రకాంతులు మెరిసేవట. ప్రాచీన గ్రీకుదేశంలోని ఆర్కాడియస్ అనే రాక్షసులతో నిండిన అరణ్యప్రాంతాన్ని నిష్కంటకం చేసి, ప్రజలకు శుభాలు చేకూర్చిన ప్రజాహిత. 9. జోన్ ఆఫ్ ఆర్క్ జగత్ ప్రసిద్ధ వీరవనిత. శ్రీమతి ఇందిరా ప్రియదర్శినికి అబాల్యాదిగా ఆదర్శం. ఎలియట్ వేస్ట్ లేండ్ ప్రచురించిన తరువాత ఆధునిక కవితలకు అథోజ్ఞాపికలలో టీక ఇవ్వడం ఒక ఆచారసిద్ధ సంప్రదాయం.]

పాలకురికి సోమేశ్వరచరిత యక్షగానము

కళాప్రపూర్ణ నిడుదవోలు వేంకటరావు

మే నెల భారతియందు ఈ పత్రికలో ప్రకటింపబడిన వ్యాసము, తెలుగున యక్షగాన వాఙ్మయము చరిత్రలోనే ఒక శైవ వాఙ్మయ చరిత్రకు ముఖ్యమైనది. నూతన విషయములను వెల్లడించు నట్టి వ్యాసమును రచించినందులకు వ్యాసకర్తయైన శ్రీ గాజుల వీరయ్య గారిని చాలా అభినందించుచున్నాను. ఇట్టి క్రొత్త విషయములపై వ్యాసములనింకను వ్రాయగోరుచున్నాను.

I

గ్రంథస్వరూపము

ఈ యక్షగానమున నిరువది తాళపత్రములున్నవని తెలిపిరి. సంఖ్య 1258 అనికూడా తెలిపిరి. కాని ఆ యక్షగానము మొదలు తుది యెట్లున్నదోకూడ తెలిపిన పరిశోధకులందఱకు దీనినిగూర్చి వ్రాయుటకవకాశముండెడిది. అయినను ఈ వ్యాసమునందలి కొన్ని యంశములనుగూర్చిన వానిని లోకమునకు వెల్లడించుటయే ప్రస్తుత వ్యాసోద్దేశము—గ్రంథకర్త కొంపెలి మల్లికార్జునుడు.

గ్రంథలేఖనకాలము :

దీనినిగూర్చి వ్యాసమున నిట్లున్నది:

"సోమేశ్వర చరిత్రమునందు కవి తన కాలమునుగాని గ్రంథారంభ పరిసమాప్తి తిథులనుగాని సూచింపలేదు. ఆతని తండ్రిగాని అన్నలుగాని ఏవైనా గ్రంథములు రచించినారేమో తెలియదు. కాని ఆతని కాలమును ఇతరాధారములవలన తెలిసికొనవలసియున్నది. యక్షగాన ప్రతి "వ్యయ నామసంవత్సర కార్తీకశుద్ధ ౧౦ గురువారము వఱకు వెన్నవీరయ్య అయ్యవార్ల గారికి కూరపాటి రామలింగము కుమారుడు అమరలింగం వ్రాసియిచ్చిన సోమేశ్వర చారిత్రసంపూర్ణం" అని సమాప్తినొంది యుండుటచే నది క్రీ. శ. 1766 నవంబరు 13 వ తేదీ నాటికి వ్రాయబడి యుండును. దీనివలన కవికాలము క్రీ. శ. 1766 కంటె పూర్వుడని చెప్పవచ్చును. ఇది యిట్లుండగా డా. యస్. వి. జోగారావుగారు ఆంధ్ర యక్షగాన వాఙ్మయము (పు. భా. P. 418) కాలము తెలియని యక్షగాన కర్తలలో చేర్చియున్న అమర లింగామాత్యుని (పార్వతీ పరిణయకర్త) కాలము దీనివలన నిర్ణయింపవచ్చునేమో అనిపించుచున్నది." (పుట 6).

II

కూరపాటి అమరలింగామాత్యుడు

పార్వతీకల్యాణము

ఈ యక్షగానప్రతివ్రాసిన వ్యక్తి — అమరలింగము తెలిసి ఈ యక్షగానప్రతికి కాలనిర్ణయము చేయుటకు కొంత యవకాశము కలదని వ్యక్తమైనది. ఈ అమరలింగామాత్యుడు క్రీ. శ. 1766కు ముందున్నవాడని మాత్రమే తెలియుచున్నదిగాని ఆతని కాలము నిశ్చితముగా మనకు తెలియదు. ఆతని కృతిని పరిశీలించి నాతని కాలనిర్ణయము చేయుటకవకాశమున్నదేమో తొలుత పరిశీలింతము —

అమరలింగామాత్యుడు తన కృతిలో తన వంశక్రమమిట్లు వివరించినాడు:

మదీయవంశానుక్రమం బభివర్ణించెద ద్విపద సాహితి.

"శ్రీమతు గాదూరి సిద్ధలింగయ్య
వ్యోమహస్తిగోత్రజాత పుత్రుండు
భాసురంబగు కూరపాటి వంశాబ్ధి
ఆతని సుధామూర్తి అమర లింగయ్య
ఆతని నిజపత్నియు మరి వీరమ్మ
ప్రతి కీర్తులను పెంపొందు సుతులు
రామలింగయ చిన రామలింగయ్య
వీరయ్య మల్లయ్య వీరభద్రయ్య

వారిమే గురకును వరిశవర్ధనము.

... ...

రమణీయముగు పెద్ద రామలింగయ్య
కమలాక్షి నిజరాణి కాంతశరభమ్మ
మమత నిద్దఱికిని మక్కువ సుతులు
అమర లింగయ్య వీరయ్య యనంగ
అందు గజాండను నమరలింగయ్య
పొందుగా రచియింతు బుద్ధ్యనుసారముగ".

పైదానినిబట్టి యీ క్రిందివంశవృక్షము నేర్పఱుపవచ్చును.



ఈ యక్షగానము మూడాశ్వాసములుగలది. ఆశ్వాసాంత గద్యలో అమరలింగామాత్య అని కలదు.

"ఇదియు శ్రీ విభూతి వీరభద్ర
పదయుగళ్ళ కవిత్వసారరస
సిరిమించుగూడూరి సిద్ధలింగయ్య
గురుమూర్తి శిష్యుండు కోమలొప్పారు క
లింగనిష్ఠాపర లీనమానసుడు
జంగమ లింగ ప్రసాద సేవకుడు
వంశింప శ్రీ కారపాటి వంశాబ్ధి
పరిపూర్ణ చంద్రుండు భవ్యగుణాంబు
అరుదొంద నమరలింగయ్య పేరుండు
వరరామలింగయామాత్యుల పుత్రుండు
లిం శ్రీ అమరలింగామాత్య
మెలుగా రచియించె మేదినిలోన
రమణీయ వాగ్విభూరాజోన్నతి ర
ప్రమదమొప్పు పార్వతీకల్యాణమందు

III

అమరలింగామాత్యుని కాలము

ఈతని కాలము నిర్ణయించుట కాధారము పై యుదాహృత పంక్తులలో గలదు. అమరలింగామాత్యుడు తన తాత అమరలింగయ్య గూడూరి సిద్ధలింగమహాస్త సంజాతుడని చెప్పినాడు. ఇది వీరశైవ సంప్రదాయము లోగా, సిద్ధలింగయ్య-అమరలింగయ్యకు దీక్షాగురువు.

ఈ సిద్ధలింగయ్య చాలా ప్రసిద్ధుడు. తెలుగున నీతని కృతిగా "సిద్ధలింగనవరత్నములు" అను కృతిగలదు. కన్నడ భాషలోను నితడు కృతులను రచించినాడు. కన్నడ కవిచరిత్రలో నీతని యుదంతము గలదు. అందతడు క్రీ. శ. 1480 ప్రాంతమువాడని స్పష్టము తెలుపబడినది. అతని శిష్యుని మనుమడగు అమరలింగయ్య అతనికి రెండు తరముల తరువాతివాడు కాబట్టి—పార్వతీకల్యాణకర్త అమరలింగయ్య క్రీ. శ. 1550 ప్రాంతమువాడని నిర్ణయింపబడినది.[1] పార్వతీ పరిణయ యక్షగానకర్తయైన అమరలింగామాత్యుడు క్రీ. శ. 1550 ప్రాంతము వాడగుటచేత పాల్కురికి సోమేశ్వర చరిత్ర ప్రతి వ్రాసిన అమరలింగయ్య క్రీ. శ. 1766 ప్రాంతము వాడగుటచేత వారిరువురు నొకే వ్యక్తులు కాజాలరు.

ఆంధ్రయక్షగాన వాఙ్మయ చరిత్రమున గూడూరి సిద్ధలింగము శిష్యుడు-అమరలింగామాత్యుని యిట్లు కలదు:

9. కారపాటి అమరలింగామాత్యుడు.

విభూతి వీరభద్రుని భక్తుడు. గూడూరి సిద్ధలింగయ శిష్యుడు. ఇతని పితామహుడు అమరలింగయ్య. వీరమ్మ. తల్లిదండ్రులు శరభమ్మ, పెదరామలింగయ్య చినరామలింగయ వీరయ, మల్లయ వీరభద్రయ ఆమెవారి పెదని పితృవ్యులు. అనుజుడు వీరయ్య. ఇతని కృతి పార్వతీకల్యాణము (ప్రా. లి. పు. భా. డి. 1909)

నేను ముందు గ్రంథము సందర్శించిన (పుట-420) వంశక్రమమును చూచిన పార్వతీకల్యాణ యక్షగానకర్తయైన, కారపాటి అమరలింగామాత్యుడు గూడూరి సిద్ధలింగయ శిష్యుడు కాదనియు, అ అమరలింగయ్య మనుమడనియు స్పష్టమగుచున్నది. కాబట్టి పై గ్రంథమునందలి వ్రాత సరికాదు—[2]

పార్వతీకల్యాణ యక్షగానకర్త కాలమునకు క్రీ. శ. 1550కి ప్రస్తుత సోమేశ్వరచరిత లేఖక కర్త కాలమునకు క్రీ. శ. 1766కు రెండు శతాబ్దములు కాలభేదము యున్నది. ఇక రెండవ యక్షగాన కర్త యనుకోవడము పై చెప్పిన సాక్ష్యములనుబట్టి అది యసంభవము.

ఈ విషయ మిట్లుండగా నింకొకటి పాఠకలోకము దృష్టికి తెచ్చుచున్నాను.

అమరలింగమాహాత్మ్యానికి
పాలకురికి సోమేశ్వర చరిత
యక్షగానమునకు గల సంబంధము

ఈ సోమేశ్వరచరిత యక్షగానమునందీ క్రింది పద్యమున్నట్లు వ్యాసకర్త యుదాహరించియున్నాడు.-

"మల్లికార్జునుడు తన యక్షగాన రచనా విషయమును నిట్లు మనవి చేసికొనుచున్నాడు—

వ. సలలిత లక్ష్మసంగతుల సుందరమొప్పంగను లక్షణక్రియా
కలితల చిత్రగోచరము గల్గ ప్రమోద్యమగను బాలుడన్
వలువగ నర్చింపుటకు వ్రాసితి నింతియెగాని యే మహా
ఫలమును గోర! తప్పులని తిట్టకుడీ శరణంబు వేడదన్! (పుట 6)

పై పద్యము అమరలింగమాహాత్మ్య పార్వతీకల్యాణమున ఫలశ్రుతి తరువాత యున్నది.

శా. ఈ సత్పుణ్య పవిత్ర గాథ నొకటన్ యుక్తంబుగా వ్రాసిన
జ్ఞానశక్తిన్ ... వినసౌఖ్యానంద సంపూర్ణ వి
ద్యా సద్బోధ ... మహితనిర్వాణ ... భోగభాగ్యంబులన్
శ్రీ ... ప్రోతలన్.

"సలలిత లక్ష్మసంగతుల సుందరమొప్పంగను లక్షణక్రియా
కలితల చిత్రగోచరము గల్గ ప్రమోద్యమగను బాలుడన్
వలువగ నర్చింపుటకు వ్రాసితి నింతియెగాని యే మహా
ఫలమును గోర తప్పులని తిట్టకుడీ శరణంబు వేడదన్"

(మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారము గ్రంథసంఖ్య డి: 1909.)

IV

ఇంతవరకు కాలకవి అమరలింగమాహాత్మ్య కాలము క్రీ. శ. 1550 ప్రాంతము అని పార్వతీ కల్యాణమున పాలకురికి సోమనాథచరిత యక్షగానమునకు ముందు పద్యము యథామాత్రముగ నున్నదని తెలిసికొంటిమి. ఇక పై పద్యము, కొండవీటి మల్లికార్జునుని కృతి నుండి అమరలింగమాహాత్మ్యకారుడు గ్రహించెనా లేక—అమరలింగమాహాత్మ్య కృతినుండి కొండవీటి మల్లికార్జునుడు గ్రహించెనా అను విషయము నిర్ణయింపవలసియున్నది—

ఇందులకు మొదట కొండవీటి మల్లికార్జునుని కాలమును గూర్చి తెలిసికొనవలెను.

పై వ్యాసమున దీనిని గూర్చి యిట్లు కలదు—

V

కొండవీటి మల్లికార్జునుని కాలము వ్యాసమున నిట్లు గలదు.

"ఇతడు పాల్కురికి సోమారాధ్య పాదపద్మజాత ... యుక్తశిష్యప్రశిష్య ... మకరంద నిర్భరభ్రమరాయమాణ ... పట్టభద్రుండును ... వీరమాహేశ్వరాచార్యుడును ... బసవేశుని శిష్యుండు మల్లికార్జునుడు తన యక్షగానమును గురువైన బసవేశ్వరునికే అంకితము గావించెను— (పుట-6)

"మల్లికార్జునుడు తన గ్రంథమున
"తొల్లి కన్నడమున లోట సిద్ధమని
ధరత్రయమును ... యిచ్చినట్లు" అనియు

"తొల్లి యీ కథనెవరో వేమక
లోట సిద్ధాచార్య ప్రభువు
బల్లిదుండెంచి చెప్పిన
నిష్కాగగ ... తెలుగున
యక్షగానంబై ..." అనియు

వ్రాసియున్నందున లోటయ (ఎవరూరు) సిద్ధలింగయతి కన్నడమున వ్రాసిన పాల్కురికి సోమేశ్వర పురాణమును అనుసరించి యున్నట్లు స్పష్టమగును. ఈ మల్లికార్జునుడు లోటయాచార్యుని ... లోటయాచార్యుడు ప్రౌఢదేవరాయల సమకాలికుడు— క్రీ. శ. 1402 ప్రాంతమున ... వారి చరిత్ర చెప్పుచున్నవి. ఇతడు గ్రంథములను వ్రాసి, ... కన్నడ, తెలుగు తమిళ దేశముల సంచరించి మహిమలు చూపి యున్నాడను గాథలను ... సందర్భించి యున్నారు ... వృద్ధుడై యుండి యుండును. వృద్ధాప్యమున ... పాల్కురికి సోమేశ్వర పురాణము రచించి యుండవలెను ... కాలమును ... యుండును.

కాని ఈ కాలమునకు క్రీ. శ. 1766 మధ్య మల్లికార్జునుడు ఉండి ఉండవలెను"

మల్లికార్జునుని గురువు బసవేశుడు. ఇతడు సోమయ దేవర కుమారుడు. ...

యుండెనో లేదో తెలియకున్నది. కాగా బసవన తండ్రిగారు సోమయ్య ఇంకొకడు గలడు :

ఇతడు ప్రౌఢదేవరాయలనుండి, శివరాత్రి కొప్పయ్యగారికి ప్రతాపరుద్రునిచే వీడుబడి, అతని వంశీయులచే ననుభవింపబడి అనంతరము పోగొట్టుకొనబడిన దోసపర్తి అగ్రహారమును బొందినవాడు. ఇతడు ప్రౌఢదేవరాయలనుండి అగ్రహారమును బడయునప్పటికి వృద్ధుడై యుండవచ్చునని ఆంధ్రకవి తరంగిణీకర్త శ్రీ చాగంటి శేషయ్యగారు చెప్పియున్నారు. ఇట్లయిన యెడల ఈతని (సోమయ యొక్క) కుమారుడగు దాదాపున తోంటదార్యుని కాలమునకు సంబంధించినవాడు కావలసి యుండును.

బసవేశ్వరుడు మల్లికార్జుని గ్రంథమును అంకితముగా గైకొనునాటికి శిష్యులు ప్రశిష్యులు గలవాడు కావున వృద్ధుడై యుండును. మల్లికార్జునుడు యక్షగాన రచనా కాలమునాటికి తాను బాలుడనని స్పష్టముగా చెప్పుకొనియున్నాడు. ఇతడీ బసవేశుని శిష్యుడై యుండి కన్నడ గ్రంథము ననుసరించి యుండెనన్నయెడల తోంటదార్యుని గ్రంథము రచింపబడిన స్వల్పకాలమునకే ఆంధ్రదేశమున ప్రచారము నందినదని చెప్పవలసి వచ్చును—సోమనాథుని బసవ పురాణము పండితారాధ్య చరిత్ర రచనా కాలమునాటికే ప్రచారము నొందినట్లు, ఇది సంభవమైనచో నీ కవి 15వ శతాబ్ది అంత్య భాగమందు జీవించియుండెనని చెప్పవచ్చును. ఈ కవి కాలము విషయమై యింకను పరిశోధనలు జరుపవలసి యున్నది— (పుట 6)

VI

పై యుదాహృత భాగమునుబట్టి—మల్లికార్జునుడు క్రీ. శ. 15వ శతాబ్ద అంత్యభాగమున జీవించి యుండెనని వ్యాసకర్త వ్రాసి, ఈ విషయమై యింకను పరిశోధనలు జరుపవలసి యున్నదని వ్రాయుట యెంతయు సమంజసమై యున్నది. ఇక నీ విషయమును చర్చింతము—

గురువు పిడుపర్తి బసవనకాలము

తోంటదార్యుడు క్రీ. శ. 1462 ప్రాంతమువాడగుటచేత అతని గ్రంథము మల్లికార్జునుని అనుసరించుటచేత మల్లికార్జునుని క్రీ. శ. 1462 కి తరువాతివాడనుట స్పష్టమే—అయితే—అసలుకు ఆతడెంత తరువాతివాడు అనునది మనము నిర్ధారణ చేయవలెను.

అతని—గురువు పిడుపర్తి బసవన—పిడుపర్తి బసవనయనగానే మనకు — పాల్కురికి సోమనాథుని గ్రంథములు ప్రచారములోనికి తెచ్చిన—పిడుపర్తి సోమన మనకు జ్ఞాపకము వచ్చును—అతడు పాల్కురికి సోమనాథుని ద్విపద బసవపురాణమును పద్యకావ్యముగా చేసినాడు—మల్లికార్జునుని గురువు పిడుపర్తి సోమయ పుత్రుడని అతడు స్పష్టముగా చెప్పినాడు. కాని ఈ పద్యబసవపురాణకర్త సోమయకు - బసవన అను పుత్రుడు లేడు—

సోమయ తన పద్యబసవపురాణమున వ్రాసిన వంశక్రమము క్రింద చూపుచున్నాము:

శివరాత్రి కొప్పయ్య
(దోసపర్తి అగ్రహారము సంపాదించినవాడు)
|
బసవయ్య
|
పెదసోమయ — కొప్పయ్య — కోటిలింగయ్య — అనతయ్య — భువనయ్య
|
దేవయ్య (పెదసోమయ కుమారుడు)
|
బసవయ్య (కవి)
|
సోమయ లేక సోమనాథుడు (కవి) (పద్యబసవ పురాణకర్త) — పోలనార్యుడు
|
బసవన (కవి) (పోలనార్యుని కుమారుడు) (ప్రభులింగలీలపద్యకావ్యకర్త)

ఈ తరువాత పిడుపర్తి వంశమున ప్రసిద్ధులులేరు—

పై వంశవృక్షము ననుసరించి—పిడుపర్తి పెదసోమయకుగాని—సోమనాథునికిగాని—బసవన యను పుత్రుడు లేడు — మల్లికార్జునకవి స్పష్టముగా పిడుపర్తి సోమన పుత్రుడు బసవన చెప్పుటచేత—నితడు సోమనాథుని సోదరుడైన పోలనార్యుని పుత్రుడు కాదగును — సోమనాథునికి పుత్రులు లేనందున—తమ్ముని కొమరుని, దత్తత చేసికొనెనేమో తెలియరాదు అయినది యిది కేవలము ఊహయే —

పిడుపర్తి కవుల కాలము

ఈ కవుల కాలము తెలుసుకొనుటకు కొకటేయాధారము — ఈ వంశీయులలో మొదటివాడు పెద సోమయ కొప్పయ్య గడించిన దోసపర్తి గ్రామమున్న ప్రాంతము కాగా దానిని, ప్రౌఢదేవరాయల మూలమున తిరిగి పడసినాడు. ప్రౌఢదేవరాయలు క్రీ. శ. 1422–1447 ప్రాంతమువాడు కావున పెదసోమయ్యయును నాకాలమువాడే—ఇది కవి చరిత్రకారులందరంగీకరించినదే —

పెదసోమయ్య కాలము

పెదసోమయ (1422-1447) ప్రాంతమువాడు. ఆతడు శ్రీనాథునికి సమకాలికుడు-అతని మనుమడు బసవన-ఆతని మను మనికి రెండుతరము వెనుకవాడైన నీతడు క్రీ. శ. 1400-1500 ప్రాంతమువాడు-ఈతడు — దీక్షాబోధయను గ్రంథమును రచించిన వాడు-ఈతని ఇతరరచనలు — పిన్నదయనారి చరిత్ర బ్రహ్మోత్తర ఖండము లభ్యముకాలేదు —

బసవన కాలము

ఈతనికాలము క్రీ. శ. 1490-1500 ప్రాంతమని తెలిసి కొంటిమి - ఈతని కొమారుడే పిడుపర్తి సోమనాథుడు - అప్పటికతడు - క్రీ. శ. 1500 తరువాతివాడు కావలెను కాని అట్లుకాదు—తండ్రి కొడుకు లిద్దరును సమకాలికులైనట్లు, సోమనాథరచితపద్య బసవ పురాణమునందలి ఈ క్రింది పద్యములవలన తెలియుచున్నది.

సీ. "హరభక్తి వైదికంబని శ్రుతి వినిపించి
బలిభ సోమేశు డారాధ్య చరిత-
సరవి శ్రీనాథుడా చరిత పద్య ప్రబం
ధముచేసి ద్విపదలు లరము నిలిపి"

సీ. సోమ గురువాక్యములు యిట్టి ప్రేమనుకవి
గవిమ బసవ పురాణంబు గన్నడించె
గాన పూర్వకావ్యము వెలుగిలి రచించు
వారికాది కావ్యకర్తలు వచ్చినారు

క. నీవును సోమేశుని ద్విప
దావళి యర్థములు చేయు మందుకదుర్గం
బావం తనయుడిగ పీఠక
మునిచే మున్నుంచినది యిదన సమారా" 3

తండ్రియగు బసవనయే కుమారుడైన సోమనాథుని ద్విపద బసవ పురాణమును పద్య కావ్యముగా చేయ ప్రోత్సహించినాడని పై పద్యముల వలన—స్పష్టము—అందుచే—పిడుపర్తి సోమనాథుడు క్రీ. శ. 1500 ప్రాంతమువాడు.

పిడుపర్తి సోమనాథుని కాలము క్రీ. శ. 1500 ప్రాంతము అతనికి బసవనయను కొమారుడు లేడు, అతని సోదరుడైన పాల నాద్య పుత్రుడైన బసవనగారిని-ముందు తెలిపితిని—పిడుపర్తి కవుల వంశ వృక్షములో సోమనకొడుకు బసవన లేనందున — సోమన ఈ బసవనను పుత్రునిగా గ్రహించెనను యూహను ముందు తెలిపితిని— అట్లయినను-ఈ బసవన క్రీ. శ. 1530-40 ప్రాంతమువాడగును—

ఈతని శిష్యుడగు మన యక్షగానకర్త మల్లికార్జునకవి. క్రీ. శ. 1530-40 ప్రాంతమువాడు కాదగును—

మల్లికార్జునకవి

కూరపాటి అమరలింగాచార్యుడు

ఇంతకుముందు నేను

సలలిత శబ్దసంగతుల చందమెఱుంగను ... ...
... ...
... ... సుధీ
తిలకములార.

అను పద్యమిరువురి కృతులయందును గానబడుచున్నది యని చూపితిని —

అమర లింగాచార్యుడు క్రీ. శ. 1550 ప్రాంతమువాడు—మల్లికార్జునకవి క్రీ. శ. 1530-40 ప్రాంతమువాడు. ఇరువురును

భారతి

చందా వివరములు

	ఏజంటుద్వారా	పోస్టులో
విడి ప్రతి	రు. 1-50	-
సంవత్సరచందా	రు. 18-00	19-20
6మాసములచందా	రు. 9-00	9-60

మేనేజరు
భారతి

సమకాలికులు. కాబట్టి ఎవరినుండి విషయ గ్రహించిరో తెలియ కొనుట సులభముకాదు —

మల్లికార్జునకవి ఈ యక్షగానమున-పాల్కురికి సోమనాథుని చరమ దశను-పిడుపర్తి సోమనాథుని — పద్య బసవపురాణమునుండి యథామాత్రకముగా గ్రహించినాడు. ఇదియు నాతని కాలము-క్రీ. శ. 1530-40 ప్రాంతమని తెలుపుచున్నది-ఇది నిర్ణయముక డు.

భావిపరిశోధనములవలన మార్పువచ్చును — లభించు దొరికిన యుపపత్తులు చూపుట పరిశోధక ధర్మము కావున తెలిపితిని —

VII

యక్షగానములోని విషయములు

యక్షగానములోని విషయము లీ తరువాత పరిశోధకులు చేసిన నిర్ణయములను సమర్థించుచున్నవి.

1. పాలకురికి గ్రామము-

కీ. శే. చిలుకూరి నారాయణరావుగారు సోమనాథుడు వెస్సూరు నందలి 'హాల్కురికి' వాడన్న వాదము ప్రతిపాదింపగా (1930) దానిని కీ. శే. బండారు తమ్మయ్యగారు, నేను ఖండించి — తెలంగాణమున పాలకురికియే సోమనాథుని నివాసమని నిర్ణయించితిమి!

ప్రస్తుత గ్రంథము పాలకురికి తెలంగాణము నందలిది యని తెలుపుచున్నది.

2. సోమనాథుని జననీ జనకులు

సోమనాథు డారాధ్య బ్రాహ్మణుడని కీ. శే. కాశీనాథుని నాగేశ్వరరావుగారు వృషాధిప శతకము పీఠికలో వ్రాసిరి.[4] కీ.శే. బండారు తమ్మయ్యగారు సోమనాథుని జంగముగా నిరూపించిరి.[5] అప్పైన నేను బసవపురాణ పీఠిక-ద్వితీయ ముద్రణమున — సోమనాథుడారాధ్య బ్రాహ్మణుడనియే నిర్ణయము చేసితిని-

ఈ యక్షగానము పాల్కురికి సోమనాథుడారాధ్య బ్రాహ్మణుడని నిర్ధారణ చేయుచున్నది.

సోమనాథుని తండ్రి

"శ్రీ పండితారాధ్య శిష్య సంపత్తి
ప్రాపున విష్ణురామిదేవుండు
నారాధ్యలోక పట్టాభిషేకుండు"

అని స్పష్టముగానున్నది-సోమనాథుడే-తన చెన్నమల్లు సీసములలో "ఆరాధ్యవర్యమూర్తి" అని చెప్పుకొనియున్నాడు — పిడుపర్తి సోమనాథుడు "పాల్కురికి సోమారాధ్యుం గొల్చెదన్" అని ఆరాధ్యత్వమునే వాడి యున్నాడు —

(i) కొత్త విషయములు

ఈ యక్షగానము వలన రెండు కొత్తవిషయములు తెలియుచున్నవి.

చక్రపాణి రంగనాథు డేకా మ
నాథు నామము ధరించుట-

వ్యాసము నిట్లు న్నది :

"అనంతరము రంగనాథుడు
పాహిసాంబదయా నిధేం
పాహిమాం మహేశ్వరేశ
త్రాహి త్రాహి సోమనాథ
త్రాహి త్రాహి సుగుణ యూథ."

ఇత్యాదిగా సోమనాథుని స్మరింప సోమనాథుడాతనికి నిలుపుగన్ను లొసంగెను. అతనికి ఏకామ్రనాథ నామకరణము గావించెను —

"......ఏకామ్ర గురువిత్త
నిచిన గంగసోమనాథలింగ"

అను మకుటముగల అన్యవాద కోలాహలములోని ఏకామ్ర గురుడీతడే యని దీనివలన గుర్తింపవచ్చును. రంగనాథునకు ఏకామ్రనాథ పేర్పాటు ఈ యక్షగానమువలన మాత్రమే తెలియవచ్చుచున్నది దీనివలన A ·Descriptive Catalague of Telugu Manu scripts గ్రంథములందు నెం. 1471 (మొదటిది) అన్యవాదకోలాహలమును గురించియున్న దీని కర్త ఏకామ్రగురుడనో తప్పిమ్మడనో యూహింపబడుచున్నా . అను వ్రాతవలను దీనికర్త రంగనాథుడుగాని అతని శిష్యుడుగాని అగుచున్నాడు. (పుట 9)

రంగనాథుని ఏకామ్రనాథుడని యీ గ్రంథమున దప్ప మరి యెటను లేకపోవుటచే నిది క్రొత్తది. ఈ అన్యవాద కోలాహలము క్రీ. శ. 1949లో వావిళ్లవారు లఘుటీకతో ముద్రించిరి. దాని పీఠికలో ఇది ఏకామ్రనాథునిదిగానే స్పష్టముగా చెప్పబడినది.

(పుట 4)

ఇది గే......ఏకామ్ర గురువిత్త
నిచిన గంగసోమనాథలింగ"

అను మకుటముగల శతకము-108 సీసపద్యము లున్నవి.

ఏకామ్ర గురుప్రయుక్త వ్యాఖ్యానమను పద్యములకు ప్రాంగణముంచినాడ—సోమనాథలింగా అని అర్థము. ఈ శతకము పాల్కురికి సోమనాథుని కంకితము. దీనినిబట్టి ఏకామ్రనాథుడే దీనికి కర్త.

ఈ సందర్భమున క్రీ. శ. 1924లోనే-కీ. శే. వంగూరి సుబ్బారావుగారు తమ తెలుగు కవుల చరిత్రలో వ్రాసినది పరిశీలింపదగి యున్నది. [6]

సోమేశ్వరారాధ్యులు

"ఇతడు పాల్కురికి సోమనాథుని భక్తుడు, శిష్యుడేమో?...... ఏ మహ్యసింహు సేవాసు గురుచిత్త నరిత శృంగసోమనాథలింగ" అని మకుటము గల పాలకురికి యక్ష ప్రబంధము లిన్నింటిని వెల్వెరచె"యని చెప్పినారు. సోమేశ్వర విరచిత అన్యవాద కోలాహలము-అనియొక గ్రంథాంతమున నున్నది."

క్రీ. శ. 1924లో వంగూరివారి అన్యవాద కోలాహలకర్త పాల్కురికి సోమనాథుని శిష్యుడేమో అని సందేహించినది. మరి యిది రెండేండ్లకు నిశ్చితమైనది...

సోమనాథుని ప్రతాప చరిత్రమున- "సోమనాథుడు...... ఒక్క బండిపై కుడారంబు నునిచి తాను గూర్చుండెను. లింగము దగిలి యొక్కసు గట్టించెను. సూర్యమంత్రి సూతునిగాసి సోమేశ్వర గురుండను రంగనాథుండు మొదలుగాగల మైపులందరు తమ్ము గొలువ యోరుగంటి నగరమున కేగెను" అని కలదు. (పుట-70)

(ii) సోమనాథ భాష్యము - మనోహరీయ వ్యాఖ్య

ఈ మనోహరీయ వ్యాఖ్యనుగూర్చి వ్రాయుచున్నది. "సోమనాథుడు లింగాంగమహిమ ప్రకటించు బోధకమగు సోమనాథ భాష్యమును ఒక రచించెను. ఇతడు వీరమాహేశ్వరుల చెందినవాడు.

"సోమనాథుని భాష్యసూత్రంబు లీల
చేత మెప్పింపకోని శిష్యుల పలుగా
ఒరు మనోహరవ్యాఖ్యమంత జేయ"

అని వ్రాయబడి యున్నందున మనోహరీయమను టీక వ్రాసినవాడు మనోహరుడను పేరిన బోధకు డన్నయు మనోహరీయమున నీతని నిజనామ మున్నట్లు లేదు-" (పుట-10)

ఇప్పటి కిరువది నాల్గేండ్ల క్రిందట క్రీ. శ. 1952లో బసవ పురాణ ద్వితీయ ముద్రణ పీఠికలో మనోహరుని వ్యాఖ్య గూర్చి తెలిపినారు.

"సోమనాథ భాష్యమునకు వీరమాహేశ్వర సారోద్ధారమని పేరు. మనోహరుడను నొక శైవాగమవేత్త దీని కాంధ్రభాషలో విపులముగ వ్రాసియున్నాడు." (7) (పుట-21)

మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమున మనోహరీయ వ్యాఖ్య గలదు-అది యసమగ్రము. 11 ప్రకరణములు గలవు-మనోహరీయ వ్యాఖ్యా విషయములు మనకు లభ్యమైన నీ యక్షగానకర్త కాలమింకను సునిశ్చితముగా దెల్పుటకు నవకాశముండియుండెడిది.

ఈ యక్షగానము కర్తగు పాల్కురికి సోమనాథునికి సంబంధించినది గావున-దీనికి సంబంధించిన విషయములు దిక్ప్రదర్శనముగా దెలిపినాడను.

ఇది ముద్రితమైనచో ఇంకను పెక్కు విషయములు తెలియగలవని యూహించుచున్నాను.

పాల్కురికి సోమనాథుని గూర్చి పరిశోధనచేయువారికిది యావశ్యకమైనది.

ఈ యక్షగానము ఎట్లో వెలుగులోనికి వచ్చునాక—

అథోజ్ఞాపికలు

1. Unpublised thesis M. Litt. by late M. Adi-lakshmi, M. A. Saivism in Telugu literature and its contribution to South Indian culture. P. 179.
2. do do P. 179.
3. ఆంధ్ర కవి తరంగిణి కీ. శే. చాగంటి శేషయ్య గారు సంపుటము పు. 82.
4. ఆంధ్ర గ్రంథమాల శైవమంజరి 1926.
5. పాల్కురికి సోమనాథుని చరిత్రము. 1944. కీ. శే. బండారు తమ్మయ్యగారు.
6. తెలుగు కవుల చరిత్ర వంగూరు సుబ్బారావు. ఆంధ్ర గ్రంథమాల 1924. పుట 301, 302
7. బసవ పురాణ పీఠిక-ఆంధ్ర గ్రంథమాల ద్వితీయ ముద్రణము 1952.

మానస సరోవరంలో...

శ్రీ వి. లక్ష్మీపతిరావు

ఇక్కడ ఈ పర్వత పంక్తుల
అపరిచిత ఏకాంత స్థలాలలో
పరంపరలుగా అనుభవిస్తున్న దీనావస్థలలో
అనాసక్తంగా మనో విహంగాన్ని
అంతరిక్షంలోకి విసిరేసి
ఆలోచనల సుడిగుండాలలో కూరుకుపోయి
అహరహం నిరీక్షిస్తున్నాను నీకోసం !

మనోఫలకంపై చిత్రిస్తూన్న
నైక జీవన చిత్రాలలో
సాక్షాత్కరించే ఆత్మీయుడవు నీవే;
నిన్ను ఏదేదో ప్రశ్నించడానికి
నానా సమయా సమయాలలో పిలిచేను...
ఎందుకనో నీ సమాధానమే వినిపించదు
మౌనం నిరాకరణకు సూచనా ?
గహనం నిరావృతికి ప్రతిబింబమా ?

ఐనా నేననుకుంటూనే ఉంటాను
పాలకడలి తెటతెట నురుగు కెరటాల
తూగుటూయాలలో ఊగుతూ
ఎప్పుడో ప్రేమ వర్షాలు కురిపించి
సురభిళాల పైరగాలుల్ని విరజిమ్మి
జడప్రకృతి చెక్కిళ్ళకు నగిషీలు చెక్కి
పుడమి మెడలపై ముఖమల్ పరదాలు పరచి
ఈ సృష్టి నంతా ఒక్క లిప్తలో హేలగా చిత్రించావు !

ఉత్తర విహాయసాన్ని చుంబించే
శూన్యతలాల సూదికొండలమీద
వెండి జలతారు ఉత్తరీయా లలంకరించి
నీలినీలి నీటి పయ్యెదల పల్లెవాటుల విసిరి
ఊదారంగు బహారాలను ఊదుతూ
నీచుట్టూ నిన్ను నీవే త్రిప్పుకుంటూ
ఈ సమస్త సౌందర్యాన్నీ ఒక్క లిప్తలో
లీలగా సృష్టించావు, అవునా ?

బాగుంది కాని, నేననుకుంటాను :
ఈ విశ్వాన్ని నీవేదో స్వార్థంతోనే
నిర్మించుకొని వుంటావని...?
ఈ దుర్భర ఆలోచనల సుడిగుండాలలో
గిరగిరాలు తిరుగుతూన్నప్పుడు
తలపుకు వచ్చేది నీవు...
తలపులు తెచ్చేదీ నీవే... !

నువ్వే రంగుల బుంగలో ఊదిన
ఆయుష్కాంత శక్తిని
నా చిన్ని అగ్గిపెట్టెలోనికి నింపి
దొంగిలించుకు పోదామనుకొన్నాను
చింపిన కాగితం పేలికలు
గాలిలోనికి ఎగిరిపోయే మాదిరిగా
చరాచర ప్రాణికోటి యావత్తూ
పరపర దిగంతాల కావల
విశ్వాంతరాళాల లోనికి
దూది పింజల్లా ఎగిరిపోతే
నా అగ్గిపెట్టె తెరచి భూమికి
ఆయుష్కాంతపు ఇంజెక్షన్లు
వేదామనుకొన్నాను !...

చంద్రుడు మత్తుగా సోలే ప్రశాంతితో
వెన్నెల భాషలో గుసగుసలాడుతూన్నప్పుడు
ఈ మట్టిబంతిమీద
మాతృస్పర్శ వేదామనుకొన్నాను
శ్రవణానందాలతో రంగురంగులు వేదామనుకొన్నాను

నాకున్న ఆయుస్సాంత పణిమంగాసితో
భూమికి వద్ద లక్షగాయార్లి నూని
నూత్నజవ పత్స్యాలందించుదామనుకొన్నాను.
ప్రతి తారకీ పాపం
ఒక్కొక్క చంద్రుణ్ణిచ్చి
కళ్యాణం చేదామనుకొన్నాను!
కాని నాలోని కర్కశత్వం
ఒక్కొక్కపుడు నీ రమణీయ సృష్టిని
బలిగొంటున్నపుడు
నీ నిర్మిత చేతనా చేతన ప్రకృతికి
మూలాధారమేదో తెలియక విస్తుపోతాను !
ఏ గుండెలు పిండి
ఏ నిశిత నీరవ గహ్వరాలు తెరచి
ఏ అనంత నిమ్నోన్నతాలు పరికించి
నీ జ్ఞాన సుధాద్యుతిని
నాపై ప్రసరించుకోగలనో చెప్పు !

చెప్పు చెప్పు...నీ వసునిత్వం
వెన్నెల కిరణాలు పిండి
పుడమిని స్టెరిలైజ్ చేసే
కిటుకు లేమిటో చెప్పు !
ఆ తాంత్రిక శక్తిని నాకో కొంచం
ప్రసాదించ రావూ?...

ఈ విశ్వమహా కావ్యంలో
నీవు నాయకుడవు; నేను ఉపనాయకుణ్ణి..!
నీవు అమృత రసానివి, నేనో అంగరసాన్ని...
అహరహజీవనయాత్రా పరిరంభంలో
నీతో నేనూ—నాతో నీవూ
పరిభ్రమించక తప్పదా ?
చెప్పవ్వేమీ—చెప్పు చెప్పు !

[నేపాల్‌లో హిమాలయ పాదపీఠి ప్రాంతంలో డాక్టరుగా కర్యటిస్తున్న వేళల్లో...]

ఆంధ్రగ్రంథమాల ప్రచురణాలు

పండితారాధ్య చరిత్ర

డాక్టరు తిమ్మావజ్ఝల కోదండరామయ్యగారు వ్రాసిన పీఠికతో అమ్మకానికి సిద్ధంగాఉంది. వెల రు. 15-00
(పోస్టేజి అదనం)

బసవ పురాణము

బైండుచేసిన రంగుల అట్టలతో, కే. నా. కాశీనాథుని నాగేశ్వరరావుగారి 'ప్రస్తావన'తో కళాప్రపూర్ణ నిడుదవోలు వేంకటరావుగారి విపుల పీఠికతో అమ్మకానికి సిద్ధంగా ఉంది. వెల : రు. 7-50
(పోస్టేజి అదనం)

భగవద్గీత

కే. శే. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు వ్రాసిన వ్యాఖ్యానముతో బైండు చేసి అమ్మకమునకు సిద్ధముగా నున్నది. వెల : రు. 7-50

ఆంధ్రపత్రిక ఏజెంట్లద్వారా కూడా తెప్పించుకోవచ్చు. (పోస్టేజి అదనం)

ప్రతులకు

మేనేజరు

ఆంధ్రపత్రిక, గాంధీనగర్, విజయవాడ-3

ద్రవ్యోల్బణము - నిరుద్యోగము

శ్రీ ఐ. శ్రీరామచంద్ర

1958 ప్రాంతంలో యింగ్లండులో ఫిలిప్సులన్న అర్థికశాస్త్రవేత్త ద్రవ్యోల్బణమూ, నిరుద్యోగ పరిమాణమూ విరోధ సంబంధం కలిగివుంటాయని ప్రతిపాదించాడు. ధరల పెరుగుదల రేటూ నిరుద్యోగపు పెరుగుదలరేటు ఒకదానికొకటి విరుద్ధంగా ప్రవర్తిస్తాయని ఆయన మతం. మొదట యింజనీరుగావుండి అర్థిక శాస్త్రజ్ఞుడిగామారిన ఫిలిప్సుయొక్క యీ సిద్ధాంతానికి ఆధారం అంతకుపూర్వం యింగ్లండులోవున్న పరిస్థితే. క్రమేపీ ఆయన సిద్ధాంతం అభివృద్ధిపొందిన పెట్టుబడిదారీ వ్యవస్థకల దేశాలలో బాగా ప్రాచుర్యం పొందింది. ఆధునిక యుగంలో స్త్రీ పురుష జాతుల సంఘర్షణకు (Battle of Sexes) యీ ఫిలిప్సురేఖ ఒక సూచిక అని శ్రీ హారీ జాన్సన్ ఒకచోట చమత్కరించాడు. పురుషులకు ఉద్యోగాలు కావాలి. నిరుద్యోగ సమస్య పెరిగినకొద్దీ వారిలో అసంతృప్తి జనిస్తుంది. గృహిణులు ధరలు పెరిగినకొద్దీ దిగజారే కుటుంబ జీవన ప్రమాణాలు నిలుపలేక అవస్థపడుతుంటారు. మరి ఫిలిప్సు కనుక్కొన్న సూత్రం ప్రకారం ధరలు పెరుగుతుంటేనేగానీ నిరుద్యోగం తగ్గదు. అందుకే హారీ జాన్సన్ అలా అన్నారు.

అసలు యీ సిద్ధాంతంలో కీలకమైనది శ్రామికుల వేతనపు రేటు. ఏవస్తువుకైనా ధర తగ్గితేనేగానీ గిరాకీ పెరగదన్న సాధారణ విపణిసూత్రం శ్రామిక విపణి (labour market) కి కూడా అన్వయిస్తే, వేతనపురేటు తగ్గితేగానీ ఉద్యోగావకాశాలు విస్తరించవు అని తేలుతుంది. శ్రామికవర్గం వేతనపురేటులో తరుగుదలను ఒప్పుకోదు గనకనే వారిలో కొంతమంది నిరుద్యోగులుగా వుండిపోతున్నారు అని ప్రాచీన ఉద్యోగ సిద్ధాంతం (classical theory of employment) చెబుతున్నది. విపణిలో చలామణి అవుతున్న వేతనపుస్థాయిని అంగీకరించిన ప్రతిశ్రామికునికి ఉద్యోగం దొరుకుతుంది; కాబట్టి విపణిలో ఎప్పుడూ 'సంపూర్ణ ఉద్యోగస్థితి' నెలకొని వుంటుంది; నిరుద్యోగం అంటూ వున్నదంటే అది కేవలం స్వచ్ఛందమైనదే — ఇది ప్రాచీన అర్థశాస్త్రవేత్తల మతం. లార్డ్ కేన్సు సిద్ధాంతం ప్రకారం నిరుద్యోగ సమస్యకు శ్రామికులు కారణంకాదు. పెట్టుబడులస్థాయి తగిన పరిమాణంలో లేక ఉద్యోగావకాశాలు విస్తరించకపోవడమే యిందుకు కారణమని ఆయన మతం. ద్రవ్యరూపంలో వేతనపు రేటులో తగ్గింపును శ్రామికులు ప్రతిఘటించినప్పటికీ, యథార్థ వేతనం తగ్గించి, పెట్టుబడులను వృద్ధిచేసి ఉద్యోగావకాశాలు పెంచవచ్చు నని ఆయన అభిప్రాయం. విపణిలో అమలులోవున్న వేతనం పుచ్చుకుని ఉద్యోగం చేయడానికి తయారవున్నవాళ్లలో చాలామంది నిరుద్యోగులుగానేవుండిపోతున్నారు. ఇందుకు కారణం శ్రమకు గిరాకీ లేకపోవడమే.

విపణిబద్ధమైన అర్థిక వ్యవస్థలో ఉద్యోగావకాశాలు విస్తరించాలంటే మొత్తంమీద వేతనపు స్థాయి తగ్గక తప్పదు అన్నది పై రెండు సిద్ధాంతాలసారం. ధన వేతనపుస్థాయి పడిపోకుండా యథార్థ వేతనపు స్థాయిని తగ్గించాలంటే ద్రవ్యోల్బణం ఒక్కటే మార్గం. ఈ రకమైన కేన్సు వాదాన్ని బలపరుస్తుంది ఫిలిప్సురేఖ.

మనదేశంలోకూడా ఫిలిప్సుసూత్రం అన్వయించవచ్చుని కొంత కాలం క్రిందటివరకూ అర్థిక శాస్త్రవేత్తలు పలువురు విశ్వసించారు. 1966-67 లో వచ్చిన స్వల్పమాత్రపు ఆర్థిక మాంద్యకాలంలో తీవ్రమైన ధరల పెరుగుదలతోబాటు నిరుద్యోగ సమస్యకూడా పెచ్చరిల్లడం, పెట్టుబడి వస్తువులకు గిరాకీ పడిపోవడంలో పాశ్చాత్య అర్థిక సిద్ధాంతాలపట్ల మన శాస్త్రజ్ఞుల నమ్మకం సడలిపోవడం ఆరంభించింది. మరి ద్రవ్యోల్బణానికీ నిరుద్యోగ సమస్యకూ మనదేశంలో ఎలాంటి సంబంధం వున్నదీ అన్న విషయం యీ వ్యాసంలో ప్రస్తుతం.

ప్రణాళికా విధానం అమలు జరపడం మొదలు పెట్టి యిన్ని సంవత్సరాలయినా దేశంలో నిరుద్యోగాన్ని గురించి సరైన అంచనాలు లేవు. రాజకమిటీ, భగవతి కమిటీ, ఎన్. ఎస్. ఎస్. వారి సర్వేల రిపోర్టులు యిందుకు కొంత ఉపకరించినప్పటికీ అవి సమగ్రంగా లేవు. వాటిమీద నిపుణులు వెలిబుచ్చిన అభిప్రాయాలుకూడా యింకా చేయవలసిన పని చాలావున్నదని సూచిస్తున్నాయి. అందుచేత యీ వ్యాసంలో ప్రభుత్వం ప్రకటించే 'ఆర్గనైజ్‌డ్' రంగంలోని ఉద్యోగ గణాంక వివరాలను మాత్రమే గమనించడం జరుగుతుంది. స్వయం ఉపాధిగలవాళ్ళని (అంటే వ్యవసాయం ఇతర వృత్తులు) పరిశీలించడంలేదు.

ధరల పెరుగుదలను కొలిచేందుకు పలురకాల సూచికలున్నాయి. టోకుధరల సూచిక, వివిధవర్గాల జీవన వ్యయసూచికలు, జాతీ

కూడా దీనిప్పు కొంతలో అంతర్భాగమైన "deflator" మొదలైనవి ముఖ్యమైనవి. దేశవ్యాప్తంగా వివిధ బజారులలో అమ్మకపు ధరల మార్పులను మొత్తంమీద సూక్ష్మంగా ప్రతిబింబిస్తూ సూచించేవి అఖిలభారత టోకు ధరల సూచిక. ఈ వ్యాసంలో ద్రవ్యోల్బణాన్ని ఈ సూచికతో కొలుస్తాం.

సంవత్సరం	ఉద్యోగంలో ఉన్నవారి సంఖ్య (లక్షలలో)			అమ్మకపు ధరల సూచిక 1961–62: 100
	పబ్లిక్ రంగం	ప్రైవేటు రంగం	మొత్తం	
1965-66	93.79	68.1	161.89	131.6
1966-67	96.34	66.8	163.14	149.9
1967-68	98.02	65.3	163.32	167.3
1968-69	100.95	65.3	166.25	165.4
1969-70	103.74	67.0	170.74	171.6
1970 71	107.31	67.6	174.91	181.1
1971-72	113.05	67.7	180.75	188.4
1972-73	119.75	68.5	188.25	207.1
1973-74	124.86	67.9	192.76	254.2
1974-75	128.38	68.0	196.38	313.0

Source: Economic Survey, 1975—76, Govt. of India.

పై పట్టికలో ముఖ్యంగా గమనించవలసిన విషయం ఒకటి వుంది. ఒక దశాబ్ద కాలవ్యవధిలో జరిగిన విషయాన్ని అంకెలు గణాంకాలు సూచిస్తున్నవి గనుక ఉద్యోగంలో వున్నవారి సంఖ్య, టోకుధరల సూచిక రెండూ పెరుగుతుండటం జరుగుతున్నది. అంత మాత్రంచేత ఉద్యోగావకాశాలూ, ధరల పెరుగుదల పరస్పరం ప్రత్యక్ష సంబంధం కలిగి వుంటాయనుకోవడం పొరపాటు. ఇది దాని లోని "మెలిక" వలనే,

ఫిలిప్స్ ప్రతిపాదించినది నిరుద్యోగానికీ ధరల పెరుగుదలకూ మధ్య సంబంధాన్ని గురించి. ప్రతి సంవత్సరమూ దేశంలో పెరుగుతున్న జనాభాతో పోల్చిచూస్తే విస్తరిస్తున్న ఉద్యోగావకాశాలు చాలా తక్కువ. కాబట్టి ఉద్యోగంలో చేరేవారికంటె నిరుద్యోగుల సంఖ్యలో పెరుగుదల హెచ్చు అన్నమాట. అంటే ద్రవ్యోల్బణంతోబాటు నిరుద్యోగ సమస్య పరిమాణం కూడా పెరుగుతున్నదన్నమాట.

ఈ దశాబ్ద కాలంలో పబ్లిక్‌రంగంలోని వివిధ క్షేత్రాలలో ఉద్యోగాలు 93.8 లక్షలనుంచి సుమారు 128.4 లక్షల వరకూ పెరిగాయి. కానీ ప్రైవేటురంగంలో కొంచెం అటూ యిటూగా మరి

స్థితి గొర్రెతోకలాగే వుండిపోయింది కార్మికుల ఉత్పాదకశక్తి ధన నిలువలతోబాటు పెరుగుతున్నప్పటికీ, జీవనవ్యయంలో పెంపుదలవల్ల యదార్థవేతనవృద్ధి పడిపోతున్న విషయం మనం అంగీకరించక తప్పదు. (1975 మధ్యభాగంనుంచి ధరల పెరుగుదల తిరుగుముఖం పట్టిన తర్వాత యదార్థవేతనం పెరుగసాగింది.)

పబ్లిక్‌రంగంలోని పెట్టుబడులు, ఉద్యోగావకాశాలూ నిరుద్యోగ సమస్యా, గిరాకీ స్థాయిలూ ఆధారంమీద ప్రభావితమౌతాయి. అవి ప్రభుత్వం నిర్ణయించే లక్ష్యాలను సాధించడానికి అనుసరించే విధానాలమీద, ప్రణాళికలలో నిర్ణీతమైన లక్ష్యాలమీద ఆధారపడి వుంటాయి. నిరుద్యోగమైనా సమస్యను ప్రైవేటురంగంలో మరి ఒకవైపు ధరలు పెరుగుతున్నా ఉద్యోగావకాశాలు పెరగనందువల్ల. అందుచేత స్థూలంగా మనం ఫిలిప్స్ సూత్రానికి వ్యతిరేకంగా వాదించడానికి చాలా ఆధారం వుంది.

వెనుకబడిన దేశాలలో ఉద్యోగావకాశాలు ఆహార ధాన్యాలు మొదలగువాటి ఉత్పత్తిమీద ఆధారపడి వుంటాయి. అలాగే మనం అనుసరించే ఉత్పత్తి విధానంలో యాంత్రికశ్రమ మానవశ్రమ ఏ నిష్పత్తిలో వాడి వుంటాయి అన్న విషయంమీద కూడా ఆధారపడి వుంటాయి. 1951 నుంచి నేటివరకూ మన పెట్టుబడి ఉత్ప

ఆంధ్రసచిత్రవారపత్రిక

— చందా వివరాలు —

విడి ప్రతి వెల ... 0-75 పైసలు

	పోస్టు ఏజంటుద్వారా	పోస్టుద్వారా
	రూ. పై.	రూ. పై.
సంవత్సర చందా	39-00	41-60
అర్థ సంవత్సరం	19-50	20-80
మూడు మాసములకు	9-75	10-40

మేనేజరు
ఆంధ్రపత్రిక

త్పత్తి నిష్పత్తి 2.3 నుంచి సుమారు 3.5 వరకూ పెరిగింది. అంటే ఒక యూనిట్ జాతీయాదాయం ఉత్పత్తి చేయడానికి కావలసిన కాపిటల్ 2.3 నుంచి 3.5 యూనిట్లవరకూ పెరిగింది. ఈ సంఖ్య పెరుగుతున్నకొద్దీ ఒక్కొక్క ఉద్యోగావకాశం సృష్టించడానికి కావలసిన పెట్టుబడి కూడా పెరిగిపోతూ వుంటుంది, స్వాతంత్ర్యం సంక్రమించినప్పటినుంచి నిరుద్యోగ సమస్యనే పరిష్కరించుకోలేకపోగా అదనపు జనాభాతో యీ సమస్య పెరిగిపోతున్నది. లక్ష్యరహితమైన విద్యావ్యాప్తి, నగరాలు పట్టణాలకు ప్రజల వలస మూలంగా దీనిస్వరూప స్వభావాలే మారిపోతున్నాయి.

ఈ క్రిందివిధంగా మనం ఒక స్థూలమైన అంచనా వేసుకోవచ్చు. వ్యవసాయం తదితర అనుబంధిత రంగాలలో మొత్తం జనాభాలో దాదాపు డెబ్బదిశాతం ప్రజలు కార్యనిమగ్నులైనట్లు మన "వృత్తి నిర్మాణ" విశ్లేషణలవల్ల తెలుస్తుంది. పై పట్టికనుబట్టి 'ఆర్గనయిజుడు' రంగంలో 196 లక్షలమంది ఉద్యోగంలో వున్నారు. సుమారు రెండుకోట్లని అనుకుందాం. ఒక్కొక్క ఉద్యోగస్తునిమీద ఆధారపడిన వారిసంఖ్య సగటున 2 నుంచి 5 అనుకోవచ్చును. నగరాలలో అయితే కుటుంబంలో చాలామంది ఏదో వృత్తిలో వుంటారు. పట్టణాలలో కుటుంబానికొకళ్ళుండవచ్చు. అంటే ఆర్గనైజుడ్ రంగంలోని ఉద్యోగాలవలన 4 నుంచి 10 కోట్లవరకూ జీవనాధారం లభిస్తున్నదన్నమాట. 1971 జనగణాంక వివరాల ప్రకారం 56కోట్లున్న జనాభా నేడు తేలికగా 60కోట్లుంటుంది. వ్యవసాయాది వృత్తులలోవున్న 70 శాతంతోబాటు పల్లెపట్టులలో చిన్న చిన్న వ్యాపారాలలో వున్నవారిని వగైరా కలుపుకుని 75 శాతం తీసివేస్తే మిగిలేది 15 కోట్లమంది. అందులో 4 నుంచి 10 కోట్లవరకూ ప్రత్యక్షంగా జీవనాధారం లభిస్తున్నది. మిగిలినవారి సంగతేమిటి?

వ్యవసాయరంగంలో గణాంకాలు పరిశీలిస్తే భూమిహీనులైన కార్మికులసంఖ్య పెరుగుతున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. దీనికి కారణం భూమి యాజమాన్యంయొక్క కేంద్రీకరణ కావచ్చు. భూస్వాములు పట్టణ ప్రాంతాలలో యితర వృత్తులలో తమ పేరు నమోదు చేయించుకొని వుండవచ్చును. ఏమైనప్పటికీ భూమిహీన కార్మికులకు ఉపాధి లభించేది సంవత్సరంలో కొన్ని ఋతువులలో మాత్రమే. అధిక దిగుబడి విత్తనాలవలన, ఎరువులు, పెరుగుతున్న నీటిపారుదల సౌకర్యాలవలన కార్మికులకు సంవత్సరంలో ఉపాధి లభించే రోజులసంఖ్య కొంతో గొప్పో పెరిగింది. అలాగే పల్లెపట్టులలో వేతనాల స్థాయికూడా పెరిగింది. కాని నానాటికీ పెరిగిపోతున్న జనాభా దృష్ట్యా, ప్రజల జీవనావసరాల దృష్ట్యా వ్యవసాయరంగంలో కార్మికుల స్థితి మెరుగుపర్చడానికి, ఉద్యోగావకాశాలు విస్తరింపచేయడానికి చేయవలసినది చాలా వున్నది. మరొక వైపు మరనాగళ్ళు వంటి యంత్రాలు ప్రవేశపెట్టడంద్వారా కొన్ని కొన్ని ప్రాంతాలలో కార్మికులకు ఉన్న ఉపాధినే కోల్పోయే ప్రమాదం ఏర్పడింది.

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ కేంద్రాలలో రిజిస్టర్లలో పేర్లు నమోదు చేసుకున్నవారిసంఖ్య సెప్టెంబరు 1975 నాటికి 92.5 లక్షలు. 1974 నాటికంటె యీ సంఖ్య 7 శాతం హెచ్చు. 1973 నుంచి 1974 నాటికి పెరుగుదల 5.4 శాతం. వీరందరూ ఏదోరకంగా విద్యావంతులే.

ముఖ్యంగా సాంకేతికవిద్య నభ్యసించిన వారిలో చాలా భాగం నిరుద్యోగులుగా వుంటున్నారు. పరిశ్రమలలో ఎన్నో అప్రెంటిసు ఉద్యోగాలు ఖాళీగా వున్నప్పటికీ వాటిని భర్తీచేయడంలేదు.

ఈవిధంగా అటు పారిశ్రామికరంగంలోనూ, ఇటు వ్యావసాయిక రంగంలోనూ; విద్యావంతులలోనూ, విద్యాహీనులలోనూ నిరుద్యోగం ప్రబలిపోతున్నది. ఉద్యోగావకాశాలు పెరగడానికి ధరల పెరుగుదల అవసరం అన్న ఎప్పుడో ఎక్కడో సత్యమైన (ఇంగ్లండులోనే కీన్సు దేశు ఇప్పుడు ఖండిస్తున్నారు) సూత్రాన్ని విడనాడి పొదుపు పెంచి ఉత్పత్తి సాధనాలను సమకూర్చుకుని ఆహార ధాన్యాల విషయంలో స్వయంసమృద్ధి సాధించడం అవసరం. అలాగే మన ఉత్పత్తి విధానాలలో శ్రమకు ప్రాధాన్యమిచ్చేవిధానాలు అవలంబించడం అవసరం. లేకుంటే పెరిగిపోయే నిరుద్యోగ సమస్య సామాజిక విచ్ఛిత్తికి ప్రోత్సహించడం తప్పదు.

అందాక... అందాకా... అన్‌దాక

శ్రీ వి. మోహన ప్రసాద్

నిండు నిద్రపోంది లేని రాత్రి ఇంకా వస్తాం
ఉండు మాంది నిద్రితమనుష్యులోంచి బయట్నుంచి వస్తాం తీసి ప్రతి
చాయ్ గరమ్ చా —
అప్పు పాత రంపు ప్రాతః పింగాణీ పింపులరి
—టింగ్—టింగ్
మళ్ళ రెండు గంటలకు వాయిస్తుంటుంది కదుల్తున్న రైలు
ఆ రాత్రి విద్యుద్దీపం దీపం సిరప కప్పురంలో
పెదాల్ని కప్పుకుంటూ పడుకున్న పాపాయి
పట్టాలపొడవు జాతకాలం మబ్బుల దారి పొయ్యి జారి
తెల్లవారంటు వచ్చినే అయినప్పుడు మరి నిన్నుగా పారి
మబ్బులో పెరుగుతున్న పచ్చగడ్డి పరకలు గాలికి గుచ్చుకొంటూ
— మళ్లీ ఓ స్టేషన్ రాను మహాప్రభో —
తిరగబెట్టిన బ్బరంతా ఈ పొంకు పోకడి
— నిద్రని కవాస్తోంటున్న నల్లని రాత్రి గదిలో
నల్లి జారెంత కలలు మేను దారాలు
మబ్బులో దూరం దూరంగా మరి
ఊపులోంచి స్నేహం కోసి చూపాల చేసి
ఏ దారి చేరాలు నాకీ ఉగాది
మనం లాగా పరిగాని పేరాంచి
నా దగ్గరగా దా నా దగ్గరగా రా నా దగ్గరగా
ఒక ఆవిరౌతున్నా మరేమీ మాట మాట
ముంత కారణాలు మాదుగా నా పక్కన ఏదో
పరి వాడనో నురుగు రొంపల్లో కుప్పలా
అల వ్యాపిస్తోంది నక్కుటా
ఆంధ్ర నారి నే పోల్ పరమయిన జనించాను
ఇటు వెళ్ళ స్థానం గడిపి
— ఘనమైన బిల్లరు ఎంతైనా చేయాల్సిన —
ప్రతి నిరత న్యాయ మరల
ఇరా మనక రోజం రాని ఇవాళ్
ఒప్పుకు నీ పట్టు కొనుకుంటు
ఇప్పుడు నీ మధ్యరం
చావు నీ అవాను నాలోక
మనస్సులాయనా వస్తూంటాను మరి
హృదయమున్నది ఓర్పుతో ఉంటాను ఎప్పుడు చూపు
రాసేందుకు స్క్రిప్ట్ రెడీ 'వి'
'ఫోంగ్స్' పెక్ లా స్లీపర్ కోచ్లో ఉంటూనా నిద్ర
రావాలా వాడి గరం చంద్రముఖ లేవు
మాసిపోతున్నా వాళ్ల నోట మాటా

కావాలా పాపలా తిక్క కొడుక్కు
నాకు రోగం నాక రోగం
రాక లోకం రాని ఉనుకం
— పోయమీ ఇక ఏర్పా—
లేదా
అనంత యాత్ర అనంత కాలం
టిక్కెట్లెవరూ అడగుతలే బ్లాక్డ్ డాయిస్
మనుష్ల లేని గడియారం రాత్రి
ఆగిపోయినా కొట్టుతుంది గంటలు
నాగపూర్ ఘాట్కే మెయిల్ సరాయ్
మహాముంటుపే దుర్గాపూర్ రోడ్
—ఇంతేం ఎక్కడ చావాలో అక్కడే చస్తాన్—
ఎప్పుడో నా చావు నే చస్తున్నానంటే
దుఃఖిత దీన మాతృజనులందర్నీ వాళ్ల చావు చూడకేసి
—స్వప్న ధరిత్రి దీన విహారియో —
అబ్బాకేన్ వస్తాలు కలిసి
నా పెళి దేహం నిశ్చింతమైనప్పుడు
నాపై ప్రేమగా ఒకే ఒక పూవు
నా ఆత్మ కురుస్తున్న తీవ్రతా
నెట్ పేరా నాలుక చావి ఒప్పి
పొంత రంగు ఇంద్రధనుస్సులో
ఆత్మ సంగీతాన్ని ఆలాపిస్తుంటుంది.
పరాత్మ కిరణాల పూని ఆకారం కొట్టాడు
పొమెపోరా గానాల మహారణం పొంగిపొర్లుతుంటుంది.
గానాన్ని మనం పిచ్చిగా కూడాను.
మా ఫెంగోలు గంతులేస్తూ
తల్లి పడుతూ తొట్రు పడుతూ
కొండ కాలువల్ని బండ రాళ్ళను దాటింది
వాగుల్ని వంకల్ని మరించి
వెన్నెల్ని నిగ్గుల్ని తుంచి
తెలి తెలి మబ్బుల అద్దాల్ని ఊడిచి
హో వన్ను జావి చిట్టి
హో స్పేస్ ఆఫ్ ది ఫారెస్ట్ రహస్యమంచి
— సంపూర్ణ యాత్రా స్పెషల్లో ఏకా పరిత్యాగం—
దేహంలో రాగం ఇరుక్కొని
రాగంలో దేహం విచ్చుకొని
ఉబ్బిపోయి ఏ పటానికే పట్టక
ఏ గోడకే వాలక అనువక

వెళ్ళిపోయింది స్వప్నపు గోడ పిల్లరాయి ఠీవీ
సానార్థం విడిలా విస్తృతమయి
చిన్నా పెన్నాళ్ళి దేవుపాట ఎందుకురా ఎండమావి
అయామ్ యూజ్ ఎట్టెయిన్స్, థాంక్ గాడ్!
రైలు దిగి రైలు
విమానంలోంచి మరో విమానానిలోనికి
బిందువులోని వృత్తం లోనికి
ఇంకా ఇంకా లోతుకి పెన్సికి
నాగలోకానికి అంతర్ముఖం వనవాస్లానికి
తిరుగాడేసిన కదులా గింజ వేరులోకి
—ఎన్నాళ్ళిట్లా నిద్రలేక నీరులేక ఎవరికోసం—
ఈ కప్పించే చరాచర నిరాకర ప్రపంచమంతా
గైలస్ ఆవుస్ ఫెరస్ హెల్
—వాంటే ఈజ్ ఎ బిగ్ బజార్—
పృథివ్యాప్తేజో వాయ్వాకాశాహం కారావరణం
అంతా హో మాయడు చిప్ప.
ఈ లోనా ఆకుపులు బొబ్బలు ఉరుకులు పరుగులు
తిరగలి తిరుగుతూ తల తిరుగుడు సాక్ష్యం
అంతెంతా అంత్య కర్మము అనిత్య కర్మము—
అంతా అయినాక మహోపత అమ్మ పుష్పము
రాతిపుష్ప తిరగలిలో పుష్పించింది.
క్షణాలు మొక్కజొన్న పేలాలు
నోరు తెరిచి మూసిన రాత్రి మరి
రైలు గుండె రగిలి ఇంకా పరుగు.
కొబ్బరి వేయి దానిమ్మ వళ్ళగుబ్బలో
ఏపోదానిమ్మగింజలోనో దాగి ఉంటుంది
రాత్రి రహస్యమంతా
ఇంకా చావలేని పెంపుడుటల గుబ్బలోని
ఏహో మట్టి పిత్తరాలో దాగి ఉంటుంది
పగని రహస్య సత్యమంటా.
కాలకాలాని కెమెరాత రైలు
ద్వారాల పంజర నాళ్ళ వెళ్ళ కంపరహల్లోపాల పాటికా !
పారేసుకున్న కాలాన్ని వెతుక్కున్నాడు ప్రౌస్ట్
పారేసుకున్న కలల్ని వెతుక్కుంటున్నాను నేను
మరీ వ్యవధానం లేని అవధానం
—ఇంత వ్యవధిలేదు దింపండి బెస్తువిమానం—
వ్యారంలో ఫిరంగుల వాత
రెస్టారంలో నవాల్గో రైలుకాత తీర్పు

మరిపోయినా సతలేక ప్రతిరాడు సిషి
పరకాంతం పవస్సానలు పాపం అని ఒరిగేవాడికోసం
అద్దంలో తొంగిచూసే ఎరుపులేక తనపేరే గుర్తురాక
చనిపోలేదా బి బెకర్ సో సోతంతో పాపం !
—ఎందాకా పోవాలు టికెట్—
పాపపుణ్యాలు దాటి
తామస్ మాన్ మంత్రిత పర్వతం మీది
క్షయ చికిత్సాలయంలో
ముక్కలేక ముక్కాలేక గరవం
తిరిగే గడియారం అల్లాంటిల్లోకి
—అవనీ చక్రము పాడిపాలుమున సన్నాహం—
కాలము సరిపోయింతును
ఈ పటి వనుపూర్ ఒకట్ కాల
పాడుపు కథ వినిపిస్తే ఏమిగలవా ?
ఎప్పుడో ఒకవి వరలవి చెయ్యాలి
కొనుక్కోటి నివారణ క్షిప్రదానం చెయ్యాలా
పలువలన్నీ పలుకులన్నీ నేర్పాగా దార్శనికులా ?
అమన్నీ దాటి సర్వస్వానికి
ఒక్క అర్ధస్వరం అయినా లేదు చివరికి.
సౌందర్యానికి స్మృతులతో
ఇలాగే దారంలు
చీకటిలో సముద్రంలో స్వప్నంలో
నీడలో వెలుగులో వాకిట్లో
భయంతో బాధతో వెలికి కలా
చెప్పిన నీటిలా నిద్రపోని కోటలా
నన్ను నన్నుగా మరుపునన్నే నీ పాలి అంతులేని
దారంట మంచు తగిలి జారిపోతూ
సముద్ర పారావళ్ళ పాడునా పాడిపోతూ
ఆకాశం పెక్కలునా విరిగిపోతూ
కాదెం సప్త రైలు దిగి రానంటో
చీకట్లో లాంతర్లా
ఉపన్యాస గాయకుడి ఏకతార లా
మెరుపులోంచి ఒక్కటో
గీతంలోంచి సంగీతంలోకి
గమనంలోంచి నిర్గమనంలోకి
అందాక అందాని అనలోకి
స్మృతికి స్థితికి !

పంచపాత్ర

శ్రీ కె. ఎస్. వి. నరసింహం

నవల రాద్దామని కూచున్నాను.

తలుపు చప్పుడు.

"ఎవరూ ?"

జవాబులేదు.

ఆశ్చర్యపోయేను.

ఇంకా పదిన్నా కొట్టలేదు. ముసురుగావుంది. వాన కురుస్తోంది. ఈవేళప్పుడు నాగది కొచ్చేదెవరు ?

మళ్ళీ తలుపు చప్పుడు.

"ఎవరది ? –" అన్నాను మళ్ళీ. కలం మూసి పక్కన పెట్టేను. గుమ్మంవేపు చూసేను.

తలుపు వేసుంది గాని, గడియవెయ్యలేదు.

తలుపు తట్టిన వ్యక్తి తలుపుతోసి లోపలికి రావొచ్చుగదా ?

"కమిన్ ప్లీజ్ !..." అన్నాను.

మరుసటి క్షణంలో తలుపు తెరుచుకుంది.

ఆరడుగుల భారీ మనిషి వొంగుని లోపలికి వొచ్చాడు.

"ఆనందరావు మీరేకదా ?–"

అవునన్నాను.

"రచయిత ఆనందరావు–"

ఏం చెప్పాలో తోచలేదు. సరే–అనాలని చూస్తూ–

"మిమ్మల్ని నేనిదివరకెక్కడా–" అని అర్ధోక్తిలో ఆగేను.

"చూసుండరులెండి–" అన్నాడాయన. నాటకీయంగా మూడడుగులు ముందుకొచ్చి – చేతులు చాపి, చేశాడు – "నేను – మీ పాత్రని–" అని నవ్వేడు.

ఆలోచనలో పడ్డాను.

"ఆశ్చర్యపోతున్నారా ?–" అన్నాడాయన.

లేదని ఆయనకి తెలుసని నాకు తెలిసింది.

మేజామీది రాతకాగితాలకేసి కలంకేసి సాభిప్రాయంగా చూసేడు.

"కొత్త నవలా ?–" అన్నాడు.

"నవల–అంటే కొత్తదనే అర్ధం–" అన్నాను గంభీరంగా.

"దానికేముందిలే – నవల అంటే – ఆడది అనికూడా అర్ధం వుంది" అన్నాడాయన.

నా పాత్ర అని చెప్పుకునే ఆయనముందు వోడిపోవడం నా కిష్టంలేదు. "నిజమే వుండిపోయేరు–కాబోలొచ్చునే–" అన్నాను నవ్వి చూపిస్తూ.

"నేను కూచోవడానికి రాలేదు" (సినిమా స్టైలు)

"నించోవడానికైనా రాలేదు కదా ?–"

"నవల రాస్తున్నారుకదా ! – నాగురించి రాస్తారేమోనని వచ్చేను –"

"నేను నవల రాస్తున్నట్టు మీకెలా తెలిసింది ?–"

"మర్చిపోకండి – నేను మీ పాత్రని–"

ఆయనకి నలభయ్యేళ్ళు ఎప్పుడో దాటింది. నెత్తిమీద వెంట్రుకలు తెల్లబడుతున్నాయి. కనుబొమలుకూడా పల్చబడుతున్నాయి. ముదురు నీలంరంగు సూటులో చాలా హుందాగా వున్నాడాయన. ఖరీదైన దండి పాత్రకి సరిపోయేలా వున్నాడు.

"మీరు నన్ను మీరనకండి–బావులేదు–" అన్నాడు వినయంగా.

ఆయన సంతోషించినట్టు కనిపించేడు, నవ్వేడు.

"కూచోమంటే కూచోరేం మీరు – మీ పేరేమిటోకూడా చెప్పలేదు–" అన్నాను.

"అన్నాయ్ ! –" అన్నాడాయన. ఆగి నవ్వేడు, సాభిప్రాయంగా.

"అలాగే పిలవండి" అన్నాన్నేను – వినయాన్ని ఒలకపోస్తూ.

"– నేను నీ పాత్రని–" అన్నాడాయన మళ్ళీ – "నా పేరేమిటో నువ్వే చెప్పాలి–" అన్నాడు.

"నీలకంఠంగారు" అన్నాను.

"కాదు-"

"రంగారావుగారు-"

"ఉహ్నే-"

"నాగభూషణరావు-"

"నో నో-"

"సరే ఆఖరిపేరు-ఇది తప్పడానికి వీల్లేదు - రఘునాథ రామణింగారు-"

గొల్లున నవ్వేడాయన.

"రైటేనా?-" అన్నాను.

"రైటైతేనే నవ్వుతానేం? ఇదుగో ఆనందరావ్!... నువ్వేం రచయితవయ్యా?..." అన్నాడాయన.

తూరుపు తెల్లవారిపోతోంది. పిల్లగాలులు కిటికీలోంచి చల్లగా వొస్తున్నాయి. బోగన్ విలియాలు తమాషాగా నవ్వుతున్నాయి.

మౌనంగా సిగరెట్టు తీసి వెలిగించి పొగవదిలి ఆగంతకుడిలా ప్రవేశించిన నా పాత్రవేపు చూసేను.

"సిగరెట్లు తాగేవాళ్ళంటే నాకు పడదు-" అంటూ కోటు జేబులోంచి పైపుతీసి అతిప్రయత్నంమీద వెలిగించి గుప్పు గుప్పుమని పొగ వదిలేడు. "ఇదుగో ఆనందరావ్!...కోపమొచ్చిందా?-"

"అబ్బే!- నాకు కోపమెప్పుడూ రాదండీ-"

"గుడ్! కాని-కోపం ఎందుకురాదు?"

"నా పాత్రలమీద కోపం తెచ్చుకోవడానికి నేనెంతటివాణ్ణండీ? ఆఫ్టరాల్ ఒక రచయితగాణ్ణి-అంతేగా?-"

"అదేమిటలా అంటావ్? నీ పాత్రలంటే ఏమిటి? నీ సృష్టేగా?-"

"ఏం లాభం? రచయితగా పేరు నాది, అంతే! కాని, కథో? కథంతా పాత్రలదేగా? కథలో మాట్లాడేదీ పాత్రలే! నడిచేదీ పాత్రలే! నవ్వడం, ఏడవడం, ప్రేమించడం, త్యాగాలు చెయ్యడం, కన్నీళ్ళు కార్చడం-అంతా పాత్రలవంతే! నాదేముంది? కేవలం నిమిత్త మాత్రుణ్ణి-"

"నమ్మమంటావ్?-"

"నమ్మి చెడినవాడులేడు ఉదాహరణకి మిమ్మల్నే తీసుకోండి-రోజూ పొద్దున్నేలేచి స్నానం గీనం చేసి బుద్ధిగా నవల రాసుకుందా మని కాగితాలు ముందేసుక్కూచున్నానో లేదో-వొచ్చి తలుపు తట్టేరు మీరు సరే. ఎవరు మీరంటే నా పాత్రన్నారు. ఇహ నేను రాసేదే ముంది? కథ నడిపిస్తుంది మీరే!-"

"కథ నడపడానికి రాలేదు నేను-కథ చెప్పడానికొచ్చేను-"

"ఆ రెండింటికీ అట్టే తేడాలేదు లెండి. కథ చెప్పడాన్నే కథ నడపడం అని కూడా అంటారు-"

"సరదాలేదు నువ్వు మరీ అంత మందమతివికావు-" అన్నట్టు చూసేడాయన.

"పెద్ద కథా-నవలా మీది?-" అన్నాను.

"నా పేరు ధనపతి-" అన్నాడాయన నా యెదురుగా కుర్చీలో కూచుంటూ.

"నా ప్రశ్న-" అన్నాను.

"సరే నాది పెద్ద కథాకాదు, నవలాకాదు, చిన్నకథ కూడా కాదేమో" అన్నాడాయన, ధనపతి.

శూన్యంగా చూసేను.

"అయినా నేనో పాత్రని-" అన్నాడు మళ్ళీ.

"కథలోకి గాని పెద్ద కథలోకిగాని నవలలోకి గాని-దేంట్లోకీ రాకుండా పాత్రలెలా వుంటాయి?-" అన్నానేను.

"కథల్లోకీ నవలల్లోకీ రాకుండా జీవితంలో చాలా పాత్ర లుంటాయి. పాత్రలంటే పుట్టే పాత్రలు-అంతే-!"

"మైగాడ్! మీరు జీవితంలో పాత్రా? మిమ్మల్నెక్కడా చూడలేదని మొదట అన్నానుగాని-ఎక్కడో చూసినట్టు ఇప్పుడు అనుమానం వొస్తోంది-"

"ఐసీ-" అన్నాడాయన గర్వంగా. చెప్పొద్దూ, ఆయన ముదురు నీలిరంగు సూటు నచ్చిందిగాని, ఆ నాటు యాస ఇంగ్లీషు మాత్రం నాకు నచ్చలేదు. "నేను జీవితంలో పాత్రనీ కాను. కథల్లో నవలల్లో పాత్రనీ కాను. నువ్వు నన్ను ఇంతకు ముందెప్పుడూ - కలలో కూడా-చూసి వుండవు-" అన్నాడాయన, ధనపతి. ఏమిటో-ఆయనపేరు వింతగా వుంది. "నేను నీ పాత్రని-పుట్టే పాత్రని! ప్రస్తుతానికంతే! కాని, నువ్వేదో నవల రాయాలనుకుంటున్నావుగదూ?-రావలిస్తే నాగురించి రాయొచ్చు. రాస్తావేమో కనుక్కుందామనే-ఇంత ప్రొద్దున్నే వొచ్చేను-"

"రేయినా-పూర్తిగా తెల్లారింతర్వాతొచ్చినా-నేనేం పారి పోనుగా-"

"నువ్వు పారిపోవు. కాని, నా బుద్ధి మారిపోవొచ్చు-"

గంటకోసారి మారే బుద్ధి అదేంబుద్ధి — అందామనుకున్నాను. వింటుంటే పెద్దవాడని అనడం మానుకున్నాను.

"సరే-ఇంతకీ ఏం రాయంటావు?-" అన్నాడు ధనపతి.

"ఏమిటి ఏం రాయడం?-" అన్నాను-బ్లాటింగ్ పేపర్ వెనక వేపు "ధనపతి ధనపతి" అని రాస్తూ.

"అదే-నామీద నవల-"

"చెప్పండి మరి-"

"ఏం చెప్పను?-"

"ఏమైనా చెప్పండి-"

"ఏం చెప్పినా రాస్తావా?-"

"ఏం చెప్పినా వింటాను-"

"మరి రాయడం?-"

"రాస్తే రాస్తాను-"

"రాయక పోతే?-"

"రాయను-"

ధనపతి పైపు ఆరిపోయింది విశ్వప్రయత్నంమీద మళ్ళీ వెలిగించుకున్నాడు. ఆలోచిస్తున్నాడు. చెప్పనా-వద్దా-అని కాబోలు. లేదా, ఏం చెప్పను?-అని కాబోలు. చివరికి తేరుకున్నాడు. గుప్పు గుప్పున పొగవదిలేడు. "చెప్పడానికేం లేదు. ఏదేది నోటికొస్తే అదల్లా చెప్తాను-బోరుకొట్టినా సరే — నువ్వు విని తీరాలి-" అన్నాడు ధనపతి.

"మీ గురించి మీరు చెప్తే వినాలనుంది. చెప్పండి, వింటాను. ఎందుకోగాని నా విన్నవైనవి వింటే అనుకోకుండా నిద్రొస్తుంది. మధ్యలో నిద్రపోతే లేపగొట్టి పూర్తి చేసే-" అన్నాను.

"అలాగేలే! నువ్వు నిద్రపో చూద్దాం-లేపగొడతానో-కొడతానో నీకే తెలుస్తుంది —" అన్నాడాయన, ధనపతి, ఇన్స్పిరేషన్ కోసం పైపు చప్పడమేలా పీలుస్తూ.

నేను కొత్త సిగరెట్టు వెలిగించి "మరింక చెప్పండి" అన్నట్టు కూచున్నాను.

ధనపతిగారిలా చెప్పేరు :

ముందే చెప్పేనుగా — ప్రత్యేకంగా చెప్పడానికంటూ నా బతుకులో ఏం లేదు. నాజీవితం జీవితమే. చిన్నకథకాదు, పెద్దకథ కాదు, నవలకాదు, నాటకమూకాదు. నా జీవితంలో మలుపులు లేవు. వున్న దొక్కటే రసం, నీరసం. రసవంతంగా రాయాలని ఎవరైనా అనుకుంటారు, నీరసవంతంగా రాయాలని ఎవరైనా అనుకుంటారా? ఎవరి సంగతో ఎందుకు?-నీవి-నువ్వనుకుంటావా?-

అదుగో-నీ ముఖంలో అప్పుడే చిరాకు బయల్దేరుతోంది — ఉపోద్ఘాతం మొదలెట్టేనని కదా? ఉపోద్ఘాతాలంటే పాఠకుల కెలాగా ఇష్టం వుండదు! రచయితలకూడా అప్పో ఇష్టమేం వుండదని ఇప్పుడిప్పుడే తెలుస్తోంది. సరే — అలాగే — నాగురించే చెప్తాను.

అప్పుడు, నాపేరు ధనపతి. అంటే నీకు తెలుసు, నిజంగా కూడా నేను ధనపతినే! మీఊరికీ మాఊరికీ అరవైమైళ్ళపైనే వుంది దూరం, ఊరిపేరు నేను చెప్పను. గానేను నువ్వు తెలుసుకున్నా — వొద్దు — నాకు చెప్పకు. మా ఊళ్ళో నాకో పెద్ద ఫ్యాక్టరీ వుంది. ఏం ఫ్యాక్టరీ అని అడక్కు-ఫ్యాక్టరీ-అంతే!

ఏడేసి బ్యాంకుల్లోకూడా ఖాతాలున్నాయినాకు. ఇహ వాటి బ్యాంకుల సంగతి చెప్పనవసరం లేదనుకుంటా ?

టోకులన్ని కార్లున్నాయి. బంగళాలున్నాయి. మంచి మర్యాద వుంది. సంఘంలో గౌరవ మర్యాదలున్నాయి. అసెంబ్లీలో పలుకుబడి చాలావుంది.

పేరేకాదు నేను అక్షరాలా వాస్తవంగా ధనపతినే!

మనిషి భూమ్మీద సుఖపడడానికి కావలసిన హంగులన్నీ నాకు పుష్కలంగా వున్నాయి —

అయినా రాత్రింబవళ్ళు వారంలో ఏడుదినాలు, నెలలో ముప్ఫై (ముప్ఫై ఒక్క) దినాలూ, సంవత్సరం పొడుగుతా — నేను క్షణం క్షణం కోరుకుంటూవుండే అమూల్య అపురూప వస్తువు వొకటుంది — వొకే వొకటి-అనంత ధనరాసులైనా నా కందివ్వలేని గుప్పెడంత వస్తువు — విజావిడి వస్తువూ కాదు-ఏమిటనుకున్నావు — అది —

"నిద్ర!"- అన్నాను, అప్రయత్నంగా.

ఆగిపోయేడు ధనపతి. "ఏమిటి ?-" అన్నాడు.

"మీ క్కావలసిన ఆ గుప్పెడు వస్తువు-వస్తువూ కాదు కదా

కాదు అది—మనశ్శాంతేనా ?—" అన్నాన్నేను, మినియేచర్ షెర్లాక్ హోమ్స్ లాగా.

"హుఁ—" అన్నాడు ధనపతి,

దానర్థం నాకు బోధపడలేదు.

""హుఁ—" అంటే ఏమిటండీ ?—" అన్నాను, ఎంతో కొంత అమాయకంగానే ?

"సరేలే—నన్నిలాగా కథకుణ్ణికాను —" అన్నాడు. "ఇంతకీ కథ వింటావా వినవా ? —" గదిరించేను.

"'కథాకాదు నవలాకాదు—అని ఇందాకా దబాయించేరే ! ?—"

"అప్పుడు కాదు, ఇప్పుడు కాదు, నా జీవితం, నాయిష్టం.",

"క్షమించండి, తెలీలేదు అన్నాను. మరింత చెప్పండి. మీకు కావలసింది గుప్పెడు మనశ్శాంతి—మనశ్శాంతి—అంతే కదూ ?—"

"అవును—మనశ్శాంతే!—" అన్నాడు ధనపతి.

అవును, మనశ్శాంతి కావాలి నాకు, మ—న—శ్శాం—తి !—ఎవరిస్తారు నాకు మనశ్శాంతి? కార్లూ, బంగళాలూ, బిజినెస్, మీటింగులూ, పెద్దపెద్ద పార్టీలూ, ఖరీదైన గౌన్లతో షేక్‌హేండ్లూ, బ్యాంక్‌ఖాతాల్లో నెలనెలా పెరిగే వడ్డీలూ—ఇవన్నీ కలిసి నాకు ఏమిస్తాయి చెప్పూ ?—ఓహ్! సంఘంలో పలుకుబడి, వెళ్ళిన చోటల్లా ధనపతిగారికి జై ! వెళ్ళని చోటినుంచికూడా ధనపతిగారికి జై జై!

జీవితంలో సక్సెస్‌తో విసుగెత్తిపోయేననుకోకు ! ఈ సక్సెస్ అంతా కలిసినా నా కొక్కపూట మనశ్శాంతి అయినా ఇవ్వలేదే అని నాబాధ. సుఖశాంతులు—అని ద్వంద్వ సమాసం వాడతారే—సుఖమైతే ఎలాగోలాగా సంపాదించుకోవచ్చు—కాని, శాంతిని పొందడమెలాగ?—

"అలిసిపోయినట్టున్నారు — కాఫీ తీసుకోండి —" అన్నాను, ధనపతిగారిని మధ్యలో ఆపి.

(నా గదిలో నేను తప్ప ఇంకెవళ్ళూ ఉండరు. కాని, నాకేది కావాలన్నా వెంటనే తయారై వస్తుంది. ఎలా వస్తుందో నాకు తెలుసు. (ఆలోచిస్తే ఎవరికైనా తెలుస్తుంది. ఎవరికీ రాకపోవచ్చు, సరే, ధనపతిగారికోసం నేను కాఫీ తెప్పించేను.)

"బావులేదా నాకథ ?—" అన్నాడు ధనపతి, కాఫీసిప్‌చేస్తూ.

"కాఫీ ఎలావుంది ?—" అన్నాను.

"ఫైన్ !—" అన్నాడాయన.

"మీ కథకూ అంతం ఏముంది? చెప్పలేదు.—" అన్నాను.

"చెప్పా ? చెప్పలేదా ? – కావలసినంత చెప్పేను. నీకు పూర్తికాలేదేమోనని నా భయం. కానుకోమరి—" అన్నాడు ధనపతి.

క్షణంలో ఆయన భంగిమ మారిపోయింది. తాగుతూన్న కాఫీ సగంలో ఆపి కప్పు టేబిల్‌మీద పెట్టి, జేబులోంచి ఒక చిన్న సీసా బైటికి తీసేడు. అందులోంచి రెండు మాత్రలు తీసి నోట్లో వేసుకుని గుటక్కున మింగేసేడు. మిగిలిన అరకప్పుకాఫీకూడా చక్కగా ఒక్క గుక్కలో ఫినిష్ చేసేసేడు. కూచున్న కుర్చీలోనే వెనక్కివాలి తల వెనక్కి వాల్చేసి రిలేక్స్ అయేడు! ఆయన ముఖమ్మీద ముమ్మరంగా చెమటలు పోయడంచూసి గాభరాపడిపోయేను. తొందరగా లేచి ఫేన్ స్విచ్ ఆన్‌చేసి రెగ్యులేటర్ ఫుల్‌లో పెట్టేను. ఆయన ఇంకా అవస్థపడుతూనే ఉండడంచూసి ఏదో అవదే అనుకుని — ముందు ఆయన నెక్‌టై వదులుచేసేను,

'అబ్బా!—" అన్నాడు ధనపతి.

"ఏమైందండీ ?..."

"హుఁ—"

"డాక్టరున్ని ఫోన్ చెయ్యమంటారా?—"

"ఊఁ హుఁ—"

"మీ వాలకం చూస్తుంటే నాకెందుకో భయంగా వుంది—"

దీనంగా చూసేడాయన నావేపు. ఎవరో పాత పరిచయస్థుణ్ణి చూసి నవ్వినట్టు నవ్వేడు. ఆ నవ్వు చాలా విచిత్రంగా వుంది.

"ఆనందరావ్!..."

"చెప్పండి ఏమిటిలా అయిపోయేరు హఠాత్తుగా..."

"హుఁ—" నవ్వేడు. తేరుకున్నాడు. నవ్వు తేరుకోవడం అలవాటు కాబోలు. కుర్చీలో మామూలుగా కూచున్నాడు.

"ఆనందరావ్! నాకు గుండె జబ్బుందని నీకు తెలీదు—గుండె జబ్బు చాలా ఖరీదైన జబ్బు—మావంటివాళ్ళకే వస్తుందని. నాకే వచ్చింది...అబ్బా!......"

"మాత్రలు వేసుకున్నారూ..."

"వేసుకోవాలి...ఆ క్షణానికి ఆ మాత్రలు వేసుకోకపోతే... అంతే...నా ఫ్యాక్టరీ నా కార్లూ నా పరపతి ఏవీ నన్ను రక్షించలేవు... ఇంత పెద్ద ధనపతి గుండెకాయని రక్షించే సాధనాలేవో తెలుసా?—ఇదుగో—ఇంత చిన్న మాత్రలు......"

పేలవంగా నవ్వేను. అంతకన్న ఏం చెయ్యగలను?

"ఈ జబ్బుకింతే అసందరావ్!" అన్నాడు ధనపతి-"ఇవా బొప్పపడదు-పడనే పడదు-"

'డాక్టర్లు మీకు చెప్తే వుంటారు-మీరు బాగా రెస్ట్ తీసుకోవాలి-అనవసరంగా ఎక్సయిట్ కాకూడదు-" అన్నాన్నేను, నేను ధ్యాతిలో జాలిని కూడా రంగరించి.

ధనవంతులెంత కష్టాలు పడుతుంటారు.

ఎంతచెట్టు కంతగాలి !

"అనవసరంగా ఎక్సయిట్ అవుతున్నానని ఏందుకనుకోవాలి? అవసరంగానే ఎక్సయిట్ అవుతున్నానేమో!..."

"అదేమిటి ?..."

"అవును-అసందరావ్! అనుభవించడానికి లక్ష్మి వుండి కూడా ఎంత అశాంతిలో అలమటిస్తున్నానేను!-"

"అంటే-మీ స్వవిషయాలు...అంటే-అంటే "

"చెప్పడానికి నాకులేని మొహమాటం అడగడానికి నీకెందుకూ? చెప్తాను-నువ్వు రాసినా రాయకపోయినా సరే పూర్తిగా చెప్తాను-"

ఎదురు చూడని మలుపు.

ధనపతి జీవితం వెనక ఏమి అగాథాలున్నాయో ! ?

శ్రద్ధగా చూస్తున్నాను.

కర్చీఫ్‌తో నుదుటిమీది చెమటలు ఒత్తుకుని కథా కథనం పునఃప్రారంభించాడు ధనపతి —

—ఎవరికీ తెలీదు నా అశాంతికి కారణం. ఎవరికీ తెలీదు నా నిజస్వరూపం. పెద్దమనిషినే. కాదన్ను, కాని ప్రతి పెద్దమనిషి లోనూ ఏదో ఒక చిన్నబుద్ధి వుంటుందనిపిస్తుందినాకు, చెప్తాను, చెప్తాను.

నా కుటుంబం గురించి ఏమీ చెప్పలేదు కదూ నీకు ? ... ఫేక్టరీ పెట్టేందుకు నాయనగారింట్లో కిరం పెళ్ళిచేసుకున్నాన్నేను, ఇష్టంలేని పెళ్ళి. నాకూ ఇష్టంలేదు, ఆవిడకూ ఇష్టంలేదు. అయినా మా యిద్దరికి పెళ్ళయింది. ఎలా అయిందని అడక్కు. ఎవరికీ ఇష్టంలేకున్నా ధార్మిక పెళ్ళిళ్ళు జరిగిపోతున్నాయి. అలాగే ఇదీని. ఇష్టానిష్టాల సంగతికూడా వదిలెయ్యి. ఇంకోటుంది. ఎలాగో—ఒకటి జరుగుతుంది, దానివల్ల మరోటి. దీనివల్ల తప్పని సరిగా మరొకటి జరిగిపోతుంది. చివరికిచూస్తే జీవితం వెర్రి రాసిన రాతలా కనిపిస్తుంది. వెనుకటి లాగే ఎందుకాలోచించాలి ? జీవితం ఒక ఫ్యాక్టరీ ఎందుక్కాకూడదూ ? సరే — ఉపన్యాసం పిచ్చైతనేంటి!...

ఆ పెళ్ళికన్నా కాకపోతే నేను ఫ్యాక్టరీ పెట్టేవాణ్ణికాదు, లాభాలు తీసేవాణ్ణికాదు, లక్షలు గడించేవాణ్ణికాదు. నాకు సంఘంలో ప్రతిష్ఠ ఇంతగా పెరిగేది కాదు. ఆ పెళ్ళి జరగకపోతే కళా నా కొడుకయ్యేవాడుకాడు ! ... ...

అవును, నీమాటప్రకారం తెలుస్తోందినాకు, నాకొక్క కొడుకేనా అని అనుకుంటున్నావు కదూ ? అవును. ఒక్క కొడుకే. ఒక్కడే కొడుకు. వాళ్ళమ్మంటే నాకు ఎప్పుడూ ఇష్టం లేదు. లలితాదేవి — ఆమె పేరు. హుందాగా — అందాలు చెప్పలేను. అందం, గుణం, చదువు-సంస్కారం ధనం-ఆవిడకేవీ తక్కువకావు. కాని ఆవిడంటే నాకిష్టంలేదు. ఎందుకో ఎప్పుడూ అర్థంకాదు. ఇష్టం తెచ్చుకుందామన్నా వీలుపడలేదు. నాకావిడంటే ఇష్టంలేదు సరే — ఆవిడకి నేనంటే అభిమానం వుండొచ్చుగదా ! — హ్హ హ్హ — అదీలేదు. ఇద్దరం ఇద్దరమే! సమాంతరాలు అనంతంలో కలుస్తాయని గణితంలో సిద్ధాంతం. మేము అభిరామాత్రం అనంతంలోకూడా కలవం !......

కళా పుట్టేడు, వాడు కూడా మమ్మల్ని కలపలేదు. కాని ఎప్పటికప్పుడు — మరీ దూరమైపోకుండామాత్రం వుంచేడు. కళా పూర్తిపేరు చంద్రకళాధర్. వాడు నా కొడుకుకాదు. నా ప్రాణం. అతనికి వివాహంచెయ్యాలని ఎదురుచూస్తున్నాను, కాని ఇష్టపడడు. ఎందుకు ? కేవలం కళాపిచ్చి. కళకి ఇల్లంటే కష్టం. ఇల్లంటే ఇష్టం లేదూ ? ఎందుకలేదు ? చెప్పనా ? కష్టమే వాడికి! అతనికి నేనంటే ఇష్టం, కాని కళాపిచ్చే ఆ అనుభూతిని పూర్తిగా ఎప్పుడూ బయటపెట్టేది కాదు.

ద్వేషంలోపుట్టిన కళా ప్రేమించడం మొదలు పెట్టేడు — అన్నీనీ, అన్నిటినీ !

వాడివల్ల నా జీవితానికి ఒక కమ్మని తృప్తి లభించింది.

కాని, చెప్పేదుకదూ ? పెద్ద మనిషినైన నాలో చిన్నబుద్ధి మొగ్గలు వెయ్యడం ప్రారంభించింది.

తల్లినీ తండ్రినీ మా ఇద్దరినీ ప్రేమించలేదు కళా. ప్రపంచాన్నంతటినీ ప్రేమించేడు. ఒకర్ని ఇద్దర్ని ప్రేమించడం ప్రేమించడం కాదని, ప్రేమకు అవధులుండవని అప్పుడు నాకు తెలీదు. ద్వేషంలో ధనాన్ని పెంచుకుంటున్న నాకు ప్రేమంటే ఏమిటో తెలిసే అవకాశం ఎక్కడ ?

అవును. కళా ప్రేమించేవాడు. ఫ్యాక్టరీని నేను ప్రేమిస్తే, ఫ్యాక్టరీ వర్కర్లని తాను ప్రేమించేవాడు. డబ్బును ఇనప్పెట్టెలో పెట్టి నేను ప్రేమిస్తే పాకెట్ మనీగా నే నిచ్చిన వందలూ వేలూ అడిగిన వాడికల్లా లేదనకుండా ఇచ్చేసి "నా దగ్గిర డబ్బుంది కాబట్టి

ఇస్తున్నాను - అవసరానికి వినియోగ పడడానికేనా డబ్బు-" అని, ప్రాణంలేని కరెన్సీ నోట్లని ఆ రకంగా ప్రేమించేవాడు కళా, చిన్న పిల్లల్ని ప్రేమించేవాడు, స్నేహితుల్ని ప్రేమించేవాడు, జీవితంలో దెబ్బతిన్నవాళ్ళని ప్రేమించేవాడు, దౌర్భాగ్యుల్ని, దీనుల్ని, హీనుల్ని అందర్నీ ప్రేమించేవాడు!

"ఇంతకీ కళాధర్-అదే చంద్రకళాధర్‌తో మీకు పేచీ ఎందుకొచ్చినట్టు?-"

'నాకా? పేచీయా?" అని నవ్వేడు ధనపతి.

"ఏమో! కళాతో నాకు పేచీ వొచ్చిందో- కళాకి నాతో పేచీ వొచ్చిందో నాకిప్పటికీ సరిగ్గా పూర్తిగా అర్థం కావడంలేదు"

"ఎవరితో-ఎవరికి అయినా.. పేచీ మాట అబద్ధం కాదు కదా.?"

"కాదు."

"అయితే అదెందుకొచ్చినట్టు?"

ధనపతి నావేపు చూసేడు, తీరుగా, వెనకుతున్నట్టుగా. చూసి నవ్వేడు మళ్ళీ యిలా చెప్పేడు—

కారణాలు కావాలి నీకు. ఏది జరిగినా అలా ఎందుకు జరిగిందో కారణం చెప్పాలి. జరిగిందానికి కారణం, జరగని దానికి కారణం, పేచీ వొచ్చినా కారణమే! పేచీ రాకపోయినా కారణమే! అయిన దానికీ కానిదానికీ ప్రతి చిన్న విషయానికీ కూడా కారణం చెప్తుంటావు నువ్వు. నువ్వేకాదు; ప్రపంచమే అంత. కొన్నిటికి కారణాలుండవు. ఉన్నా తెలిసే కారణాలు కావు, తెలిసినా చెప్పేవి కావు, చెప్పినా నమ్మేవి కావు......

ఉస్సలో ఆయాసపడుతూ ఆగేడు ధనపతి. మంచినీళ్ళు అందించేను. గటగటా తాగేసేడు.

"థేంక్స్!"

(ఇంకా వుంది)

రాత్రులు

శ్రీ దిలావర్

వ: కల పూల కుప్పలు మోసుకొస్తున్న
మబ్బుల తెప్పలను
సుకుమారంగా తాకే వెన్నెల కెరటాలతో—
కొమ్మల వంక దిగి
పూరెమ్మల గుండెల్లోకి దూరి
గుస గుసలాడే పిల్లతెమ్మెరలతో—
లోకాలను మత్తులోకి జోకొడుతూ
కొండల కోనల గుండెల్ని స్పందిస్తూ
నిశ్శబ్దం శబ్దించే
మృదుల సంగీతం తో-
చీకటి చీరలు విప్పి
అమవసగట్టు మీద వేసి
హిమజలపాతంలో
నగ్నంగా జలకాలాడే
ఆమని లేమలలో—
సుసంపన్నమైన యీ నిశీథులు
ఏ రసవత్ కావ్యాలను తమలో దాచుకున్న,
ఏ రమ్యమైన కలలను సొంతం చేసుకున్న,
అతిలోక సౌందర్య నిధులు...?
అందుకే—
ప్రతిరేయి ముందూ గుండెలు చాపుతున్నాను
ఓ గుప్పెడు మధుర కవితలు దానం చెయ్యండని!
ప్రతిరాత్రికీ రిక్త నేత్రాలు చూపుతున్నాను
ఓ పిడికెడు కలలు ప్రదానం చెయ్యండని!

కట్నాలు తీసుకోవచ్చు!

నేను కట్నం తీసుకునే పెళ్లి చేసుకున్నాను!

ఆడపిల్లల తండ్రుల్ని అష్టకష్టాలు పెట్టి యిన్నాళ్లూ వేధించుకు తిన్న మామూలు కట్నంకాదు. అంతే, గుట్టు చప్పుడు కాకుండా గుంజుకునే "వరకట్నం" కాదు. నేను తీసుకున్న కట్నం నీతికి నిజాయితీకి మారుపేరు. వర్ణాంతర వివాహానికి మద్దతుగా ప్రభుత్వం మా దంపతులకిచ్చిన ప్రోత్సాహక బహుమతి.

వరకట్నం ఆశించే దురాశాపరుల్ని శిక్షించే ప్రభుత్వం మమ్మల్ని మనసారా ఆశీర్వదించింది.

వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం అందించింది.

ఇది ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి 20 సూత్రాల్లో చెప్పక చెప్పిన అంతర్గత నైతిక సూత్రం.

ఈ కట్నం మీరూ పొందండి.

వరకట్న పిశాచాన్ని సమాజానికి దూరంగా పారద్రోలండి!

సమాచార, పౌరసంబంధ శాఖ, హైదరాబాదు.

5/76 తెలు

ఊహా విహంగం

శ్రీ ఎస్. శ్రీవర్ధన

కాల్పనిక జగత్తుల్లో నివసిస్తున్న వాణ్ణి
కలల పూదోటల్లో విహరిస్తున్నవాణ్ణి

కష్టాలనూ, కన్నీళ్ళనూ లోలోపల దాచుకుని
కాంక్షల స్వర్గద్వారాల కేసి ఎగిసిపోతున్నవాణ్ణి

ఆకాశం అవతలి తీరం మీద
ఆనందం క్రొత్త నక్షత్రంలా మెరిసిపోతున్నవాణ్ణి

అన్నా!
నన్ను కదిలించకు

కన్నీళ్ళనూ, కష్టాలనూ చూపించకు!
వెన్నెల వెలుతురుల్లో ఆడుకుంటున్నప్పుడు

వెలిసిపోయిన అమావాస్య నల్లదనాన్ని
చూపించకు ... ...

ఎప్పుడో నా కవిత్వంలో
కప్పురపు సువాసనలు గుప్పుమంటాయని

ఎప్పుడో నా కవిత్వంలో
ఏడురంగుల పూలు రెక్కలు విప్పుకుంటాయని

ఎన్నెన్ని కలలు, నా చుట్టూ
ఎన్ని కాంక్షల వలలు ... ...

... ...
మన్నించు నేస్తం నేను

కన్నీరు గురించి వ్రాయలేను
మానవత్వం మరుగుపడిపోయిన

మనుష్యుల గురించి పాడలేను
ఈ ప్రశాంత కాసారంలాంటి హృదయాన్ని కలచకు!

నన్ను మళ్ళీ మళ్ళీ పిలవకు
నన్ను ప్రమత్తతలోకి, ఆనందం

సుషుప్తిలోకి జారిపోనీ ... ...
అప్పుడు వ్యథా పరుస్తూ నాకేసి ప్రసరించకు

అశ్రుకణ సరిత్తు నా గుండెల మీంచి ప్రవహించకు
నా పాట దిగంతాల కవతల ఉదాత్తంగా విహరిస్తుంది

నా కవిత నవ కవితోద్యానాన పూత
వాడని సుమాలు వికసిస్తుంది.

పురాతన జైన అవశేషములు - ఆంధ్రకోస్తా ప్రాంతమునకు జైనవలసలు

డా. టి. వి. జి. శాస్త్రి

హిందూదేశమున అనేకచోట్లనున్న జైనావశేషములు కన్పించుచున్నవి. ఇవి ముఖ్యముగా పురాతన దేవాలయములు, విగ్రహములు, పూర్వకాలపు నాణెములు, స్తూపలు, శాసనములు మొదలగువాని రూపములోనుండును. బౌద్ధావశేషములు నిలచియున్న అమరావతి, నాగార్జునకొండ మొదలగు ప్రదేశములు, ఎట్లు కొన్ని వందల సంవత్సరములకు ఒక ప్రత్యేక 'సాంస్కృతిక'స్థాయిని సూచించునో, అట్లే కొన్ని జైనశిథిల స్థలములు, ఒక సాంస్కృతిక స్థాయిని సూచించి, కాలగర్భమున కలసిపోయినవి. దీనికి ముఖ్యకారణము, ప్రభువులు, ప్రజల ఆదరణ తగ్గుటయే అని కొందరు చెప్పుకొనవచ్చును. ఒక దేశ చరిత్రలో ఒక మతమునకు చెందిన సంస్కృతి కొన్నివందల సంవత్సరములు సజీవముగా నున్నదనగా ఆ, మతోద్ధారకులైన, పండితులైన సాధువులు ఉత్తేజింపజేయగలిగిన ప్రబోధములు, కొంతవరకు కారణమని కూడ చెప్పవచ్చును. ఇందువలన మతప్రచారములో, ప్రబోధకుల ఆవేశ ప్రతిభాశక్తి ఎంతో అవసరము.

ప్రప్రథమముగా హిందూదేశ చరిత్రలో జనరంజకమైన ప్రబోధములు సలిపి జైనమతమునందు ఖ్యాతిగాంచిన ధర్మప్రవక్తలలో మొదటివాడు పార్శ్వనాథుడు, రెండవవాడు మహావీరుడు. పార్శ్వనాథుడు చరిత్ర కందని కాలమువాడగుటచే, వాని ప్రబోధములను గూర్చి మనకు ఎక్కువగా తెలియదు. రెండవవాడు మహావీరుడు, బుద్ధుని సమకాలికుడు. వీరిద్దరు మానవ రూపములో అవతరించి ప్రబోధములు సలిపి చరితార్థులైరి.

జైన గ్రంథములలో వీరిద్దరును తీర్థంకరులను పేరుతో వ్యవహరింపబడుచున్నారు. బౌద్ధులవలె నిర్వాణమనగా వీరు జన్మ రాహిత్య సిద్ధాంతమునందు నమ్మకమున్నవారు కారు. అనేక జన్మల నుండియు వచ్చుచున్న ప్రాపంచిక బంధము లన్నిటిని వదలించుకొని ఉత్తీర్ణులై తమ తమ ఆత్మలకు అమరత్వమును సంపాదించుకున్న (దివ్యస్వరూపులు)[1] ఇట్టివారు మొత్తము ఇరువది నలుగురు కలరు. వీరిలో ఇరువది మూడవవాడు 'పార్శ్వనాథుడు' ఆఖరివాడు 'మహావీరుడు.'

మహావీరుడు 'లిచ్ఛవి' వంశమునకు చెందిన క్షత్రియుడు. ఇతడు బుద్ధుని సమకాలికుడగుటచే[2] స్థూలముగా క్రీస్తు పూర్వము 6వ శతాబ్దమువాడని చెప్పవచ్చును.[3] ఇక 'పార్శ్వనాథుని' కాలమును గురించి తెలిసికొనుట కూడ ఎంతో అవసరము. కాని ఇది నిర్ణయించుట చాల కష్టము. ఏలనగా, ఆ కాలమునాటి అవశేషములుగాని, సాహిత్యముగాని, చరిత్రగాని, తెలిసికొనుటకు ఆధారములేమియునులేవు. ఇవి అనుశ్రుతముగా వచ్చినగాథలు, తరువాత వ్రాయబడిన జైనగ్రంథములనుండి, కొంత కాలనిర్ణయము చేయుటకు వీలగుచున్నది.

జైనగ్రంథములలో, ఇప్పుడు మనకు తెలిసినవానిలో అతి ప్రాచీనమైనది 'బృహత్కథాకోశము'. ఇది 'దిగంబర' జైనులకు ప్రమాణ గ్రంథము. దీనిలో మథుర (ఆగ్రా సమీపములో) లోని జైనస్తూప విశాలయమును గురించి కొంత సాహిత్యము గ్రహించవచ్చును. ఇచట 'కంకాళి తిల'[4] అను ప్రదేశమునందున్న స్తూపము దేవనిర్మితమని సూచింపబడియున్నది. దీని పురస్కరించుకొని ఆచట త్రవ్వగా, ఒక జైన బొమ్మ పీఠమొకటి వెలువడెను. దానిపై ఒక శాసనము గలదు. దీనిలో కూడ 'వోడస్తూపము' దేవనిర్మితమని ఉదహరింపబడియున్నది.[5] ఈ శాసనములోని లిపి రెండవ శతాబ్దమునకు చెందినదై యున్నది.

కాగా ఈ జైనస్తూప ప్రస్తావన ఇతర జైన గ్రంథములలో కూడ గలదు. వీనిలో ముఖ్యమైనది హరిభద్రసూరి యనువానిచే వ్రాయబడిన 'ఆవశ్యకనిర్యుక్తి,' ఇతర గ్రంథములు, 'యశస్తిలకచంపు' హరివంశము, అయితే 'జినప్రభ' యనువానిచే క్రీ. శ. 14వ శతాబ్దమున ఒక గ్రంథము వ్రాయబడెను. దీనిలో కంకాళి తిలస్తూపము ఇటుకలతో నిర్మింపబడినదనియు, ఇది 'సుపార్శ్వనాథుని' స్మారకచిహ్నమనియు వ్రాసెను. ఇంతియేకాక, ఈ నిర్మాణము మహావీరుని నిర్వాణమునకు 250 సంవత్సరములకుముందు జరిగెననికూడ వ్రా

యున్నది [6] దీనినిబట్టి మహావీరుడు క్రీ. పూ. 6వ శతాబ్దమునకు చెందినవాడైనచో, అంతకు 3 శతాబ్దములు ముందనగా క్రీస్తుకు పూర్వము 9వ శతాబ్దము పార్శ్వనాథుని కాలమని తెలియుచున్నది. ఇందువలన కంకాళీటిల స్తూపము, దానిలోనున్న అవశేషములు, ప్రథమ జైన సంస్కృతిని నిర్దేశించుచున్న విషయము గట్టిగా చెప్పవచ్చును.

ఇక వీరిద్దరకు ముందు అవతరించిన తీర్థంకరులను గురించి తెలిసికొనుట కొంత అసాధ్యము. ఏలయనగా పార్శ్వనాథునకు ఎనుబది నాలుగువేల సంవత్సరములకుముందు (84000) నేమినాథుని కాలము. వీరందరకును ప్రథముడైన ఆదినాథుడు కొన్ని యుగాలకు, ముందువాడు. దీనినిబట్టి వీరందరును చరిత్రకు అందని దేవపురుషులుగానే భావించాలి.

ఇది యిట్లుండగా క్రీ. పూ. 6వ శతాబ్దమునకు చెందిన 'మహావీరుని' గురించి జైనగ్రంథములలో కొన్ని గాథలు కలవు. ఈ గాథలకు ప్రమాణములు, ఆవశ్యకచూర్ణి [7] నిశీథచూర్ణి, [8] వసుదేవహిండి [9] మొదలగునవి. వీనియన్నిటిలో 'జీవంతస్వామి' ప్రస్తావన యున్నది. మహావీరుడు తన జీవితకాలములోనే పూజించి ఆరాధింపబడినాడట. ఇందువలననే వీనికి 'జీవంతస్వామి' అని పేరు వచ్చెనట. దీనికి తార్కాణముగా మానవాకృతిలోను, మానవ పరిమాణములోను, గంధపు చెక్కలతో తయారు కాబడిన ఈతని విగ్రహమును గురించి ఒకగాథకలదు. ఉజ్జయిని దేశపురాజగు ప్రద్యోతుడు, ఈ విగ్రహమును అపహరించి, విదిశాపట్టణమున, నెలకొల్పి పూజించెను. [10] గుజరాత్ రాష్ట్రమున బరోడాకు సమీపమున 'అకోటా' అను గ్రామమునందు ప్రత్యేకముగా జీవంతస్వామి విగ్రహములు కొన్ని బయటబడెను. ఇవి యు. పి. షా 'జైన కళాధ్యయనము' (Studies in Jaina Art) అను గ్రంథమున ప్రచురించిరి. వీనితోబాటు దొరికిన అవశేషములలో సరస్వతి విగ్రహము కూడ కలదు. ఇవి యన్నియు క్రీ. శ. 5–6 శతాబ్దముల నాటివని నిర్ధారణ చేయబడెను. [11]

జైన ధర్మమునకు సంబంధించిన అతి ప్రాచీనమైన కట్టడములు, బీహార్‌లోని బరాబర, నాగార్జుని కొండలలోని గుహలు. ఇవి ఇప్పటికీ చూడవచ్చును. ఇవి మౌర్యుల కాలమునాటివి (క్రీ.పూ. 3వ శతాబ్దము). ఇవి జైన ఆజీవకులకు నెలకొల్పబడెను. ఈ ఆజీవక సంస్థకు మూలపురుషుడు మంఖలి పుత్రగోసల. ఇతడు మహావీరుని శిష్యుడు.[12] అశోకుని, తరువాత మౌర్యరాజులు, సంప్రతి దశరథుడు ఈ 'ఆజీవక' సంస్థయందభిమానముకలవారు. వీరి పేర్లపైన చెప్పిన గుహలలో చెక్కియుండబడుటచేత, గుహలు మౌర్యుల కాలమునకు చెందినవని చెప్పుకొనుటలో ఆక్షేపణలేదు:

పోగా ఇతరమైన అవశేషములలో లోహానిపూర్‌లో దొరికిన విగ్రహము ఒకటి గలదు. ఇది 'నగ్నమగు' మానవాకృతిలోనున్న మొండెము. ప్రత్యేకముగా దీనిని క్రీ. పూ. 3వ శతాబ్దమునకు చెందినదని నిర్ధారణ చేసిరి.[13]

మత సంబంధమైన ప్రకరణములో అతి పవిత్రమైనది చైత్యము. జైన సూత్రగ్రంథములలో ఈ చైత్య పూజను గురించి కొంత ప్రస్తావన యున్నది. వీనిని ఊరికి వెలుపల నెలకొల్పెడివారట. ఉపరంగ సూత్రములో ఇంద్రుడు, రుద్రుడు, స్కందుడు, ముకుందుడు, యక్షుడు, నాగులు మొదలగు వానితోబాటు ఈ చైత్యములుకూడ పూజింపబడెను, అని వ్రాసియున్నది.[14] బౌద్ధ చైత్యములు, చైత్య వృక్షములవలె, ఇవియును, మహావీరుని పరినిర్వాణమును నిర్దేశించును.[15]

క్రీ. శ. 1, 2 శతాబ్దములలో ముఖ్యముగా కుషాన్‌రాజుల కాలములో జైనమతం ఎంతవరకు వృద్ధిపొందెను. ఈ కాలమునందు స్తూపములు చైత్యములేగాక, ధర్మచక్రములు, 'ఆయాగపట్టము'లు (జైన పవిత్ర చిహ్నములు చెక్కిన రాతిబిళ్ళలు) ధ్వజములు. స్తంభములు, శ్రీవత్స, పద్మము, మీనయుగళము, మొదలగునవన్నియు తీర్థంకరులతోబాటు, పూజింపబడెడివి. మథురలోని ప్రత్యేకముగా ఒక 'ఆయాగపట్ట' ము లభించెను. దాని క్రిందనున్న శాసనములో నమో అర్హతో మహావీరస మథురకస...[16] అని వ్రాసియున్నది.

మరికొన్ని ఆయాగ పట్టములలో స్తూపచిత్రములుగలవి, దాని ఇరుప్రక్కలను స్తంభాలు ప్రణమిల్లుచున్నట్లు గలవు. లక్నో సంగ్రహాలయమునందు భద్రపరచిన రాతి బిళ్ళలో ఋషభ నాథుని ఎదుట, నిరంజన నృత్యము జేయుచున్న చక్కని దృశ్యము గలదు[17]

కోస్తా ఆంధ్ర ప్రాంతములో కొంతమంది జైన ప్రచారకులు వలసవచ్చి మత ప్రబోధము చేసిరి అని చెప్పుటకు కొన్ని ఆధారములు గలవు. ఈ కోస్తా ప్రాంతమునకు ఒరిస్సా రాష్ట్రము దాటిరావలెను. ఇందువలన ఒరిస్సా ప్రాంతములయందున్న జైనావశేషములను తెలిసికొనుట ముందు అవసరము. వీనిలో అతి ప్రాచీనమైనవి ఖండగిరి — ఉదయగిరి కొండలు. వీనిలో హాథిగుంఫా అను గుహలో ఒక శాసనము గలదు. ఈ శాసనము అర్హతులకు; సిద్ధులకు ప్రణామములతో మొదలిడును గావున, ఇది జైన సంప్రదాయమునకు చెందినదని చెప్పుకొనవచ్చును. ఇది చేది రాజగు ఖారవేలునిచే వేయించబడిన శాసనము. మగధరాజగు నందుడు ఈ ప్రాంతమును జయించి జైన విగ్రహము నొకదానిని అపహరించుటచే, ఖారవేలుడు, తిరిగి మగధపై దండయాత్ర సాగించి, ఆ విగ్రహమును తిరిగి తీసికొనివచ్చుట వాని దిగ్విజయ ప్రస్తావన శాసనమునందు గన్పించును.

పైన ఉదహరించిన జైన విగ్రహము పార్శ్వనాథునిదేయని ఊహించవచ్చును. ఏలనన శ్వేతాంబర దిగంబర జైన సంప్రదాయముల సాహిత్యములయందును, ఈ ప్రదేశమునందు పార్శ్వనాథుని పూజలు జరుగుచుండెడివని తెలియజెప్పుచున్నవి. దీనినిబట్టి మహావీరుని కాలమునకు ముందుగనే, ఈ ప్రదేశమునందు జైనమత స్థాపన అయినట్లు మత ప్రచారములు జరిగినట్లు తెలియుచున్నది. కోస్తా ఆంధ్రప్రాంతమునందుకూడ పార్శ్వనాథుని పూజలు, మత ప్రచారము మౌర్యుల కాలమునుండి జరుగుచుండెడివని చెప్పుకొనుటలో ఆక్షేపణలేదు.

కాని పురావస్తు శాస్త్రవేత్తలకు, ఆంధ్రదేశమున విస్తృత జైన అవశేషములు ఏందుకు కనిపించవు అను సమస్య వెలువడును. నిజమునకు ఏవో కొన్ని దృష్టాంతములు ఉండితీరవలెను. ఇది కొంత విమర్శన దృష్ట్యా ఆలోచించి చూచిన, ఈ మధ్య బయలుపడిన అవశేషములు కొంత ఈ సమస్యను పరిష్కారము చేయుటకు ఉపయోగపడును.

భౌగోళికముగా కోస్తా ఆంధ్రప్రాంతమంతయు, ఎత్తైన కొండలుగాకాక, చిన్నవిగనుండి, క్రింద కనిపించు పచ్చని బయళ్ళ అందమును తిలకించుటకు చక్కగనుండును. క్రింద ప్రవహించు నదులు, కొండలపైన వసతులు ఏర్పరచుకొనుటకు వీలు కలుగ జేసినవి. ఇందువలన విమర్శన దృష్ట్యా ఈ కొండలలో కనుపించు అవశేషములను చూచినచో, జైన సంస్కృతి ఛాయలు కొన్ని కనిపించుచున్నవి. వానిపై ఇప్పుడు స్పష్టముగ కనిపించు బౌద్ధావశేషము లున్నను, క్రీ. పూ. రెండవ శతాబ్దమునాటివి కావనియు క్రీ. శ. 6వ లేక 7వ శతాబ్దము తరువాత ఏర్పడినవని వానిలోనున్న వాస్తు శిల్పకళ మొదలగువాటివలన తెలియుచున్నది.[18] కాగా అలెగ్జాండర్ రే ఈ ప్రాంతములలో గావించిన త్రవ్వకములలో దొరికిన 'ఆయాగ పట్టములు' స్వస్తికలు, మట్టి ముద్రలు, గొడుగు బిళ్లలు మొదలగునవి.[19] ఇవియన్నియు మథురలో దొరికిన పూర్వజైన అవశేషములను బోలియున్నవి.[20] వీటితోబాటు ఈమధ్య గుంటుపల్లిలో బయటబడ్డ మహామేఘవాహనుని (ఖారవేల) శాసనము జైన సంప్రదాయమును ధ్రువపరచుచున్నది.[21]

ఇక గుంటుపల్లిలోని గుహలకు, బీహారులోని 'ఆజీవక' అను పేర్లనించబడిన గుహలకు,[22] వాస్తు విషయములలో పోలికలు లేదా కనిపించును. గుండ్రముగానున్న చైత్యగృహము, వృత్తాకారములో గోడమీదనల్లె కప్పించు విధానము, మొదలగునవి బీహారు కొండలలో తప్ప, ఆంధ్రప్రాంతములలో మరెచ్చటను కనుపించవు కాగా, గుంటుపల్లి కొండపైనున్న శిలాస్తంభములు, బొజ్జన కొండలోని ఏకాండిక శిలాస్తంభములు,[23] ఒకే రకముగ కప్పించును.

ఇవిగాక, రామతీర్థం, శాలిహుండం మొదలగుచోట, లోలో బయలుపడిన చిన్న చిన్న ఉద్దేశిక స్తూపములు కొన్ని త్రవ్వకములలో బయటపడెను.[24] ఇట్లుండునవి, 'కంకాళితిల', త్రవ్వకములలో బయటపడ్డ రాతి ఫలకముల బొమ్మలతో కనుపించును. ఇవియును, ఆయాగపటములు, స్వస్తిక మొదలగు జైన పూజార్హములైన పవిత్ర చిహ్నములు.

ఇక ఒరిస్సా—కోస్తా ఆంధ్ర ప్రాంతములలోని అవశేషములు, కృష్ణానదీతీర ప్రాంత అవశేషములు, రెండు భిన్న సంప్రదాయములను సూచించుచున్నవి. కాని ఈ రెండు మౌర్యుల కాలమునాటివే. శాలిహుండం కొండపై అశోకుని పేరు లిఖింపబడిన శిలా ఫలక మొకటి దొరికినది.[25] అమరావతిలోని త్రవ్వకములోని ఎన్.బి.పి. మృణ్మయ పాత్రలు, కృష్ణానదీప్రాంతమున మౌర్యులకాలమును సూచించుచున్నవి.[26] వీరి కాలమున అయోధ్యలోని ఇక్ష్వాకు వంశపు రాజులు కొంతమంది కోస్తా ప్రాంతములోని జైన సంప్రదాయమునకు మరికొందరు వింధ్య పర్వతములనుదాటి, పశ్చిమగోదావరీ ప్రాంతము మీదుగా, దక్కన్ పీఠభూమినిచేరి, కృష్ణానదీ ప్రాంతమునకు వలస వచ్చిన ఇక్ష్వాకులు, బౌద్ధ సంప్రదాయమునకు కారకులైరని ఊహింపవచ్చును.

కోస్తా ఆంధ్ర ప్రాంతమునకు వాయవ్యముగానున్న బిరాన్ పూర్ పట్టిన్ ఘడ్ ప్రాంతము ఒకప్పుడు 'మహా కోసలం' అని పిలువబడుచూ యుండెడిది. అది మౌర్యుల కాలములో నాగజాతివారి స్థావరమైయుండెను. వీరిచట రాజ్యమేలినట్లు చారిత్రకముగా, పురావస్తు శాస్త్రరీత్యా ధ్రువీకరింపవచ్చును.[27] వీరికి దేవతలు సర్పము పై నమ్మకము తప్ప మరేమతమును దగ్గరకు రానిచ్చెడివారు కారు. అయినప్పటికీ మహావీరుని ప్రబోధములకు ముగ్ధులై జైన మతమును అవలంబించిరి. తిరిగి జైన ప్రబోధకులు, నాగపూజలను ఆదరించి యుండుటచే, నాగవంశజులలో జైనధర్మమునందు గురి కుదిరి యుండవచ్చును. ఒరిస్సా ఆంధ్ర, మైసూర్ ప్రాంతములో ఇప్పటికి కనుపించు నాగ ప్రతిష్ఠలు, పూజలు మౌర్యకాలమునాటి జైన ప్రబోధకులు, ప్రజలలో కల్పించిన నమ్మకమై యుండవచ్చును.

ఇక జైనమతం కోస్తా ఆంధ్ర ప్రాంతమునందు ప్రవేశపెట్టిన ఈ ఇక్ష్వాకు లెవరు అను ప్రశ్నకు క్రీ. శ. 12 వ శతాబ్దమునకు చెందిన, ధర్మామృతము, దిగంబరశాఖ ప్రమాణ గ్రంథములో ఈ గాథయున్నది.[28]

అంగదేశంలో యశోధరుడను ఇక్ష్వాకు రాజుండేవాడు ఇతడు జైనమతాభిమాని. వేంగిమండలమందున్న ప్రకృతిశోభకు ముగ్ధుడై ప్రతిపాల పురమనుచోట స్థావరమేర్పరచుకొని, రాజ్యమును తన

ముగ్గురు కొడుకులైన, అనంతవీర్యుడు, శ్రీధరుడు, విజయబలుడు, అనువారికి వదలి తపస్సు చేసుకొనుచుండెను. తరువాత వాని కొడుకులు కూడ ఈ ప్రదేశమును వదలి ముగ్గురై జీవన్ముక్తికి, తండ్రి వలె తపస్సుచేయుటకు నిశ్చయించుకొనిరి. కాని మంత్రి రాజ్యభ్రష్టమగునని, ఆలోచించి, పెద్దవానిని తిరిగి అంగదేశమునకు తీసుకొని వెళ్ళుటకు ప్రయత్నముచేసెను. కాని జైనధర్మపరాయణుడై తన తపస్సులో నిమగ్నుడైయుండెను. లాభములేక రెండవ వానిని నడుగగా, ప్రతిపాలపురము(భట్టిప్రోలు) నుండియుండి రాజ్యముచేసెదని మంత్రికి మాట ఇచ్చెను.[29]

ఈ ఆంధ్రదేశమునకు, అనగా ఆంధ్ర అను పదమునకు, జైనులకు కొంత సంబంధం కనిపిస్తుంది. ఆంధ్ర, అంధ అను ప్రాకృత పదమునుండి వచ్చినదని చెప్పుచున్నచో, ఆంధ్రులు గుడ్డివారా అను ప్రశ్నకు, ధర్మామృతమందు ఒక జైనగాథ కలదు.[30]

ప్రతిపాల పురమునందు 'ధనమదను', ఇక్ష్వాకురాజు పరిపాలిస్తూవుండేవాడు. అతడు సంఘసిరియనువాని కుమార్తెయైన 'కమలసిరిని' పెండ్లాడెను. సంఘసిరి అపారమైన బౌద్ధ ధర్మాభిమాని. ధనమదు జైనుడగుటచే తన భార్య, మామగారి అభిప్రాయములు కొంత కటువుగా వుండేవి. అయితే తన భార్యయైన కమలసిరిని ఒప్పించి, జైనమతం ఇప్పించాడు. కాని మామగారిని మతము ఒప్పించలేక పోయ్యాడు. ఒక సందర్భంలో జైన 'చరణరాసులు' వచ్చి తన కొలువుకూటమునందుండగా, బౌద్ధుల ప్రస్తావనవచ్చి, తన మామగారి అభిప్రాయమును వారికి చెప్పెను. దానికి వారు తమ ప్రతిభాశక్తిచే, జైన ధర్మముపైన సంఘసిరికి నమ్మకము కలిగించి, జైన ధర్మమున అవలంబించునట్లు వాగ్దానము తీసుకొని వెడలి పోయిరి. కాని అతడు, కొన్ని రోజులైన తర్వాత, తన అభిప్రాయము తిరిగి మార్చుకొని, బౌద్ధుడయ్యెను. దీనికి చరణరాసులు కోపించి, సంఘసిరిని, బౌద్ధమతాభిమానులను, ఏడుతరముల వరకు అంధులగుదురని శపించి వెళ్ళిపోయెను. వారే ప్రత్యక్షముగ ధాన్యకటకమునందు అంధులని వ్యవహరింపబడెడువారు.

దీనినిబట్టి జైనులకు, బౌద్ధులకు బద్ధ వైరముయుండెడిదని తెలిపోవుచున్నది. కాగా అమరావతిలో మొట్టమొదట అంధక[31] బౌద్ధులు, పూర్వ శైలులు అపర శైలులు, మహీశాసకులు, మొదలగు పేర్లతో శాఖోప శాఖలుగ విడిపోయిరి. తరువాత భట్టిప్రోలు ప్రాంతము (ప్రతిపాలపురము) మొదట జైనుల ముఖ్య స్థావరమై, తరువాత బౌద్ధుల ప్రాబల్యము ఎక్కువగుటవలన బౌద్ధస్థానముగ మారి యుండవచ్చునని తెలుచున్నది.

మహావీరుడు క్రీ. పూ. 6 వ శతాబ్దమునకు చెందినవాడని అందరకే తెలుసుకొంటిమి. ఇతడు తన జీవితకాలంలో, ఒరిస్సా దేశములోని కుమార గిరిప్రాంతమునకువచ్చి, జైనధర్మమును బోధించినట్లుగ ధర్మామృతమందు ఉదహరింపబడియున్నది. తరువాత జైనమత ప్రచారములో ముఖ్య పాత్రవహించినవాడు, ఆతని శిష్యుడు భద్రబాహుడు.[32] ఇతడు అనేక ప్రతిభాశక్తి గలవాడగుటవలన, మౌర్యచంద్రగుప్త మహారాజునే, ఆంధ్రదేశమునకు తీసుకొనివచ్చినను గాథ శ్రీశైల ప్రాంతమునందు చెప్పుకొనెదరు. ఇతడే జైన ఇక్ష్వాకు రాజులు, కోస్తా ఆంధ్రప్రాంతమునకు వలస వచ్చుటకు, దోహద మిచ్చియుండవచ్చును.

క్రీ. శ. రెండవ శతాబ్దమున జైన మతమును పునరుద్ధరించుటకు మరికొందరు ధర్మప్రవక్తలు దక్షిణహిందూదేశమునకు వలస వచ్చిరి. వీరికి నాయకుడు కాలకాచార్యుడు. ఇతడు నిమిత్తశాస్త్రము క్షుణ్ణముగా తెలిసినవాడు. పంచకల్పమను గ్రంథమునకు భాష్యము రచించెను. గౌతమీపుత్రశాతకర్ణి సమకాలికుడు. ఈ రాజులు కాలకాచార్యుడు దర్శించి ఆరాజ్య భవిష్యత్తును, ప్రపంచ భవిష్యత్తుకూడ చర్చించినట్లు తెలియుచున్నది.[33]

అమరావతిలో యిటీవల దొరికిన సంఘశాసనమునుండి, కొన్ని విషయములు సేకరించవచ్చును.[34] ఈ శాసనములోని మూడవ పంక్తిలో జనేరణో బహూని, అను మూడు పదములనుబట్టి, కళింగదేశము దగ్గర ప్రాంతములో, జైన తాపసులు నివసించు ప్రదేశములని ఎంచి యుద్ధములో ఆ ప్రదేశములను రక్షించుటకు చేయుట ఇష్టము లేక, ఆపించెనని సూచించుచున్నది. శాలిహుండం, రామతీర్థం, బొజ్జనకొండ, గుంటుపల్లి మొదలగు ప్రదేశములలో జైనబెట్టలు, బసదులు, తీర్థములు యుండెడివని, అచట కనుపించు అవశేషము లనుబట్టి తెలుసుకొనవచ్చును.

ఈ బెట్ట, బసతి, మొదలగునవి క్రీ. శ. 7 వ శతాబ్దము వరకు యున్నట్లు చారిత్రకముగ గూడ తెలియుచున్నది. కోస్తా ప్రాంతమునేలిన చాళుక్యరాజగు కుబ్జ విష్ణువర్ధనుడు, జైనమతమునట్ల ఎక్కువ అభిమానమున్నవాడు. ఇతని భార్య అయ్యన మహాదేవి, విజయవాడలోని దుర్గ కొండపై 'నడుంబవసతి' నొకదానిని స్థాపించెను.[35] ఇది ప్రఖ్యాతియైన కలభద్రాచార్యుని ఆధ్వర్యంలో వుండెడివట.

ఆంధ్రదేశములో క్రీ. శ. మూడవ శతాబ్దమువరకు, వ్యాపారము చేయువారిని శ్రేష్ఠులని పిల్చెడివారు.[36] ఇప్పటికూడ కొంత మందికి సెట్టి, చెట్టి అను పదములు వ్యవహారములోనున్నవి. కాని బాహ్యంగా వీరిని కోమటులని పిలుచుచున్నాము. వీరు మైసూరు రాష్ట్రమునందుకూడ కోమట్లనే పిలువబడుచున్నారు. భద్రబాహు

ప్రబోధములకు ఉత్తేజితుడై శ్రావణబెళగొళ ప్రాంతమునందు స్థావరము చేసుకొనెను. తరువాత గోమఠేశ్వరుని ఆరాధ్య దైవముగ జేసుకొనిరి. వారే గోమటులు వ్యావహారికములో పిదప కోమట్లుగ రూపొంది యుండవచ్చును.

ఇట్లు జైనమత ప్రవక్తల పలుసరెవ్వరూ కోస్తా ప్రాంతము లను వచ్చి జైనక్షేత్రములను నిర్మించిరి. కాని బౌద్ధులయందున్న సమ్మోహము, ప్రజలకు జైనులయందు లేకుండెను. ఏలన జైనధర్మ ధర్మమునందున్న కర్మకాండలు ఆచరించుటకు ఎంతో కష్టముగా నుండెడివి. బౌద్ధుల మాధ్యమికవాదము అర్థము చేసుకొనుటకు, సులభముగా నుండుటయేగాక, నైష్ఠిక కర్మలకు ఎక్కువ ప్రాధాన్యములేదు. ఇవియునుగాక, ఆచార్య నాగార్జునుడు, బుద్ధఘోషాచార్యులు, ఆర్యదేవుడు మొదలగు ప్రతిభావంతులు, బౌద్ధమత ప్రగతికి దోహదమిచ్చిరి.[37]

ఏది ఏమైనను జైన ప్రబోధములలో ముఖ్యముగ గమనింప వలసిన విషయము మానవ జీవిత పరమావధి. గార్హస్థ్యం తపస్యం అన్ని సూత్రములో కొంత ఆవేదన ఉండవచ్చును కాని జైన ధర్మ ప్రకారము, ధర్మబద్ధముగానున్న జీవితే, ప్రాపంచిక బంధములనుండి తప్పించుకొని ఒక పవిత్రస్థాయిని అందుకున్న స్వర్గసీమ. ఈ విషయమే ప్రతిభావంతులైన ప్రవక్తలు, ఆంధ్రదేశమునకు ప్రప్రథమముగా అందజేసి, జైనమత స్థాపనకు దోహదము నిచ్చిరి.

అ ధో జ్ఞా పి క లు

1. జిల్లా మ్యూజియం ఆధ్వర్యంతో 'జైన సంస్కృతి'ని గురించి భోపాల్‌లో మార్చి 23 నుండి 25 వరకు సభలు జరిగెను. ఈ సందర్భమున తయారుచేయబడిన వ్యాసముల ఆధారము చేసుకొని ఇవి తయారుచేయబడినవి.
2. Eneyclopidia of Religious and Ethics Vop No.
3. చరిత్రలో క్రీస్తుకు పూర్వము 563 సంవత్సరమున ఇతడు జన్మించినట్లు తెలియుచున్నది. ఇది కేవలము బౌద్ధ సంగీతులను (Buddhist councils) ను ఆధారముగా చేసుకొని చెప్పబడినది. బౌద్ధుల 'సుత్తపిటక' వినయ పిటక అను గ్రంథములు, బుద్ధుని పరినిర్వాణము కాగానే సేకరించినవనియు, మొదటి సంగీతి, మూడవ సంగీతి మగధదేశమునందు రాజగృహములో జరిగెననియు, మూడవది అశోకుని కాలమున జరుగుటచే, గ్రీకుచరిత్రలో అశోకుని కాలము సంగతి ఉదాహరించి యుండుటవలన కూడ, పైన చెప్పిన క్రీ. పూ. 563 సంవత్సరములు సరిపోవుచున్నది.
4. Smith V. Jaina Stupa Plate XII ;
5. తారనాథుడు, నాగులు, దేవకళ, అను పదములను వాడెను. అశోకుడు మథురలోని స్తూపమును నిర్మించుటకు 'యక్ష కళాకారులను' వినియోగించినట్లుతడు చెప్పెను. ఆవశ్యక వృత్తి అను గ్రంథములో నియుక్తిగాథ 1012 పే 454 కూడ చూడుడు.
6. జినప్రభసూరి వ్రాసిన గ్రంథం క్రీ. శ. 14 కాలంనాటి జైనప్పటికీ, జైన అవశేషములు, కట్టడములను గురించి చాలా విపులముగా వర్ణింపబడి యున్నవి. మధురలోని జైన స్తూపము, పార్శ్వనాథుని కాలములోనే కొంత జీర్ణోద్ధరణ సంస్కారము జరిగెనని, తరువాత వెయ్యి సంవత్సరములైన తర్వాత, 'బప్పభట్టి సూరి' అను వానిచే తిరిగి జీర్ణోద్ధరణ గావింపబడెనని వ్రాసెను.
7. ఆవశ్యక చూర్ణి. పే 223-227.
8. ఇది ఒక తాళపత్ర గ్రంథము. ఇది క్రీ. శ. 1100 శతాబ్దమునకు చెందినది.
9. ఇది జైన ధర్మంలో 'ప్రేమసాహిత్యాన్ని' నిర్దేశించు గ్రంథము. క్రీ. శ. 5వ శతాబ్దమునకు చెందిన 'సంఘదాసగణి' వాచకమునననుసరించి ఈ పుస్తకము వ్రాయబడెను.
10. మహావీర, బుద్ధుల చరిత్రలో 'ప్రచండ ప్రద్యోత' రాజును గురించి అనేక ప్రస్తావనలు కలవు. అనగా ఇతడు వీరి సమకాలికుడని నిర్ధారణ యగుచున్నది.
    Fuhrer A. Antiquitics of the Buddha's birth place in the Napalese Tarai-1972. P. 5.
    జ్ఞాత ధర్మకథా సూత్రములోను, భాగవతి సూత్రములోను, మహావీరుని ప్రబోధములను విని, ఇతడు ఇంద్రుడో, రుద్రుడో అనుకొనెడివారని వ్రాసియున్నది.
11. Subba Rao B. Baroda Through the Age P. 97-100
12. Fuhrer A పైన ఉదహరించిన గ్రంథము చూడుడు.
13. ఇది హరప్పాలో దొరికిన 'నిత్యదేవతామూర్తులు' అను పేరుతో వ్యవహరింపబడుచున్న అవశేషములను పోలి

యున్నది. జైన తీర్థంకరుని పేరింపై వెలిసినదని కొంతమంది అభిప్రాయము. దీనిపైనున్న 'నమపుదవం' ఒక్కటే పౌర్యుల కాలమునాటిదని చెప్పుటకు ఆధారమని కొందరి అభిప్రాయము.

14. యు. పి. షా గ్రంథమును చూడుడు. పే-6.

15. జైనులకు 'భూపుత్రిక,' 'గుణశిల' చైత్యములు, బౌద్ధులకు గౌతమ ఆనందచైత్యములు ముఖ్యముగా చెప్పుకొనదగినవి.

16. Epigraphia Indica Vol II, P. 200.

17. ఇది మహావీరుని జన్మదినోత్సవమును నిర్దేశించును.

18. కృష్ణానది ప్రవహించు ప్రాంతమునయున్న బౌద్ధక్షేత్రములకు కోస్తాప్రాంతములనున్న శాలిహుండం; రామతీర్థం బొజ్జనకొండ, మొదలగు బౌద్ధక్షేత్రములకు చాలా తేడా కన్పించుచున్నది. ఈ తేడా పూర్వపు సంప్రదాయములు మారి, మరొక సంప్రదాయమును అవలంబించుటలో వచ్చినది.

19. Annual Report of the Archaeological Department : Southern circle 1919-20. P. 38

20. Smith V. A. The Jaina Stupa Pl XX-XXII

21. Subrahmanyam R. The Guntupally Inscription of Kharavela.

22. Fuhrer : of cit P. 5.

23. Annual Report of the Archaeological Department : Southern circle 1908-09. P. 17.

24. హైదరాబాదు భారత పురావస్తు పర్యవేక్షణ కార్యాలయములో ఈ ప్రాంతమునుండి వచ్చిన జైన ఉద్దేశిక స్థూపములు భద్రపరుపబడియున్నవి.

25. Epigraphia Indica Vol XXXI, 14, P. 87, 88.

26. ధరణికోటలో ఎస్. వెంకటరామయ్య త్రవ్వకములలోను, అమరావతిలో ఐ. కార్తికేయశర్మ త్రవ్వకములలోను ఇవి బయటబడెను.

27. Padmavati : Indian History Congress : (Gwalior) P. 28.

28. Desai P. B. Jainism in South India and some Jaina Epigraphs (1957) P. 3

29. ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము 3. (1939) పే. 546. చెజర్లలోని కపోతేశ్వరస్వామి దేవాలయస్థలపురాణములో ఇది గాథను సూచించుచున్నవి. Sastri T.V.G. A Bhumija Temple from a chaityagrha అను వ్యాసము Itihas, Vol III No 1 చూడుడు. దీనినిబట్టి ఈ కపోతేశ్వరాలయము మొదట జినాలయమై యుండునేమో?

30. Desai P. B. I bid P.

31. ఆంధ్రవిజ్ఞాన సర్వస్వము 1034 పే. 29.

32. భద్రబాహుడు నమస్కార నిర్యుక్తిని ఆదేశించిన ప్రకారము ఇది ఇతడు రచించిన పంచపరమేష్ఠి మంత్రము.

"ణమో అరహంతాణం
ణమో సిద్ధాణం
ణమో ఆయరియాణం
ణమో ఉవజ్ఝాయాణం
ణమోలోఏ సవ్వసాహూణం"

33. Shah U. P. I bid P. 80

34. భారతి. మార్చి 73 పే 46.

35. Journal of Andhra Historical Research Society Vol XVI. P. 42.

36. స్కందగిరి పర్వతశ్రేష్ఠిన: అను శాసనము నాగార్జునకొండలో దొరికెను.

37. జగ్గయ్యపేటలో దొరికిన శాసనమునుబట్టి.

అమృతస్య పుత్రాః

శ్రీ హాజూరి

నేను అస్పృశ్యుడను కాను
నా ధర్మంలో అస్పృశ్యత లేదు.
వైదిక ప్రపంచంలో విశ్వమానవుడే ఉన్నాడు
వాని బుద్ధి వసుధైక కుటుంబమన్నాడు.

జ్ఞానికి వ్యత్యాసాలు లేవు
పండితాః సమదర్శిన యని
అంటూంది మా భగవద్గీత
అదే నా జాతిమాట

భరతుడెవరు ? శబరి యెవరు?
వ్యాసుడెవరు? వాల్మీకి యెవరు?
అరుంధతి యెవరి భార్య?
రాముడెవరు? కృష్ణుడెవరు?
గుహుడెవరు? శంభూకుడెవరు?
వీరంతా జన్మలో శూద్రులే కదా?
కర్మతో ద్విజులైన వారే కదా!

ఎక్కడుందిందులో కులాల సమరం
మాపించాలిలా అభివృద్ధి నిరోధం

నా చరిత్ర నిత్య శీలమైనది
నా జాతి ప్రగతి కీలకమైనది
నా ధర్మాన్ని తెలియని వారు
యేమేమో వాగుతున్నారు.

వేద మేళవి అభంగాలు
నారాయణ గురువు ప్రవచనాలు
కనకదాసు గీతాలు
తిరుప్పాణాళ్వారు పిలుపులు
ఏ జాతి ఆదర్శమైనాయి?
ఏ జాతి కారణమైనాయి?

వీరంతా నిమ్న జాతీయులే కదా?
వీరంతా వైదిక పథము వారే కదా!
ఇందులో అసమానత్వమెక్కడున్నది
ఇక్కడంతా సమతత్వం విలసిస్తున్నది.

తెలియని మతాంతరులేదో అంటున్నారు.
అజ్ఞానులైన వారంతా వింటున్నారు.

* * *

"అమృతి దాం జాతిః" అన్న దారి మాది
"ఆత్మవత్ సర్వభూతాని" అన్న నీతి మాది.
"కృణ్వంతో విశ్వమార్యం" అన్న సామ్యవాదము
"పరోపకారార్థ మిదం శరీర" మన్న ధీరణం.

అఖండ మండలాకారుండైన
చరాచరాల నరతమ వ్యాపకుండైన
పరమాత్మ మానవతను దాలిచే
మహత్తు సాధించిన జాతి నాది.

* * *

విప్లవ ప్రసంగాలాడిన రామకృష్ణుడు.
దళితుల సముద్ధరింప మన్న వివేకానందుడు
అందరికీ వైదిక ధర్మం చెప్పిన దయానందుడు
అంటరానితనాన్ని ఒడిసేసిన గాంధీమహాత్ముడు.

"ధారయతీతి ప్రజాః ధర్మః" అన్నారు వారు
అందరు ఒక చోటికి రావటమే ప్రధానమన్నారు వారు.
నా చరిత్రంతా నిమ్న జాతి యుద్ధరణమే.
పతితుడైనా క్రమాభివృద్ధితో ధార్మికుడే.

జన్మించినావే బ్రాహ్మణుడు కాలేడు
కర్మతో యెవ్వడైనా ద్విజుడౌతాడు.
నా ధర్మంలో మనువు వ్రాసినాడు
పరమపద సోపానం వేసాడు.
చరిత్ర చూడక మన్ను ప్రక్క దారి పట్టిస్తావెందుకు?
ప్రలోభాన దారి తప్పింపజేస్తావెందుకు?

* * *

అపుడే . . . . ?
అంటరానితనం లేదంటావా?

నీ చుట్టూ ఉన్నదాన్ని గాలించావా ?
కాదనలేను దానికి చరిత్ర ఉంది
కాదనలేను దానికి ఓ విత్తు ఉంది
అంటరాని వారెవరో తెలుసుకోవాలి
అంటరానితనమేదో విమర్శించుకోవాలి.

*   *   *

బ్రాహ్మణుడనని చండాల జీవితం గడిపేవాడు
హైందవుడనని హిందూ మతం లేనివాడు
వైదికుడనని త్రాగుబోతై తిరుగువాడు
జూదమాడువాడు— వ్యభిచారం చేయువాడు
పుట్టగానే కులం పుచ్చుకున్నవాడు
పరంపర్యతకు దీపమున్నవాడు
నన్ను తాకకు అన్న వివేక హీనుడు
విశాల ధర్మాన్ని వంటింట్లో దాచినవాడు
తన కోసం గుళ్ళు కట్టి మందిని రానివ్వనివాడు
మతం మారిన వాని చూచి బాధ లేనివాడు
దేశానికి ద్రోహం తలపెట్టినవాడు
విదేశాలకి దాసోహం అన్నవాడు
దొంగ వ్యాపారం చేస్తున్నవాడు.

ద్రోహానికి సమయం చూస్తున్నవాడు
ఆర్యదృష్టి లేనివాడు
హైందవ నిష్ఠ లేనివాడు
స్వాభిమానం లేనివాడు
శాస్త్రజ్ఞానం రానివాడు
మొద్దుబారిన మతంవాడు
బుద్ధి లేని తరంవాడు
వీరంతా అంటరాని వారు
వీరే అస్పృశ్యులౌతారు.

ఇలా అంటుకొంది నా హైందవం
ఆత్మోన్నతికి అది బాంధవం

*   *   *

వేద మార్గంలోనే భిన్న తత్వాలు
భిన్నత్వంలో ఉన్నాయి ఏకత్వ మార్గాలు
మతాచార్యులు చేసిన ప్రసంగాలు
నా జాతిలోని పరస్పర పూరకాలు

ద్వాదశ శతాబ్దాల బానిసను నేను
దారి తప్పిన మార్గాలనేకం ధరించినాను
ఈ సుదీర్ఘ కాలంలో చిత్త విచారాలు
మతాచారాలు వచ్చి చేరినందులో
అంటరానితనంగా చోటు చేసుకున్నాయి సందులో

ఈ మూఢాచారాలు కాల ప్రభావ జనితాలు
ఈ ప్రభావాల్లో మొలిచిన పోరాటాలు
స్వార్థాల మేఘాల్లో ఇన్ని దినాలు ప్రతిఫలించి
ఆ చామరుల పలకల్లో శాశ్వతంగా నిలిచిపోయి

నిజజ్ఞానం నా వాళ్ళకి కలిగిననాడు
కనిపించకుండా పోతుంది చూడు.

ఏ విజ్ఞానం సాధించిననాడు
నా వైదిక లోకం శోధించిననాడు
నా ధర్మమేమిటో నాకు తెలిసిన రోజు
నన్ను తాకమన్నవాడు పట్టి బాజా.
మార్పుకోసం మతం మార్చుకోను
ప్రగతికోసం జడవాదం పూనుకోను
హైందవేతరుడికి నా హక్కు చెందరాదు
అన్య భావం లేనివాడు హరిజనుడు కాడు.
నేను ఆత్మాభిమానం గల అమృతస్య పుత్రుడను
నేను సంపూర్ణ హైందవుడను
నేను ప్రపంచ శాంతికి బంధువుడను.

స్వర్గీయ కోకా సుబ్బారావు: రాజ్యాంగ సంస్కరణలు

శ్రీ కాకుమాను తారానాథ్

"The people of the American States, holding the sovereignity in their own hands, have no occasion to exact any pledges from any one for a due observation of individual rights; but the aggressive tendency of power is such that they have deemed it of no small importance, that in framing the instruments under which their governments are to be administered by their agents, they should repeat and reenact this guarantee, and thereby adopt it as a principle of constitutional protection."

Judge Cooley in his "Constitutional Limitations" quoted by Justice Das in Goplan's case.

శ్రీ కోకా సుబ్బారావు మరణంతో భారత రాజ్యాంగ చరిత్రలో ఒక శకం ముగిసిందనవచ్చు. తాను ప్రారంభించిన, తాను ప్రతీకంగా నిలిచిన ధోరణిలో ఒక మార్పును చూశాడు, ఆత్యాయిక పరిస్థితిని చూశాడు, కొన్నిటిపట్ల వ్యథచెందాడు, తన భావాలు వెల్లడించాడు, వెళ్లిపోయాడు.

మనం ఆయన అభిప్రాయాలతో ఏంతమాత్రం ఏకీభవించకపోవచ్చు. కాని రాజ్యాంగంలో తీవ్రమైన మార్పులు వచ్చిన ఈ తరుణంలో ఆ అభిప్రాయాలను గురించి తెలుసుకోవటం మన కర్తవ్యం.

నిజానికి సుబ్బారావు ఒక ధోరణికి, ఒక అభిప్రాయానికి ప్రతినిధి మాత్రమే. 'కారవాన్' 1973 నవంబరు సంచికలో ఒక వ్యాసం వ్రాస్తూ ఇదే భావాన్ని వెలిబుచ్చినట్లు చెప్పాడు. అప్రతిరాధిపతులు,తాను న్యాయమూర్తిగా తీర్పుచెప్పిన ముఖ్యమైన కేసును గురించి వ్రాయమన్నారని, కాని ఒక పెండింగ్‌గా తానిచ్చిన తీర్పు తన సొంతతీర్పు కాదని, అది అందరిదని, కాబట్టి తన తీర్పును గురించికాక, ఒక తీర్పును గురించి వ్రాస్తానని వ్రాశాడు. అదే గోలక్‌నాథ్ వివాదము.

దీనికిముందు మనం కొన్ని విషయాలు తెలుసుకోవటం అవ

సం. 1946 డిసెంబరు 9న రాజ్యాంగసభ ఏర్పడితే, 1947 భారత స్వాతంత్ర్య చట్టం ప్రకారం రాజ్యాంగ నిర్మాణ బాధ్యత ఈ రాజ్యాంగ సభకు అప్పగించబడింది. 1947 జనవరి 22న ఈ రాజ్యాంగ నిర్మాణసభ ఒక తీర్మానంద్వారా—ఈ దేశంలో రాజ్యానికి గాని, ప్రభుత్వానికిగాని అధికారాలు—ప్రజలనుంచేవస్తాయని ప్రకటించింది. 1948 డిసెంబరు10న ఐక్యరాజ్యసమితి జనరల్ ఎసెంబ్లీ మానవ హక్కులను గురించి ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇలా తయారైన రాజ్యాంగాన్ని మనకు మనమే 1949 నవంబరు 26న ఇచ్చుకున్నాం.

ప్రపంచంలోని లిఖితరాజ్యాంగాల్లో అమెరికన్‌రాజ్యాంగం చాలా ప్రాచీనమయింది. దానికొక ప్రాధాన్యత ఉంది. అప్పుడే బ్రిటిష్ పాలనుండి బయటపడ్డవారు, ప్రజాప్రతినిధులతో కూడిన సభలు కూడా ఏకపక్షంగా అధికారాన్ని విస్తరింపచేసుకుని ప్రజల హక్కులమీద దండయాత్ర చేసేవి లక్ష్యంచేసుకున్నారు. కాబట్టి ప్రజలకు పరిపాలనా యంత్రాంగం (ఎగ్జిక్యూటివ్) నుంచే కాకుండా, శాసన సభా యంత్రాంగం (లెజిస్లేటివ్) నుంచి కూడా రక్షణ ఉండాలని భావించారు, ఆ విధంగా రాజ్యాంగ నిర్మాణం జరిగింది.

ప్రాథమిక హక్కులనేవి ఈ ధోరణికి ప్రతీకాలు మాత్రమే. నిజానికి మన రాజ్యాంగ నిర్మాణకాలంనాటికి దేశంలో ఏ విదేశీ ప్రభుత్వములేదు. దానికి ప్రభుత్వము ఉంది, ఉన్నదంతా భారతీయులే. మరి దేనితో రక్షణపొందవలసివచ్చింది,ఎవరిహక్కులవిషయమై హామీలు రావాలి? కేవలం ప్రజల సదభిప్రాయాలమీద, పరిపాలకులు తమకు తాము స్వయంగా ఏర్పరచుకునే పరిమితులమీద రాజ్యాంగ నిర్మాతలకు నమ్మకం లేకపోయింది. కాబట్టే ఏవి ఏమైనా కొన్ని హక్కులను ప్రాథమిక హక్కులని నామకరణంచేసి వాటిని క్రోడీకరించారు.

ఇంకొక విషయం మనదొక మధ్యేమార్గము. అప్పటికే అనేక

లిఖిత రాజ్యాంగాలుండటంచేత వారి అనుభవాలను గ్రహించాం, వాటి విశేషాలను సంగ్రహించాం. బ్రిటన్‌లోవలె కేవలం పార్లమెంటుదే సర్వాధికారం అనలేదు, అమెరికాలోవలె సుప్రీంకోర్టు సర్వాధికారాన్ని అంగీకరించలేదు. మధ్యేమార్గ మవలంబించి ఎవరి పరిధులను వారి వారి కేర్పరచటం జరిగింది. అంతా, సర్వులూ—పార్లమెంటు, శాసన సభలు, న్యాయస్థానాలు, చివరికి రాష్ట్రపతికూడా—రాజ్యాంగానికి లోబడి ఉండాలని నిర్ణయించటం జరిగింది. కాబట్టే ప్రధాన న్యాయమూర్తి హిదయతుల్లా 1971లో ప్రివీపర్సుల కేసులో ఈ విధంగా అనగలిగాడు: "న్యాయస్థానాలు తన చర్యలను ఎంతమాత్రం పరిశీలించటానికి వీలులేదని రాష్ట్రపతికూడా అనగూడదు. తనకు వచ్చి నప్పుడల్లా సుబేదారీలను ఇవ్వటానికి వీలయిన, ఘనత వహించిన మొగలు ప్రభువుల అధికారాలుగాని, బ్రిటిష్ ప్రభువుల సార్వభౌమాధికారాలుగాని ఆయనకు సంక్రమించలేదు." ఇవి మనకు కఠినంగా ధ్వనించవచ్చు, కాని వాస్తవమది.

రాజ్యాంగంలోని మూడవ భాగంలో ఈ ప్రాథమిక హక్కులు వివరింపబడ్డాయి. 13 వ అనుచ్ఛేదం (ఆర్టికల్) ప్రకారం, ప్రభుత్వం ఏ చట్టాన్ని చేసినా అది ప్రాథమికహక్కులకు భంగకరంగా ఉండగూడదు. అలా ఉంటే, భంగకరంగా ఉన్నంతవరకు అది చట్టం కాదు. అలాగే ఇరవయ్యవభాగం రాజ్యాంగ సవరణకు సంబంధించింది, అందులో ఒకేఒక అనుచ్ఛేదముంది 368. ఏపద్ధతి ప్రకారం రాజ్యాంగం సవరింపబడవలసిందీ ఇందులో వివరింపబడింది.

గోలక్‌నాథ్ వ్యవహారంలో కోర్టుముందుకొచ్చినప్రశ్న ఇది: 368 అనుచ్ఛేదం ప్రకారం జరిగిన రాజ్యాంగ సవరణకూడా "లా"యే కాబట్టి, అది ప్రాథమికహక్కులకు వ్యతిరేకంగాఉంటె, 13 వ అనుచ్ఛేదం ప్రకారం చెల్లుతుందా చెల్లదా అని.

అయితే ఈప్రశ్న మొదటిసారి గోలక్‌నాథ్‌లోనే రాలేదు. రాజ్యాంగము మొదటిసారిగా 1951 జూన్‌లో సవరింపబడటంతోనే, శంకరప్రసాద్ వివాదంలో సుప్రీంకోర్టు ముందుకొచ్చింది. ఈ సవరణద్వారా 31 ఎ, 31 బి అనుచ్ఛేదాలు, 9 వ షెడ్యూలు చేర్చబడ్డాయి. ఈ 9 వ షెడ్యూలులో 13 భూసంస్కరణ చట్టాలు చేర్చబడ్డాయి. ఈ వివాదంలో అయిదుగురు న్యాయమూర్తులు — కనియా, పతంజలిశాస్త్రి, ముఖర్జియా, దాస్, చంద్రశేఖర అయ్యర్‌లు — ఇరవై భాగంలోగల అధికారం సార్వభౌమాధికారమనీ, కాబట్టి 13 వ అనుచ్ఛేదానికి లోబడి ఉండవలసిన పనిలేదనీ నిర్ణయించారు.

తిరిగి ఇలాంటి వివాదమే 1965 లో సజ్జన్‌సింగు వ్యవహారంలో సుప్రీంకోర్టు ముందుకొచ్చింది. 1964 జూన్‌లో వచ్చిన 17 వ సంస్కరణ ఫలితంగా ఈ వివాద మొచ్చింది. 9 వ షెడ్యూలులోని భూసంస్కరణల చట్టాలసంఖ్య 64 కు పెరిగింది. 31 ఎ కూడా సంస్కరింపబడింది. కాని ఇప్పుడు అభిప్రాయాలు పూర్తిగా భేదించాయి. 3 : 2 అయింది. గజేంద్రగడ్కర్, రఘుబీర్ దయాళ్, వాంచూలు ఒక అభిప్రాయాన్ని వెల్లడిస్తే, ముధోల్కర్, హిదయతుల్లాలు, వేరువేరు తీర్పులలో తమ అసమ్మతిని వ్యక్తం చేశారు. ప్రాథమికహక్కులు నిజంగా ప్రాథమికమైన హక్కులు కావని చెప్పటానికి వారంగీకరించలేదు.

కాబట్టే గోలక్‌నాథ్ వివాదంలో, పైనచెప్పిన సజ్జన్‌సింగ్‌లోని మెజారిటీ మైనారిటీ తీర్పుల సమస్యను పరిష్కరించటమే ముఖ్యోద్దేశ్య మని శ్రీ సుబ్బారావన్నారు. సుబ్బారావు, షా, సిక్రీ, షెలాట్, వైద్యలింగాలు ఒక తీర్పునిస్తే, వారితో ఏకీభవిస్తూ హిదయతుల్లా వేరేతీర్పునిచ్చాడు. వాంచూ, భార్గవా, మిత్తర్‌లు ఒక తీర్పు, బచావత్ ఒకతీర్పు, రామస్వామి ఒకతీర్పు ఇచ్చారు — అయితే ఈ ఐదుగురి అభిప్రాయాలు ఒకవిధంగా ఉన్నాయి.

సుబ్బారావుతీర్పు ఈవిధంగాఉంది: పార్లమెంటుకు రాజ్యాంగాన్ని సవరించే అధికారముంది. కాని అది 368 వ అనుచ్ఛేదంలో లేదు. ఆ అధికారం 245, 246, 248 లలో ఉంది. 368లో ఉంది కేవలం అనుసరించవలసిన పద్ధతి మాత్రమే. ఈ సవరణలు కూడా 13 వ అనుచ్ఛేదంలో చెప్పినట్లు 'లా' యే అవుతుంది. కాబట్టి ఇలాంటి సవరణకూడా ప్రాథమిక హక్కులకు భంగకరంగా ఉండగూడదు. ప్రాథమికహక్కుల సవరణ రాజ్యాంగసవరణాధికార పరిధిలో లేదు. అయితే ఇంతవరకు జరిగిన 1, 4, 17 వ సవరణలు రాజ్యాంగబద్ధాలే. ఇక ముందునుంచి అలా జరగకూడదు. పార్లమెంటుకు ప్రాథమిక హక్కులను సవరించే అధికారమెంతమాత్రమూ లేదు. దీనికిగాను అమెరికను న్యాయశాస్త్రంనుంచి 'డాక్ట్రిన్ ఆఫ్ ప్రాస్పెక్టివ్ ఓవరు రూలింగ్' సిద్ధాంతాన్ని ఆశ్రయించారు. హిదయతుల్లా ప్రాథమిక హక్కులను సవరించాలంటే రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పరచాలని, నాలారోజులు రాజ్యాంగసవరణలను కాదనలేము కాబట్టి గతంలోని సవరణలు రాజ్యాంగబద్ధాలే. ఇకముందు పార్లమెంటుకు ప్రాథమిక హక్కులను సవరించే అధికారం లేదన్నారు. వెంటనే నవంబరు 1971 లో 24 వ సవరణద్వారా 13, 368 వ అనుచ్ఛేదాలు సవరింపబడ్డాయి.

తిరిగి 1973 లో కేశవానందభారతి వివాదంలో ఈ సమస్యలు తలెత్తాయి. దీనిలో పై 24 మరియు 25, 29 వ సవరణలు న్యాయస్థానం ముందుకొచ్చాయి. ఈ వివాదం భారతరాజ్యాంగ చరిత్రలోనే చిరస్మరణీయమైనది. ఆరు నెలలపాటు 1972 నవంబరు నుంచి 1973 ఏప్రిల్‌దాకా వాదనలుసాగి, 1973 ఏప్రిల్

24వ తీర్పునిచ్చింది. పదమూడుగురు న్యాయమూర్తులు దీనిపై పది తీర్పులు ఇచ్చారు.

ఇంకో విషయాన్నికూడా ఇక్కడ మనం గుర్తుంచుకోవాలి. గోలక్‌నాథ్ వివాదంలో కోర్టుముందు కొచ్చిన సమస్య చాలాపరిమిత పరిధిలోనిది. అది 13 (2), 368 అనుచ్ఛేదాలకు సంబంధించినదే. పార్లమెంటుకు రాజ్యాంగ స్వరూపాన్నే మార్చే హక్కులేదని, ప్రాథమిక హక్కులనుమార్చే హక్కేలేదని వాదనసాగిస్తే, ఈ వాదనలో తగినంత బలముందని, కాని ఇప్పుడు ఆ ప్రశ్న వారిముందులేదని, ఒకవేళ పార్లమెంటుగనుక మూడవభాగంలో కాకుండా మిగతా భాగాలలోఉన్న రాజ్యాంగ మౌలికస్వరూపాన్ని మార్చ ప్రయత్నిస్తే అప్పుడు చూడవచ్చు అని అన్నారు సుబ్బారావు.

కాబట్టి కేశవానందభారతిలో, రాజ్యాంగంలోని మిగతా అనుచ్ఛేదాలను, అవిమౌలికమైనవయితే, మార్చవచ్చునా లేదా అన్న ప్రశ్న సుప్రీంకోర్టు ముందుకొచ్చింది. గోలక్‌నాథ్‌లో కేవలం ప్రాథమిక హక్కుల సవరణ సమస్య అయితే, ఇప్పుడు ఏ సవరణ అయినాసరే, అదిగనుక మౌలిక స్వరూపాన్ని మార్చేదయితే—అన్న రూపాన్ని దాల్చింది.

ఆరుగురు న్యాయమూర్తులు, సిక్రీ, షెలాట్, హెగ్డే, గ్రోవర్, జగన్మోహనరెడ్డి, ముఖర్జియాలు ఈవిధంగానిర్ణయించారు: పార్లమెంటుయొక్క రాజ్యాంగ సవరణాధికారము పరిమితమైనది. రాజ్యాంగమౌలిక స్వరూపాన్నే మార్చేటంత అధికారం పార్లమెంటుకు లేదు. 368వ అనుచ్ఛేదము ఈ మౌలిక స్వరూపాన్ని (బేసిక్ స్ట్రక్చర్)ను మార్చే అధికారమివ్వదు. కొత్తగా చేర్చబడిన 31సి అనుచ్ఛేదం సరియైన చట్టముకాదు. గోలక్‌నాథ్ తీర్పు సరియైనది కాదు.

ఏడవ న్యాయమూర్తి ఖన్నాకూడా, వీరితో ముఖ్యమైన నిర్ణయం, పార్లమెంటుకు అధికారంలేదు అన్నవిషయంలో ఏకీభవించాడు. 31సి అనుచ్ఛేదంలో ఎక్కువభాగం సరియైనదే, ఎందుకన్నటే అది మౌలిక స్వరూపాన్ని మార్చదు కాబట్టి. కోర్టుల అధికారం చెల్లదన్నభాగం చెల్లదు.

ఈవిధంగా ఏడుగురు న్యాయమూర్తులు పార్లమెంటుకు పరిమితమైన అధికారాలనే ఇచ్చారు. మౌలికస్వరూప సిద్ధాంతాన్ని బలపరిచారు.

మిగతా ఆరుగురు న్యాయమూర్తులు రే, పాలేకర్, మాథ్యూ, బేగ్, ద్వివేది, చంద్రచూడ్‌లు పార్లమెంటు అధికారానికి పరిమితి లేదన్నారు.

ఇది ఈనాటి న్యాయము, చట్టము. దీనిని గురించి వచ్చే మార్పులు, చేర్పులపట్ల సుప్రీంకోర్టు ఏమంటుందో వేచి చూడవలసిన విషయము.

ఈవిధంగా 1965లో హిదయతుల్లా, ముధోల్కర్‌ల తీర్పులతో ప్రారంభమైన ఒక ధోరణి, 1967లో సుబ్బారావు చేతులలో అధిక సంఖ్యాకుల తీర్పుగా మారి, 1973లో రాజ్యాంగానికొక మౌలిక స్వరూపముంది, దాని నెవ్వరూ మార్చలేరు అనేటంత వరకొచ్చింది.

ఈ వ్యాసం ఆశయము శ్రీ సుబ్బారావు ధోరణిని వివరించటం కాబట్టి ఇంకా కొంచెం ముందుకుపోయి ఈ ధోరణి వెనుకగల ఆలోచనను పరిశీలిద్దాం.

ఈ రాజ్యాంగ యుద్ధాలకు కారణమైన 368 అనుచ్ఛేద మేమిటి? దాని ప్రకారం 2/3వ వంతు మెజారిటీతో రాజ్యాంగాన్ని సవరించవచ్చు. కాని కొన్ని అనుచ్ఛేదాలను గాని, భాగాలనుగాని సవరించవలసివస్తే, ఉదాహరణకు 54, 55, 73, అయిదు ఆరు భాగాలు, ఏడవ షెడ్యూలులోని జాబితాలు-దేశంలోని రాష్ట్రాలలో సగం రాష్ట్రాలు కూడా ఆ సవరణలను ఆమోదించాలి.

ఈ అనుచ్ఛేదంలో మూడవ భాగమైన ప్రాథమికహక్కులు ఉదహరించబడలేదు.

1965లో హిదయతుల్లా, ప్రాథమిక హక్కులంటూ ఒక భాగాన్ని ప్రత్యేకించినప్పుడు అవి కేవలం 2/3వ వంతు మెజారిటీ దయాదాక్షిణ్యాలమీద ఆధారపడేవంటే నమ్మటం కష్టమంటాడు. అదే సజ్జన్‌సింగ్ తీర్పులో, ముధోల్కర్, 368వ అనుచ్ఛేదం కేవలం ఏ పద్ధతిద్వారా రాజ్యాంగం సవరించబడాలో సూచిస్తుంది కాని వేరు కాదనీ, పైగా సవరణపేరుతో రాజ్యాంగస్వరూపాన్నే మార్చివేయటం, తిరిగి వ్రాసినంతపని చేయటం సరికాదనీ, అంటాడు. ఉదాహరణకు 'సావరిన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్' అని ఉన్నంతకాలం, వాటి అర్థాలను తీసివేసేటట్లు సవరణలు చేయవచ్చా అని ప్రశ్నించాడు.

1967లో హిదయతుల్లా గోలక్‌నాథ్ కేసులో దీనిని ఇంకా విశదీకరించాడు. 12వ అనుచ్ఛేదంలో "స్టేట్" అంటే ప్రభుత్వము (కేంద్ర రాష్ట్ర) పార్లమెంటు, రాష్ట్రాలలోని శాసనసభలుఅని నిర్వచించి, 13లో ఆ 'స్టేట్' ప్రాథమికహక్కులకు భంగకరంగా ఏ చట్టమూ చేయకూడదన్నారంటే, ప్రాథమికహక్కులు 'స్టేట్' తీసివేయటానికి వీలులేదన్నాడు. 368వ అనుచ్ఛేదం ప్రకారం పార్లమెంటుకు విస్తృతాధికారాలున్నాయని సిరయుసే [illegible]

చేయవచ్చునే వాదము 'భయోత్పాత జనితవాదము' అనీ, అంతవరకు కొన్నే దానికి విరుగుడు న్యాయస్థానాల్లో లేదనీ, పార్లమెంటు సభ్యుల నెన్నుకునే ప్రజలలో ఉందనీ, వాంఛూ ఈ గోలక్‌నాథ్ కేసు లోనే అన్నాడు.

బహుశా దానిని మనస్సులో పెట్టుకునే కాబోలు, హిదయతుల్లా ఇవి భయోత్పాద జనితవాదాలు కావని, ఉన్న ప్రశ్నల్లో 368 అనుచ్ఛేదాన్ని గురించేనన్నాడు. ఉదాహరణకు తన 2/3వ వంతు మెజారిటీ పోకముందే, ఏ పార్టీ అయినా 368 అనుచ్ఛేదాన్నే స్వల్పమెజారిటీతో సవరణలు చేయ అవకాశంగా మార్చకూడదా అంటాడు. 'స్టేట్' (రాజ్యం), 'గవర్నమెంటు' (ప్రభుత్వము) విభిన్న వ్యవస్థలనీ, రెండిటికీ భేదముందనీ, 'కాన్‌స్టిట్యూషనల్ లా' (రాజ్యాంగ న్యాయశాస్త్రము) అనేది రాజ్యము తనంతట తాను తన మీద విధించుకునే ఆంక్ష అనీ, ఇది తన మంచికోసమే విధించుకుంటుందనీ, దానిని కాదనగూడదంటాడు. మన రాజ్యాంగంలో, ఈ రాజ్యాంగ సంబంధమైన చట్టాలకు సామాన్య చట్టాలకూ దాదాపుగా భేదంలేదని అంటాడు. ఈ నిబంధనే లేకపోతే "లెజిస్లేటివ్ డిక్టేటర్ షిప్" (శాసనసభా నియంతృత్వము)కు ఆస్కారమి టంటాడు.

"Parliament today is not the constituent body as the constituent Assembly was, but is a constitued body which unst bear true allegiance to tho constitution as by law established" అంటాడు.

ఇదే ధోరణి ఇంకా విస్తృతంగా 1973 కేశవానందభారతిలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిక్రీ తీర్పులో కనపడుతుంది. ఆయన ఒక చక్కని ఉదాహరణ ఇచ్చాడు. 368వ అనుచ్ఛేదంలో, ఏ ఏ మార్పులకు 2/3 వ వంతు మెజారిటీ కావాలి, ఏ ఏ మార్పులకు రాష్ట్రాలలో సగం రాష్ట్రాలు సమ్మతించాలి వగైరా వివరింపబడింది. అందులో 54, 55 అనుచ్ఛేదాలున్నాయి. ఈ రెండూ కేవలం రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించినవి, సగం రాష్ట్రాల అనుమతి కావలసినవి. కాని ఇందులో 52 ఉదహరింపబడలేదు. 52 అనుచ్ఛేదం ప్రకారమే ఈదేశానికొక రాష్ట్రపతి అంటూ ఉంటున్నది. కాబట్టి కేవలం 2/3వ వంతు మెజారిటీ, ఈదేశానికి రాష్ట్రపతివద్దు ఫలానారాజు కావాలి, లేదా ఫలానా వంశస్థులే పరిపాలించాలి అంటే సరియైనదేనా ? సరియైనదే అవాలి. ఎందుకంటే. ఈ మార్పుకు సగం రాష్ట్రాల నిర్ణయాలు అవసరంలేదు, దేని మార్పుకైనా పార్లమెంటుకు విస్తృతాధికారాలున్నాయి. అలాగే 368 లో, 368 ఉదహరింపబడలేదు. హిదయతుల్లా చెప్పినట్లు, 2/3 వ వంతు కూర్చుని ఇకమీదట రాజ్యాంగసవరణలకు 2/3 వ వంతు అవసరంలేదు, సామాన్య మెజారిటీచాలు అంటే సరిపోతుందా? అలాగే 1 వ అనుచ్ఛేదం – ఇండియా అనగా భారతదేశం రాష్ట్రాల సముదాయమంటుంది, అలాకాకుండా, 368 లో 1 వ అనుచ్ఛేదం ఉదహరింపబడలేదు కాబట్టి, రాష్ట్రాలను ఏకాఎకి రద్దుచేయవచ్చా ?

పార్లమెంటుకు విస్తృతాధికారాలు లేవు అనుకుంటేతప్ప, ఈ విపర్యయాలకు ఆస్కారం లేకుండాపోదు, మౌలిక స్వరూపం ఒకటి ఉంది అని అనుకోకపోతే లాభంలేదు. ఎప్పుడుఏది జరిగినా జరగవచ్చు, అన్నీ రాజ్యాంగ బద్ధాలే.

కాబట్టే సిక్రీ రాజ్యాంగంలోని ప్రతి అనుచ్ఛేదము సవరింపబడవచ్చు, కాని దాని ఫలితంగా రాజ్యాంగం మౌలికస్వరూపం మారకూడదంటూ, అయిదు విషయాలను మౌలిక స్వరూపాలుగా పేర్కొన్నాడు. అవి ఇవి: రాజ్యాంగంయొక్క సర్వాధిపత్యత, ప్రజాస్వామిక, రిపబ్లికన్ స్వరూపాలతోకూడిన ప్రభుత్వము, రాజ్యాంగం యొక్క మతనిరపేక్షత్వ ధోరణి, పరిపాలనాశాఖ, న్యాయశాఖ, శాసన శాఖలకుగల అధికారాల విభజన, రాజ్యాంగంయొక్క ఫెడరల్ స్వభావం. మిగతా అభిప్రాయాలను వ్యాసవిస్తరణ భీతితో ఇక్కడ ఈయటం లేదు.

ఈవిధంగా రాజ్యాంగం ఏర్పడిన 23 సంవత్సరాలకు, 1973 లో మన రాజ్యాంగ జీవితనౌక ఒక రేవును చేరుకుంది. ఇప్పుడు అరేవునుదాటి ముందుకు పయనించబోతున్నది. ఇక ప్రవాహం ఎటుపోతుందో, దాని ఫలితాలెలా ఉంటాయో వేచి చూడాలి.

కాబట్టే శ్రీ సుబ్బారావు తన 'కారవాన్' పత్రికలో వ్యాసాన్ని ఈవిధంగా ముగించాడు: "Be that as it may, th ramifications of the Concept of 'basic structure' remai to be unfuled ard expanded by the Supreme Cou in future cases. It is hoped that the Supreme Cou will liberally construe the said concept to salvage t freedoms of the people."

* * *

అయితే ఏమిటీ ధోరణులు, ఈ తికమకలెందుకని సామాన్యునికి సందేహం రావచ్చు. సమాజం మార్పుచెందుతున్నది, న్యాయశాస్త్రంకూడా సజీవమైనదిగా ఉండాలంటే అదీ మార్పుచెంద అయితే అసలీ న్యాయశాస్త్రానికి జీవం ఏమిటి ? స్పష్టంగా తె బడేది, రాజ్యంచేత చేయబడేది, సమాజానికి సరిపడేది ఏది అవుతుందో అదే 'లా'. దీనికి చట్టాలు, గతంనుంచీ వస్తున్న ధోరణులు, సమాజంలోఉన్న ఆచారాలు ఆధారాలు. ఈవిధంగా

‘లా’ కు మంచి చెడు, నైతికత అనేవి లేవు. దీనితోఉన్న సుగుణ మల్లా సుస్పష్టత, నిర్దుష్టత. ఇది ఒక సిద్ధాంతం. ఇక రెండవ సిద్ధాంతం: ‘లా’ అంటే కేవలం చట్టాలు, సూత్రాలే కాకుండా తప్పక ఒక నైతిక ఉండితీరాలి. కేవలం సూత్రాలే రాజ్యమేలగూడదు. ఇంకో మూడవసిద్ధాంతముంది. నైతికత అనేది చట్టాలుచేసే వారితో, వారితోఉండాలి. న్యాయమూర్తులవనల్లా చట్టం ఎలా ఉందో దానిని విడమరిచి చెప్పటం, అంతే కాని వాటిని ఎలాఉండాలి అనే గీటురాయిమీద వ్యాఖ్యానించడం కాదు. న్యాయమూర్తుల నైతికతమీద ఆధారపడటమంటే ప్రజాప్రతినిధులు కానివారిమీద ఆధారపడటం. అయితే దీనికొక సమాధానమిచ్చారు: పౌరునికి పౌరునికీమధ్య, పౌరునికీ రాష్ట్రానికీమధ్య,రాష్ట్రాలకు రాష్ట్రాలకూ మధ్య, రాష్ట్రాలకు కేంద్రానికీ మధ్యవచ్చే వివాదాలలో ఒక నిష్పక్షపాతి మధ్యవర్తిగా వ్యవహరించాలి. దీనికిగాను వాళ్ళ శిక్షణరీత్యా, సంప్రదాయాల రీత్యా న్యాయమూర్తులే తగినవారని చెప్పారు. పైగా న్యాయమూర్తులు చలాయించే అధికారం తమకోసంకాదు, ప్రజలతరఫున చలాయిస్తున్నారు.

కాబట్టే సుప్రీంకోర్టు న్యాయమూర్తి కృష్ణయ్యర్ ఒక గ్రంథంలో ఇలా అంటాడు: "ఎంతకాలమయితే "మేము, భారత పౌరులం" తమ తరఫున న్యాయసంబంధమైన అధికారాలు చలాయించటాని న్యాయస్థానాలను నియమించారో, అంతవరకు న్యాయస్థానాలు ప్రజల తరఫున ఆ అధికారాలను చలాయిస్తాయి." అయితే శాసనాలు చేసేవారు చట్టాన్ని నిర్మిస్తే, న్యాయస్థానాలు ఆచట్టం ఎలాఉండే ఉండాలో నిర్ణయిస్తాయి.

1976 జూన్ ఆల్‌ఇండియా రిపోర్టర్ పత్రికలోని ఒక వ్యాసంలో, వ్యాసకర్త అనిరుద్ధ ప్రసాద్‌సింగ్ పై విషయాలన్నిటినీ ప్రస్తావించి, దీని "as it is" "as it ought to be" ల మధ్య సంఘర్షణగా వ్యాఖ్యానించాడు. రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించటం, న్యాయస్థానాలు అటువంటి సిద్ధాంతంమీద చేస్తూ, చట్టాలను అమలు చేయటం మొక్కుబడిగా చేస్తాయనీ – అందువల్ల ఈ తేడాను అంటాడు.

కేశవానంద భారతి వివాదంలో, పార్లమెంటుకు రాజ్యాంగ సంస్కరణలకు అధికారాల నిర్ణయంలో, సుప్రీంకోర్టు రెండు సిద్ధాంతాలను సమన్వయపరచ ప్రయత్నించిందనీ, 368వ అనుచ్ఛేదాన్ని ఉన్నదున్నట్లుగా వ్యాఖ్యానిస్తూ, పార్లమెంటుకు రాజ్యాంగాన్ని సవరించే హక్కుందని నిర్ణయిస్తూ, ఎలాఉండాలి అనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని మౌలిక స్వరూపాన్ని మార్చే హక్కు లేదని నిర్ణయించిందంటాడు వ్యాసకర్త.

భారతదేశం వంటిదానికి ఈ సమన్వయ సిద్ధాంతం చాలా అవసరమనీ, ప్రజాస్వామిక దేశానికి అధికార విభజన, ఒకదానిమీద పరిమితులు కావాలంటాడు. మన దేశంలోని ఈ మధ్యకాలం నాటి రాజ్యాంగసంస్కరణలను గురించి ఈవిధంగా వ్యాఖ్యానిస్తాడు: మనదేశంలో శాసనాలు చేయటం అనేది ‘మొక్కుబడి’ (టోకెనిజమ్) వ్యవహారంగా తయారయింది. ఉదాహరణకు అమెరికన్ రాజ్యాంగం 1787 నుంచి 1967 దాకా కేవలం 25 సార్లే సవరింపబడింది. మనరాజ్యాంగం 1950 నుంచి 75 దాకా 39 సార్లు సవరింపబడింది. 1966 లో మూడుసార్లు సవరింపబడింది. 1975 లో– 4 రాజ్యాంగ సవరణలు, 29 ఆర్డినెన్సులు, 52 కేంద్రప్రభుత్వ చట్టాలు వచ్చాయి. ఇందులో 222వ అనుచ్ఛేదము, హైకోర్టు న్యాయమూర్తులను ఒక చోటునుంచి వేరొక చోటుకు బదిలీచేస్తే కొంతపరిహారమివ్వాలనేది, 1956 లో 7వ సంస్కరణచట్టంద్వారా పరిహరింపబడి, తిరిగి 1963 లో 15వ సవరణ చట్టంద్వారా ప్రవేశపెట్టబడింది.

స్పష్టంగా చెప్పుకోవాలంటే, నేటి రాజ్యాంగ సవరణల వెనుక గల ధోరణులలో, పార్లమెంటుకు విశేషాధికారాలులేవు. దాని అధికారాలు పరిమితమైనవే అనే అభిప్రాయాల చరిత్ర ఇది.

"—It is in the courts and not in the legislatures that our citizens primarily feel the keen, cutting edge of the law. If they have respect for the work of the Courts, their respect for law will survive the short-comings of every other branch of government, but if they lose their respect for the work of the courts. their respect for law and order will vanish with it to the great detriment of society"

Justice Arthur T. Vanderbilt in

"The challenge of Law Refrom" pages 4—5

నిరీక్షణ

కేఎస్వీ

అలలుగా తెరలు తెరలుగా వెలుతురు పొరలుగా
ప్రతిధ్వనిస్తోంది నీ నవ్వు
శూన్య మందిరంలో
ఈ సుప్త నందనంలో

కోయిళ్ళ కాలం పోయింది
కుసుమాల కాలం పోయింది
గుండెలయపువ్వి మంత్ర స్పర్శతో తెరిచి
గుమ్మని సువాద లతాంతాలు విరియించిన నీ స్మృతిహారం మిగిలింది

నడిచిన కడియాల పులకరించే మేనుతో ఎదురుచూస్తోంది బాట
స్వప్నలోకాల స్వర్ణ ఘంటికల్ని మ్రోయించే నీ కాలి అందెల రవళి కోసం
రావు నువ్వు రావు జన్మపరంపరలు గడచినా
ఎన్ని నిప్పుల్లోంచి ఎన్ని ముక్కల్లో నలిగి
ప్రాకులైనా
నువ్వు రావేరావు

దిక్కు దిక్కునా నా చూపులు బారులు బారులుగా
చుక్క చుక్కలో నా గుండెల శబ్దం మెరుపులు మెరుపులుగా
ప్రతి పొగర కెరటం నా చాచిన బాహువుగా
నీకై నిర్నిద్రంగా
ఎదురు చూస్తూనే ఉంటాను నేను
శిశిరం స్పృశించలేని జీవశక్తినై
మృత్యువు హరించలేని ప్రాణశక్తినై.

చదువని వాడజ్ఞుండగు...

చదువు చదువు చదువు

అదే కల్పతరువు

పసిపాపలకు, బోసినోటి తాతలకు ఏ వయస్సు వారికైనా

చదువుల తల్లి స్వాగతమిస్తుంది, యీ రోజుల్లో

మనిషి వ్యక్తిత్వాన్ని సమాజానికి ఉపయోగించే విధంగా తీర్చిదిద్దేది విద్య.

ప్రాథమిక విద్య నిర్బంధం చేశారు...ఉచితంగా నేర్పుతున్నారు.

మెట్రిక్ పూర్వం, మెట్రిక్ తర్వాత దశలలో వెనుకబడ్డ కులాల విద్యార్థులకు

ఉపకార వేతనాలిస్తారు.

ఉచిత వసతి, భోజన సౌకర్యాలున్నాయి.

కోటి పైగా పాఠ్యపుస్తకాలు ముద్రించి, వాటిని స్టేషనరీ పరికరాలతోపాటు

కంట్రోలు ధరలకు అందిస్తున్నారు.

దేశమంతటా డెబ్బై వేలకు పైగా పుస్తకాల బ్యాంకులు తెరిచారు.

హరిజనులు, గిరిజనులు, తదితర బలహీన వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం

అనేక విద్యా సౌకర్యాలు కల్పించింది.

విద్యా ప్రమాణాలు పడిపోకుండా రాష్ట్రప్రభుత్వం 12 సూత్రాల పథకాన్ని

రూపొందించింది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇరవై సూత్రాల పథకం పుణ్యమా అని

యిప్పుడు పాఠశాలల్లో, కళాశాలల్లో క్రమశిక్షణ వాతావరణం ఏర్పడింది.

విద్య అనే కల్పతరువును ప్రతియింట్లో పెరటి చెట్టుగా నాటుకుందాం.

సమాచార, పౌరసంబంధ శాఖ, హైదరాబాదు.

(6/76/తెలుగు)

వెట్టి వెంకన్న

శ్రీ బులుసు వెంకటేశ్వరులు

శ్రీ రమానాథ విష్ణ్వవతార! ఆర్తి
హరణ! వేంకటరమణ! దయాపయోధి!
తెలియకడుగుదు నిన్నుఁ బ్రశ్నలను కొన్ని
వెట్టి వెంకన్న యన్నుఁ గోపింపకు ప్రభు!

నాకుఁ గల్గినయట్టులు నీకుఁ గూడ
దేహమున్నదా? అది జాతిదేహమా? వి
వాహమైనదా? సంతానభాగ్య మెంత?
వెట్టి వెంకన్న యన్నుఁ గోపింపకు ప్రభు!

ఏది శ్రీ కల్కి రూపము నీది? దేవ!
అందమును చిమ్ము వదనారవిందమేది?
కమల పత్ర విశాలముల్ కన్నులేవి?
వెట్టి వెంకన్న యన్నుఁ గోపింపకు ప్రభు?

నీ ధనంబులు బంగారు నిధులు నీకు
'బిడ్డలము మేము' తినరాద? ప్రీతి లేద?
అమెరికా యందొ రష్యానొ లవి వ్యయంబ?
వెట్టి వెంకన్న యన్నుఁ గోపింపకు ప్రభు!

కనులు గప్పిరి పిచ్చి భక్తప్రవరులు
నామములతోడ నీదు కనవ్య వార
లెవ్వరున్నారు? ఓర్చితివెట్లు దాని?
వెట్టి వెంకన్న యన్నుఁ గోపింపకు ప్రభు!

కరము జ్ఞానం బనెడి దివ్యగంగఁ దెచ్చి
నిత్యభక్తిని జేసి పన్నీరు దానిఁ
గలిపి నీ కభిషేకింతు గంద మలఁది
వెట్టి వెంకన్న యన్నుఁ గోపింపకు ప్రభు!

సరస సుందర ఫాలదేశమున నీకుఁ
జక్కఁగబెట్టెదఁ గస్తూరి చుక్కదేవ!
కనుఁ బెట్టెదవింపుక కజ్జలంబు
వెట్టి వెంకన్న యన్నుఁ గోపింపకు ప్రభు!

స్వామి పగు నీకు పంచి ముష్కుబు చేసి
భక్తితోఁ బద్మావతి భాసముఁగాని
నిన్నుఁగొలిచెద నెట్లు మన్నింతువో కద?
వెట్టి వెంకన్న యన్నుఁ గోపింపకు ప్రభు!

కొనవలయునా ప్రసాదంబు ధనము పెట్టి?
కాంచుటకు నిన్నుఁ గనుల 'టిక్కట్టు' దేవ!?
భక్తి ధనవంతు సన్నిధి వచ్చి పడద?
వెట్టి వెంకన్న యన్నుఁ గోపింపకు ప్రభు!

దొంగలెందరో నీ చుట్టు దోచుకొన్న
దిక్కు మొక్కునులేద? నీ దివ్యధనము
దోచుకొను దొంగ కాడను దొరను కాను
వెట్టి వెంకన్న యన్నుఁ గోపింపకు ప్రభు!

కల్లకపటము లే కాని ఉల్లమిచ్చు
భక్తుఁడొకఁడైన మున్నాఁడె? వానికేల
ఏడుకొండల నెక్క నీవేగి ప్రోవు
వెట్టి వెంకన్న యన్నుఁ గోపింపకు ప్రభు!

తెలుఁగులో అలంకారముల్ కలపు చాల
నిన్నుఁ బ్రభుని జేయంగఁ బన్ని యట్టి
లాడెడిన్ న్యాస సంస్కృతి న్యాసనింద
వెట్టి వెంకన్న యన్నుఁ గోపింపకు ప్రభు!

సాహిత్యంలో సృజన

శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం

రచనా వ్యాసంగం యావత్తూ సాహిత్యం క్రిందే వస్తుంది. కవిత్వం ఒకదాన్నే పూర్వం కళగా చెప్పారు. నేడు కవిత్వంతోపాటు కథ, నవల, నాటకం, "సృజనాత్మక సాహిత్యం" అని పిలవబడుతున్నాయి. అంటే కవిత్వంతోపాటు నవల, కథ, నాటకం—వీటి రచనని కళాసృష్టిగానే భావిస్తున్నా మంటే ఏమిటి భేదం? ఉదాహరణకు నవలలో పాత్ర పోషణ విషయం తీసుకుంటే, బాపిరాజు నవలల్లోలాగా నాయకుడు సుపుర్షుడూపి, అనాసుదాహుడు, అతనికి సంగీతం వచ్చు, కవిత్వం వ్రాస్తాడు, టెన్నిస్ పందెంలో ఎప్పుడూ మొదటి బహుమతి గెలుచుకుంటాడు—అంటూ మొదటి ప్రకరణంలోనే కథానాయకుణ్ణి వర్ణించెయ్యడం కళకాదు. మరో ఉదాహరణ: మొదటి అధ్యాయంలో మార్క్సిస్టుగా ఉన్న యువకుణ్ణి ప్రవేశపెట్టి తెలుగు సినిమా హీరోలాగా అఖండమైన విజయ పరంపరతో అతణ్ణి చివర అధ్యాయంలో కూడా చెక్కు చెదరని మార్క్సిస్టుగానే ఉన్నట్టు చిత్రించడం "సృజన" అనిపించుకోదు. అంటే ఇక్కడ అతను చివరి అధ్యాయంలో మార్క్సిస్టుగా ఉండకూడదని కాదు—ఉండలేడనీ కాదు. మార్క్సిస్టుగా సొంత అనుభవంతో అతనెదుర్కొన్న కష్ట నిష్ఠూరాల్ని, దాన్నుంచి అతని అనుభవంలో వచ్చిన వైశాల్యాన్ని, అనుభూతి వైవిధ్యాన్ని, మార్పుని సహజంగా చిత్రించితేనే తప్ప అంటే మొదటికీ, చివరికీ అతనిలోని పరిణామం, తద్వారా అతనిలోని మార్క్సిజం బలపడటాన్ని నిరూపిస్తే తప్ప అది పాత్ర సృష్టికాదు.

మాటలు కందని సంశ్లిష్టమైన అనుభూతిని మాటలద్వారా అందచేసే ప్రయత్నమే—సాహిత్యంలో సృజన.

కవిత్వంలో సృజన ఒక రసాత్మకమైన వాక్యంలో, ఒక పద బంధంలో, వ్యక్తమవుతుంది. "నా తెలంగాణ కోటిరత్నాల వీణ" అన్న దాశరథి కవి వాక్కు, ఆ సృజనాత్మక శక్తివల్లనే అంత ప్రచారాన్ని పొందగలిగింది. ఈ వాక్యానికి మామూలు అర్థం ఏమీలేదు. తెలంగాణ భూభాగం రత్నాలవీణ ఎలా అవుతుంది? అందులో కోటి రత్నాల వీణ అంటే అన్ని రత్నాలు పొదిగిన వీణ అనా? లేక అంత విలువైన వీణ అనా? ఇలా తర్కిస్తే, అంటే మామూలు మాటల అర్థాలను సమన్వయించుకొని చూస్తే, ఏమీ బోధపడదు.

కాని తెలంగాణా అనగానే ప్రజలని, కోటి రత్నాలు అనగానే కోటి మంది రత్నాలవంటి మనుషులు అనీ, వీణ అనగానే ఆ కోటి మంది స్వేచ్ఛకోసం ఎలుగెత్తి పాడే శ్రుతి అనీ బోధపరుచుకున్నప్పుడు, ఆ వీణయొక్క సంగీతం వినగలిగినప్పుడు, ఆ వాక్యంలోని సృజనాత్మకశక్తి మనకి తెలుస్తుంది. మాటలు కందనిది, కాని మాటల ద్వారానే అందవలసిన ఆ శక్తి ఎటువంటిదో మనం గ్రహించవచ్చు. పూర్వులు 'ధ్వని', 'వ్యంగ్యం' అని పేర్కొన్నది ఈ సృజన శక్తినే. అయితే అలంకారికుల తర్కపు భర్జనలో పడి, దాని అసలు

స్వరూపం మరుగున పడిపోయింది. అంతేకాకుండా, మరొక విశేషం కూడా ఉంది. ఈ సృజనశక్తి రచయితకెంత అవసరమో పాఠకుడికీ అంత అవసరమే. కానీ, రచయితా, పాఠకుడూ ఒకరుకాదు. ఈ ఇద్దరిలోనూ సాహిత్యపరంగా ఉండవలసిన సృజనశక్తి భిన్నమైనది. అది వేరు రూపాలలో ఉంటుంది. అది ఉద్భూతమయ్యే కారణాలూ సందర్భాలూ కూడా వేరు. ఆలంకారికులు, పాఠకుడూ లేక విమర్శకుడూ కలిగి ఉండవలసిన దృష్టితోనే సాహిత్యంలో సృజనను తర్కించి, అభివర్ణించారే తప్ప, వాళ్ళు రచయిత దృక్పథం నించీ, అంటే రచయిత వ్యక్తి వైశిష్ట్యంనించీ ఉద్భూతమైన సృజనశక్తి ఎలా అభివ్యక్తమౌతున్నదో వివరించే ప్రయత్నం చెయ్యలేదు. అటువంటి ప్రయత్నానికి సూచనప్రాయంగా కొన్ని మాటలు చెప్తాను:

"ఆనాటి ప్రపంచానికీ సామరస్యం కుదిరిందాకా కవిచేసే అంతర్బహిర్యుద్ధాలవల్లే కవిత్వమంటాడు చలం". శ్రీశ్రీ కవిత్వానికి యోగ్యతా పత్రం రాస్తూ ఇంకోమాటకూడా అన్నాడు చలం— "కృష్ణశాస్త్రి తన బాధను అందరిలోనూ పలికిస్తే, శ్రీశ్రీ అందరి బాధనూ తనలో పలికిస్తాడు. కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ. ప్రపంచపు బాధ అంతా శ్రీశ్రీ బాధ;" 'కృష్ణపక్షం' ద్వారా కృష్ణశాస్త్రీ, 'మహాప్రస్థానం' ద్వారా శ్రీ శ్రీ ఆయా కవిత్వోద్యమాలకు రథసారథులు అయారంటే, ఆయా కావ్యాలలోని సృజనశక్తే అందుకు కారణం. కృష్ణశాస్త్రికి ముందూ తరవాతా ప్రేమనుగూర్చి, నిర్వేదాన్నిగూర్చి వ్రాసిన వారున్నారు. అలాగే శ్రీశ్రీ అనుయాయులు పేదల్నిగూర్చి, బాధల్నిగూర్చి వ్రాశారు. కాని ఈ ఇద్దరిదే విశిష్టమైన స్థానం కావడానికి కారణమేమిటి? వ్యక్తి ప్రపంచాన్ని, అంటే సమాజాన్ని, సామాజిక వ్యవస్థని ప్రతిఘటించి నిలబడటంలో ఉద్భూతమయ్యేశక్తి సృజనశక్తి. కాల్పనికవాది సమాజాన్ని తిరస్కరించినా, సామ్యవాది సమాజాన్ని విమర్శించి మార్చే ప్రయత్నంచేసినా, సాహిత్యంలో సృజనశక్తి రచయిత వ్యక్తిత్వం ఆలంబనగానే జీవితానుభూతిని ప్రతిబింబిస్తుంది, విమర్శిస్తుంది. క్రొత్తగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తుంది. రచయితలో ఆవ్యక్తిత్వం లేకపోతే సృజనశక్తి లేదు, కవిత్వమూలేదు. సామాజిక చైతన్యంలో మార్పువచ్చినప్పుడు, సాహిత్యంలో అది ప్రతిఫలించేందుకు, ఆ చారిత్రాత్మక తరుణంలో వ్యక్తిగా రచయిత పడుతున్న ఆవేదన, పొందుతున్న అనుభూతి, ఒక సృజనాత్మక రచనగా అభివ్యక్తమైనపుడు సమాజం అతణ్ణే ఒక సాహిత్యోద్యమానికి రథసారథిగా నిలబెడుతుంది, సాహిత్యంలో కాలక్రమంలో క్రొత్తదనం ఎలాగా వస్తుంది. కానీ, ఏ తరుణంలో ఏ ఫలానా రచయిత మెడలో ఆ పూలమాల పడుతుందో చెప్పడం కష్టం. "Many are called but few are chosen" అని ఒక సామాన్యోక్తి, సాహిత్యోద్యమంలో, "Even among the chosen few, only one will be the leader." వ్యక్తి చైతన్యానికీ, సామాజిక చైతన్యానికీగల ఈ సంబంధం గుర్తించినపుడు ఒకసారి ఒక ఉద్యమానికి నాయకత్వం లభించిందని, మరోసారి మరో ఉద్యమానికికూడా నాయకత్వం వహించే ప్రయత్నంచేసే ముసలి పెళ్ళికొడుకులను ఏమనాలి? అది రాజకీయాల్లో సాధ్యమేమోగానీ, సాహిత్య సృజనలోకాదు!

నవలలు చదివి నవలలు వ్రాసేవాళ్ళు, సినిమాలుచూసి కథలు వ్రాసేవాళ్ళూ, కవిత్వాన్ని చదివి కవిత్వం వ్రాసేవాళ్ళూ సాహిత్య స్రష్టలు కాలేరు. అంటే చదవకూడదనికాదు. మొదట్లో రచన అనేది అలాగే ప్రారంభం అవుతుంది. షేక్స్‌పియర్‌కూడా పాత నాటకాలను అనుకరించాడు. ఆర్. ఎల్. స్టీవెన్సన్ ఇంగ్లండులో వచన శైలికి పేరు పడ్డ రచయిత. 'To pay the sedulous ape'', అంటూ తన రచన అనుకరణతో ఎలా ప్రారంభమైందీ చెబుతాడు. కీట్స్ తన కవితా సాధనలో మిల్టన్, షేక్స్‌పియర్ కవుల ప్రభావం నించి బయటపడి, కవిగా తనదైన ఓ రీతిని సాధించుకోడానికి ఎంత ప్రయత్నం చేశాడో అతని లేఖల ద్వారా మనకు తెలుస్తుంది. ఒక కవిగానీ, రచయితగానీ, పూర్వ రచయితల ప్రభావంనుంచీ, ప్రతిభావంతులైన సమకాలికుల ఛాయలనుంచీ, తప్పుకొని తనదైన వ్యక్తిత్వపు ముద్రను — భాషమీదా, ప్రక్రియమీదా, శిల్పం మీదా వేయగలిగితే తప్ప అతని రచనలోని సృజనశక్తి నిరూపణ కాదు. ఇక్కడ, రచయిత ప్రగాఢమైన అనుభూతి, భావనా తీవ్రత, చిత్తశుద్ధి, అధ్యయనం, అతనికి అండగా ఉంటాయి. అంతగా ఉంటాయేతప్ప సృజనశక్తి లోపించినప్పుడు అవిమాత్రమే సాహిత్యానికి ఆస్కారము కావు. అప్పుడు ఆ వ్యక్తి పండితుడూ, విమర్శకుడూ కావచ్చు కాని సాహిత్య స్రష్ట కాలేడు. మొదట్లో సృజనశక్తి ఉండి తర్వాత వ్యక్తిలో పైన చెప్పిన లక్షణాలు లోపించవొచ్చు, రచనలో సృజనకూడా లోపించి, నిర్వీర్యమైపోతుంది. ఇది ఒక రకమైన వైఫల్యం. అంటే కేవలం మాటల గారడీ మిగిలేదను. సాహిత్యంలో సృజనకు వ్యక్తిలో నిత్యనూతనత్వం అవసరం. ఇదే సాహిత్యంలో నవ నవోన్మేషిత్వం.

శ్రీకృష్ణదేవరాయలు: రాజనీతి; గిరిజనప్రాంత పరిపాలన

శ్రీ రాపాక ప్రకాశరావు

ఆముక్తమాల్యదను పరిష్కరించేస్తూ శ్రీ ఎం. వి. ఎల్. నరసింహారావుగారు (ప్రచురణ-1974, కావ్యపరిచయం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ) "ఆంధ్ర పంచ కావ్యాలలో ఆముక్తమాల్యదకు రాజకీయ విలువుంది...కృష్ణరాయనిది సునిశితమైన దృష్టి... రాజుల వర్ణనలో సామాన్యమైన విషయాలు, సామాన్యజనుల జీవితాలలో కనబడే చిన్నచిన్న సంగతులు చోటుచేసుకుంటాయి"...సాహిత్య ప్రియులకు కనిపించే విషయాలు యివిమాత్రమే. కాని లోతుగా యీ గ్రంథాన్ని పరిశీలిస్తే ఏ కావ్యములో కనిపించని ఒక ముఖ్య విషయము కనిపిస్తుంది. అది ఆటవిక జాతుల మనస్తత్వ పరిశీలన, గిరిజన ప్రాంత పరిపాలన. భాషాకోవిదులు యీ విషయమును గమనించినట్లు కనిపించదు. వారు యీ విషయమై అంతశ్రద్ధ చూపించినట్లుగాని, ఆ పద్యములకేమాత్రము ప్రాముఖ్యత నిచ్చినట్లుగాని గనిపించదు. "ఆముక్తమాల్యద"లోని చతుర్థాశ్వాసములో యామునాచార్యుని కథలో శ్రీరామ మిశ్రుడు ఆతనికి "మీ పెద్దలు మీకోసం జాగ్రత్తపరచిన నిక్షేపం శ్రీరంగనాథుని పాదపద్మాలే" అని చూపగానే యామునాచార్యుడి భ్రమతొలగిపోయి, కుమారుడికి రాజనీతి ఉపదేశించే ఘట్టములో యీ పద్యములు కానవచ్చును. యామునాచార్యులు తన కుమారుని కుపదేశించిన రాజనీతి శ్రీరాయల రాజనీతియే."

దేశ అభివృద్ధిని పెంపొందించుటకుగాను ఏమి చేయవలయునో దానిని యీ ఆశ్వాసములోని 236 వ పద్యములో తెలియచేసినారు.

తే|| దేశ వైశాల్యమర్థసిద్ధికిని మూల
మల యొకించుకైన, గుంటకాల్వలు రచించి
సమము పేదకు సరిగోరు గుత్తనొసంగి,
ప్రజల జేసిన నర్థ ధర్మములు పెరుగు.

యింక 206, 221 నుండి 226 వరకు మరియు 236 వ పద్యములు ప్రభుత్వ శాస్త్రజ్ఞులకెంతో ఉపకరించే పద్యములు. ప్రభుత్వ శాస్త్రమునకు సంబంధించిన విషయమును భారతదేశ రాజనీతి ఆలోచనా యితిహాసములో ప్రథమముగా ప్రవేశపెట్టినవి శ్రీకృష్ణదేవరాయలనియే తోచుచున్నది. వారికంటె ముందు ఎంతో మంది రాజకీయ ధురంధరులున్నా గిరిజన మనఃప్రవృత్తిని పరిశీలించి గిరిజన ప్రాంత పరిపాలన ఎవరికి హస్తగతము చేయవలయునన్న విషయమును, గిరిజన ప్రాంతములందు అడవుల ప్రాముఖ్యతను గుర్తించిన వారు గాని లేరు. రాజనీతి ధురంధరుడైన చాణక్యుడు తన "అర్థశాస్త్ర"మందుగాని, యితర రాజనీతి శాస్త్రములైన "శుక్రనీతి", "బృహస్పతి నీతి" వంటి గ్రంథములలోగాని యీ విషయము ప్రస్తావించబడలేదు. తన సామ్రాజ్యములో "సంక్షేమ" సిద్ధాంతాన్ని చరిత్రలో మొదటిసారిగా ప్రవేశపెట్టిన అశోక చక్రవర్తిగూడా గిరిజన ప్రాంత పరిపాలన గురించి ఏ శాసనమైనా చేసినట్లుగనపడదు. "అరణ్య ప్రాంతములు గిరిజనులకెంతో ఉపయోగ కరమైనవి, వాటిని నష్టపరుచరాదు" అని మాత్రము ఒక శిలా శాసనమునగలదు. కౌటిల్యుడు బృహస్పతి నీతికారుడు, శుక్రనీతికారుడు గిరిజనులను రాజులుగాని, చక్రవర్తులుగాని కేవలము తన సామ్రాజ్య విస్తరణకు, సామ్రాజ్య సుస్థిరతకు మాత్రమే ఉపయోగించుకోవలసినదిగా సలహానిచ్చారుగాని వారి మనస్తత్వ మెటువంటిది, అందువలన ఆ ప్రాంత పరిపాలన యెటులుండవలెను, ఆ ప్రాంత పరిపాలకులుగా ఎటువంటి వారలను నియమించవలెనో తెలిపియుండలేదు. శ్రీకృష్ణదేవరాయలు యీ విషయములను విపులముగా చర్చించినారు. గిరిజనుల కొరకై శ్రీకృష్ణదేవరాయలు వాడిన పర్యాయ పదాలు: భిల్లులు, దస్యులు, ఎరుకలు, ఆటవికులు, పార్వతీయులు. సార్వభౌముని ఆజ్ఞ గిరిజన ప్రాంతములలోకూడా చెల్లవలయుననే విషయమును 206 వ పద్యములో:

206 ఆ|| ఆజ్ఞ వలయు నృపతి, కాజ్ఞ భిల్లాది
కంటకోన్మూలనాజ్ఞ సెల్ల
నంటు; సార్వభౌముడైన భూపతియాజ్ఞ
చెల్లనాడు తల్లడిల్ల వలదె,

ఆటవిక నాయకుడి అంపకోకున్న నూలుపోగుకు ఎంతో విభవమున్నప్పుడు సార్వభౌమునియాజ్ఞ తప్పక చెల్లవలసినదే.

ఇక గిరిజన ప్రాంతములందు ఎటువంటివారిని అధికారులుగ నియమించవలెనన్న —

221 కం॥ ధరణి నసాధ్య నగాటవు
లిరవుగ భూపతి నేయు నెఱుకుల పొరగా
న్దొరవకు నస్థితి శూరుల
కెరవుగ నిమ్మనది, మిథము నెట్లయిన నుడున్.

ఎఱుకులు నివసించు ప్రాంతములను "అస్థితి శూరుల కెరవుగ" నిమ్మని శ్రీ రాయల ఉపదేశము.

"అస్థితి శూరుల కెరవుగ" ఎందుకీయవలయును? ఎందు కనగా ఒకప్పుడు మంచిపదవులలోనుండి (రాజ్యాధినేతలై, యుద్ధములో నోడిపోయి యితర రాజుల శరణు జొచ్చినవారని అభిప్రాయము) తమపదవినుండి దిగజారిపోయినవారు అస్థితిశూరులు. వారికి గిరిజన ప్రాంతములు "ఎరవుగ" నిచ్చిన, అటువంటివారు తమ పదవులను పునఃప్రతిష్ఠించుకో గోరుదురు. అటవికులు తమ స్వాతంత్ర్యమును నిలబెట్టుకొనుటకెల్లప్పుడు పాటుపడుదురు. యిటువంటి స్థితిలో వారిద్దరికి వైరము తప్పదు. వారిలో వారు పోరాడుకొనుచుందురు. ఎల్లప్పుడు వారు తమలో తాము పోరాడుకొనుచుండుటవలన వారెవరు గూడా బలవంతులై రాజునకు ఎదురుతిరుగుదురనే భయ ముండదు. రాజు నిశ్చింతగా నుండవచ్చును.

ఇక యీ క్రింది పద్యములు గిరిజనుల మనస్తత్వ పరిశీలనకు మచ్చుతునకలు. గిరిజనులకు మనమిదివరకెంత మేలుచేసినను ఏ కారణమువల్లనైనా మరొకసారి వారి కుపకార మొనర్చలేకపోయినచో యిదివరకు చేసిన మంచిని మరచిపోయి శత్రుత్వము వహింతురు. మన శత్రువులతో చేతులు కలిపి హాని తలపెట్టుదురు. అప్పుడే స్నేహము, అప్పుడే శత్రుత్వము, చిన్నకారణముగా శత్రుత్వము వహించుట వారి సహజ లక్షణము. యీ రోజువరకు గూడా గిరిజనుల మనస్తత్వమిదియే! అటవికుల యీ మనస్సు, నడవడి నెరిగి, ఆ ప్రాంతములను పరిపాలించవలసినదిగా శ్రీ రాయలవారి సలహా. యీ విషయములు క్రింది వచనములో మరియు పద్యములలో కానను

222 వ॥ విశేషించియు నప్పార్వతీయు బలంబు
లోనం గూడుకొన్న రాజునకు ప్రజా బంధభరుగ;
నెట్లని యెడపువాసిరాలలం దేకూర్చుకొనవలయు,
నవిశ్వాసంబును, విశ్వాసంబును, నలుకయు, నెల
మియు, నతి వైరంబును, నత్యానుకూలంబును
నల్పులగుట నల్పంబున నయిన, నెట్లంటేని;

223 "ఎల్లుందాముకు భిల్లుడొక్కడరుగ, స్వేందింట దుగ్ధాన్నముల్
భిల్లుండద్యయుమెట్టు, నారయుకు కస్పించి దొబ్బంటుచా
డెల్లన్నమ్ముగవేసి, తన్నుమనరా. సెందే దగం జాడగా,
నుల్లంతై 'మనసంపు నారవెను' నా నూహించి పోనంపడే

224 క॥ అపాల కూటనే నిజ
మేపాటియు దప్పరాదిరే, నెనుసున గొం
లేపాటి గన్నలఱుగరు;
రీ పని దొంతనక వెఱగు పెద నాటవికుల్.

225 తే॥ ఆటవిక వర్యకలన సత్యమున, వైరి
మనుజపతి వైతి దూతసమ్మానమునను,
గార్మి దలిభ్యుల గాఱ్వరకును, నపాలి
తోషితవు సేవ నెఱిమి రౌతులకు గలుగు.

226 క॥ మేలగు ఘోటకములకు శుం
డాలంబులకు నవసు ఘాటనకే యిమ్ము; తరి
న్మేలను మీపున మందుర
పాలింపుము; దొరలపోలు పనుపకు మెపుడున్

దట్టమైన అడవుల ప్రాముఖ్యతను గూడా రాయ లెరింగి నారు. గిరిజనులబాధ లేకుండ నుండవలెనన్న దట్టమైన అడవులను పెంచవలసినదని శ్రీకృష్ణదేవరాయల అభిప్రాయము. గిరిజనులు దట్టమైన అడవులందు నివసింతురు. వారు మైదాన ప్రాంతములకు రావటమును కిష్టపడరు. అందువలన రాజ్యంలో దట్టమైనఅడవులను పెంచినచో గిరిజను లందే నివసించి యితర జనులకు కష్టనష్టములను కలిగింపరు. యీ అభిప్రాయము క్రింది పద్యములో కాననగును :

256 క॥ అడవులు గడివేయుబలిమి
దడములుగా పెంపు హర్మ్యధరణీ స్థలికిన్
నడుములవి పొళ్లపొళ్లగ
బొడిపింపుము దస్యుబాధ పొందక యుండన్

భారతీయ రాజనీతి ఆలోచనలోనే శ్రీకృష్ణదేవరాయలది నవి కొత్తపంథా. యీరీతిగా ఆలోచించినవారు భారతరాజనీతిజ్ఞులలో లేరనే చెప్పవచ్చును. శ్రీకృష్ణదేవరాయల తర్వాత భారతదేశములో బ్రిటిషువారి పాలనారంభమువరకును గిరిజన ప్రాంత పరిపాలనా విషయమై యింతటి "ఆలోచన" లేదనే చెప్పవచ్చును. భాషా శాస్త్రజ్ఞులు యింకా నిశితముగా పరిశీలించినచో యింకా క్రొత్త విషయములు బయటపడునేమో!

వేమన-స్త్రీ

పి. భారతి

శతక కర్తలలో చాలమంది స్త్రీలను నిందించినవారే! శతకసాహిత్యము వ్రాయుచున్నా కొన్ని కారణముల వలన శతక కారులలో ఏకముగా వేమన ఖ్యాతిగాంచినాడు. శతకములకు ముఖ్యలక్షణమగు సంఖ్యా నియమము వేమనకు లేదు. మకుటము ద్వారాకూడ పెక్కు పద్యముల కొలదిగా నున్నది. స్త్రీలను నిందించుట కూడ శతక లక్షణములలో నొక్కటైనచో వేమనను కూడ నీ లక్షణము బట్టి శతక కవి యని కొంతవర కొప్పుకొనవచ్చును!

వేమన స్త్రీలను మిగుల తిట్టినాడు. అట్టివారిని విమర్శను వచ్చినట్లాడుట నేను అభ్యుదయవాదులమని చెప్పుకొనువారు వ్యతిరేకింతురు. వేమనకాక ఇంకొకరెవ్వరు కవిత్వము చెప్పిన ఈ అభ్యుదయ వాదులు తుక్కుతుక్కుగా తిట్టి యా కవిని బహిష్కరించి యుండెడివారు! మన ప్రాచీన కావ్యములలో స్త్రీకి గౌరవస్థానమే యీయబడినది. స్త్రీల నవమానము చేయుచు కవనమల్లిన కవులు చిక్కిరి తక్కువ. సుమతీ శతకకారుడు కూడ వేమనవలె చక్కని పద్యములను చెప్పినను 'మహాకవి' యనిపించుకొనలేకపోవుట మన దురదృష్టము. రాజకీయ సిద్ధాంతములను సుమతీ శతక పద్యములతో ముడిపెట్టి వ్యాఖ్యానించి, మహాకవి బిరుద మీయకుండుట యూహాయన యదృష్టము!

సంఘములో దుర్మార్గులైన స్త్రీలు కొందరు లేకపోలేదు. కాని యందరును అట్టివారిగానే భావించి పద్యములు వ్రాయుట వేమనకే చెల్లినది. వేమన ఎంత అసహ్యభావమును వెల్లడించినాడో చూడుడు—

“తరుణి, సొగసుకాని తనయునిగన్నను
మగని కలిమిమించి మనసు పాటు”

ఈ పద్యమును సమర్థించుటకెన్ని యుక్తులు పన్నినను లాభములేదు. స్త్రీల నీమాత్రము మర్దము చేసికొన్నాడన్నమాట వేమన్న! ఆధునిక మానసిక శాస్త్రవేత్తలు చెప్పుచున్న దానిని మన వేమన్న ఎప్పుడో చెప్పెనని చంకలు గ్రుద్దుకొందురా? ఆధునికమైన ప్రతి విషయమును మన ప్రాచీన భారతీయులెప్పుడో చెప్పిరనుటను అభ్యుదయవాదు లొప్పుకొనరనుకొందును. ఇంకొక పద్యరత్నమును గాంచుడు.

చక్కని పరిద్యైన సమపురాశి నను
మోహరులకు గాన నీరుమప్ప
సంపె గుంకినంత సద్యాటలాడరా
విప్పుదాభిరాము వినురవేమ

ప్రకృతి సిద్ధమైన, సహజమైన స్త్రీ పురుష సంబంధాలే విషయముగా తీసికొని వేమన యూహగువారినిట్లు అవహేళన చేయుచుండుటకో! చక్కని పద్యములు చెప్పుట చేతయునంత మాత్రమున నిట్టి వలికిమాలిన భావములనేల గైకొనెనో...? యోగియైనా, బిరిద్యైన వేమనకీ పాడు ఆలోచనలేల? వేమన యోగి గారనుచునే, వేశ్యలవెంట తిరుగుచున్నప్పుడే ఈ పద్యమును చెప్పెనని సమర్థించు వారివాదకు నమస్కారము!

గాడిదను, గుఱ్ఱమును ఒకే గాటకట్టివేయుటలో వేమన గట్టి వాడు. స్త్రీలకు గర్వ ప్రధానమనియు, ధనహీనుడైన భర్తను చంపుటకైన స్త్రీలు వెనుదీయరనియు, వేమన నమ్మెను. ఈ భావములో పెక్కు పద్యములను ప్రకటించినాడు.

“కలిమినాడు మగని కామించి మనుచును
లేమి చిక్కినాడు లేపకుండ
మనిన మగనినైన మడియంగ జాలును...”

“కూలి నాలి చేసి సుల్లాము పనిచేసి
తెచ్చిపెట్ట నాలు మెచ్చుచుండు
లేమి చిక్క విభుని వేసారు తిట్టును...”

కొందరు పురుషుల కివి చక్కని పద్యములుగా తోచవచ్చును. అట్టివారిలో ముందే కొంత స్త్రీ ద్వేషముండి యుండునని నిశ్చయముగా చెప్పవచ్చును. వారు సహృదయులుకారు. కవిత్వమునకు హృదయమే ప్రమాణము. చెప్పిన భావములనే త్రిప్పి త్రిప్పి ఎన్నిసారులో చెప్పినాని వేమనకు తృప్తికలుగదు.

“కలిమిలేని మగని కాసునాడు
సరికిరాని మగని పాటించి చూడదు...”

—ఇవి స్త్రీలను గూర్చిన వేమన ప్రవచనము! లోకములోనందరు

స్త్రీలను నిట్లన్న పురుషులు బతుకగలరా?

స్త్రీ స్వేచ్ఛను వేమన సహించడు. "స్వేచ్ఛయిటి యు వివ చెర్లాటమును నొప్పు" అని ప్రవచించినాడు. స్త్రీ దేహమును ధర్మశాస్త్రాధారపడి దీవింపవలసి క్షుద్ర జీవియని వేమన పద్యముల సారాంశము.

"క్షితి వెలదికి దుష్ట శృంగారములు సృష్ట
విధుని కరుణలేక వెలయువట్లు..."

స్త్రీ సర్వశక్తిమంతురాలనియు, పురుషులతో సమానురాలనియు గట్టిగా పెద్దగొంతుతో యిప్పుడు చెప్పుచున్నారు. వేమన మాటలు నమ్మవలెనా? ఈ నవయుగ ప్రవక్తల పలుకులు విశ్వసింపవలెనా? వేమన ఏమన్నను, స్త్రీ శక్తి సామర్థ్యములను తక్కువగా అంచనా వేయువారిప్పుడు తక్కువగానే యుండుదురని తలచవచ్చును.

పురుషుల కష్టములకు స్త్రీలే కారకులట! "గడుల వెతల వలన గావంగ లేరయా!" అని వేమన వాపోవుచున్నాడు. "స్త్రీల వలతవలన పిచ్చివాడు" అని బాధపడినాడు.

సౌందర్యవతులందరు కులటలని, కురూపులందరు పతివ్రతలని వేమనగారి యూహ! లేకున్న "రూపులేని వనిత రూఢి పతివ్రత" యని చెప్పునా? ఎంత వేశ్యాలంపటుడైనను; వివాహానంతరం పర విహార మొనర్చి యున్నను స్త్రీల విశ్వాసఘాతుకారి చేయుట సర్వదా గాదనిపించుచుండుటలేదా?

వేమన వర్ణభేదము పరిగణింపని మహాభ్యుదయవాది. నిజమే! కాని ఇది పురుషులవరకే పరిమితము. స్త్రీలకైనచో నొప్పుకొనునా? చూడుడు —

"హీన కన్నియలను మంచి రూపంబున్న
మన్ననే ప్రతిలక్షుపట్టినాడు
కాని మనసుసేయు ఘనులనవడుదురా?..."

ఈ పద్యమునకు వేరువిధముగా అర్థము చెప్పి సమర్థింప ప్రయత్నించు మహానుభావులు లేకపోలేదు! ఆ ప్రయత్నములు వారి తెలివి తేటలకు మాత్రమే నిదర్శనము అనవచ్చును గాని పద్య సందర్భమును మాత్రము కాలేదు.

భార్యను అణగద్రొక్కి పట్టవలెనట! ఆహా! ఏమి వేమన అభ్యుదయవాదము!

"నాలి నొంచ లేక యధమన నొందును
వెనుక నుంటి వనట వెర్రితనము"

వేమన పురుషులకు స్త్రీలను ఘాతకులవలె వర్ణించి చెప్పి భయపెట్టినాడు.

"పార రూడుదాని నా బ్రహ్మసృష్టించెనె
పురుషు పాలిటి పెనుభూతమట్లు
దాని వలన చిక్కగాని వాడుండెనే..."

"చక్కనైనదాని మక్కువ గన్నంత
తక్కువగాను జూచు తనదు విభుని
ఆడు బుద్ధి రంకు నవరబుద్ధియలేది?..."

"ఆడుదాని బొంకు గోడపెట్టినయట్లు
పురుష మనసి బొంకు పూరిపడక
స్త్రీలమేస్తు మగల జీరాకు పరమురా...!"

వేమన స్త్రీలలో కొంచెమైన మంచిని చూడనట్లు కన్పించు చున్నాడు. స్త్రీలెప్పుడును పరపురుషులనుగాల్చియే యాచింపు చుందురని వేమనయోగి నమ్మకము. అందువలన స్త్రీని పంజరంబంటి కుంటెల్లనుజేసి యుంచవలెనని, వారిని కనీసము కిటికీలో నుండియైన బయటకు జూడనీయరాదనియు చెప్పుచున్నాడు.

"జానలోనుండి స్త్రీల వీధులవంక
జాడనీయరాదు సుమ్మి వినక
చెడుదని యట్లు చేటులు మూనురా...!"

"వరుడు చక్కనైన వ్రజాళిగ విర్వైన
యిళకు మేకుపువంటి తత్త్వమున్న
నన్యపురుషవాంఛ యాడుదానికి యుండు...!"

ఈ పద్యములను చదివిన తరువాత స్త్రీలకేకాదు, సహృదయులైన పురుషులకు కూడను వేమన స్త్రీద్వేషియని స్ఫురించును. ఆయన భావములు స్త్రీల విషయము ఛాందసములని, మూఢములని స్పష్టమగుచున్నది. ఇట్టి అభ్యుదయ విరోధములగు భావములతో పద్యములను చెప్పిన వేమనను విమర్శలేనివాని వలె మన అభ్యుదయవాదులు తెలియుగా వేమన పద్యములను చదువుచున్నారా యని యనుమానము కలుగుట సహజము! ■

కలగూరగంప

"సంశోధిత మహాభారతము-అప్రకట పాఠములు" అను వ్యాసములో (భారతి జూన్ 76) కళాప్రపూర్ణ నిడుదవోలు వెంకటరావుగారు ప్రస్తావించిన పలువిషయములలో రెండు విషయములను గూర్చి నాకు తోచిన అభిప్రాయములు యిందు పాఠకుల పరిశోధనకు ముందు ఉంచుచున్నాను.

1. శ్రీ రావుగారు నన్నయయొక్క "వాపి" శబ్దము యొక్క ప్రయోగములు చూపుటకు సభాపర్వమందలి 1-283వ పద్యము నుదహరించిరి. పై శబ్దప్రయోగము సభాపర్వములోనే మరియొకచోట కనుపించుచున్నది.

"నిర్మల స్ఫటిక శిలావినిర్మితంబై...సుదక పరిపూర్ణంబగు వాపి పొల్చి......" (2-140)

కావున నన్నయ "బావి" శబ్దము ప్రయోగింపలేదనియు "వాపి" శబ్దమునే ప్రయోగించెననుటకు మరింత బలము సమకూరినది.

2. "పాయకపాక శాసనికి......" అను పద్యము నన్నయ భారతమున లభించుట లేదనియు తరువాత అందు చేర్చబడినట్లు వివరించిరి. ఇప్పటి "పరమ వివేక పౌరవ..." అను ముందు పద్యమును అసమాపక క్రియతో ముగించి "సొరమువిం..." అను పద్యముతో అన్వయము చేసియుండవచ్చును. ఈ సభాపర్వములో యొక్కటను నేను చూచినంతవరకు రెండు అసమాపక క్రియలు కలిగిన పద్యముల తరువాత సమాపక క్రియతో అన్వయముచేసిన పద్యత్రయము కనుపించదు. ఇది యొకరి కవిత్వమందును చాలా అరుదు అని భావింతును. కావున "పాయకపాక శాసనికి..." అను పద్యముమధ్యలో చొప్పింపబడిన దనుట సముచితముగా కన్పట్టుచున్నది. ఈ క్రొత్త విషయముతో నారాయణభట్టు, భట్టు నారాయణుని గూర్చి భారతిలో జరుగుచున్న చర్చ గతి మారవలయునా!

— డా॥ పద్దిపాటి శ్రీనివాసశర్మ

రేఖలు

"గోధూమ ఘట్టన ఘరట్టు"

"కాకతి గణపతిదేవుడు-కళింగ దండయాత్ర" అన్న శీర్షికతో మే, 1976 'భారతి'లో డా. పి. గోపాలరెడ్డిగారు వ్రాసిన వ్యాసం చాలా ఆసక్తి దాయకంగా ఉంది. అందులో వారు ఉప్పరపల్లి శాసనాన్ని, త్రిపురాంతకశాసనాన్ని ఆధారంగా చేసుకుని జాయపసేనాని, భీమరాజు సిద్ధయదేవుడు గోధూమ జాతి అనువానిని యుద్ధములో వధించి "వైరిగోధూమ ఘరట్ట" "వైరి గోధూమ ఘట్టన ఘరట్ట" అన్న బిరుదులు పొందినట్లు వ్రాశారు. ఇంతేగాక జాయపసేనాని, భీమరాజు సిద్ధయదేవుడు, రాజనాయకుడు కాకతీయుల పక్షాన కళింగంపై దండు నడిపిన సందర్భంలో ఇందులూరి సోమదండనాయకుడు, ఏరువ భీమరాజు, మొదటి తిక్కరాజు, మనుమసిద్ధికూడా వారికి సహాయపడి గణపతి దేవుని కీర్తిని ఇనుమడింపజేసినట్లుకూడ వ్రాశారు.

ఈ కళింగదండయాత్రలో పై చెప్పినవారేకాక మరొక వీర భీముడు కూడ పాల్గొన్నట్లు సాహిత్యాధారంవల్ల తెలుస్తోంది. కళింగ సీమలోని విజయనగర సంస్థానాన్ని పాలించిన పూసపాటి రాజుల పూర్వులు మధ్యయుగాంధ్ర చరిత్రలో ప్రముఖపాత్రవహించినట్లు వారి బిరుదుప్రశస్తివల్ల తెలుస్తోంది. వీరు విశాఖమండలానికి రాక పూర్వం, ఆంధ్రప్రదేశంలో నాలుగు తెలుగులా రాజ్యం చేసినట్లు, మండలేశ్వరులుగా, మహామండలేశ్వరులుగా, దండనాయకులుగా పేరు ప్రతిష్ఠల నార్జించినట్లు వారికి సంబంధించిన సాహిత్యం సాక్ష్యమిస్తోంది. వారిలో ఒకరికి "గోధూమఘట్టన ఘరట్ట" అన్న బిరుదు నామముంది. అతనికే "చోళ, భళ్ళాణ, గోధూమఘట్టన ఘరట్ట" అన్న బిరుదుకూడా ఉంది. డా. గోపాలరెడ్డిగారుదాహరించిన ఉప్పరపల్లి శాసనోక్త దండయాత్రలో ఈ తెలుగురాజుకూడ పాల్గొని, గోధూమజాతిని, పడిరాయుని నిర్జించడంలో ప్రముఖ పాత్ర వహించినట్లు ఊహించవచ్చు. తత్ఫలితంగా ఇతనికి "గోధూమఘట్టన" బిరుదు లభించిందని భావించవలసి ఉంటుంది. ఇతనికిగల రెండవ బిరుదువల్ల మరికొన్ని విశేషాలు తెలుస్తున్నాయి. ఈ దండయాత్రలో ఇతడు ఒక్క గోధూమజాతినేగాక, చోళ, భళ్ళాణనామకులైన మరి ఇద్దరినికూడ భంగించినట్లు తెలుస్తోంది. ఈ చోళుడు, భళ్ళాణుడు ఎవరో తెలుసుకోవలసిఉంది. "చోళ భళ్ళాణ" శబ్దం ఒక్క వ్యక్తినే నిర్దేశిస్తుందేమోనని కూడ అనో చించవలసిఉంది. ఆ పక్షంలో ఈ చోళరాజా [illegible] జయించిన కొలనివెల చోళరాజా బల్లిచోడుడేకారాదు? ఏది ఏమైనా ఈ కళింగదండయాత్రల్లో కాకతీయుల పక్షాన పాల్గొన్న రాజుల్లో ఈ పూసపాటి రాజా ఒకడవడంలో విప్రతిపత్తి లేదు.

ఇంతకూ ఈరాజు పేరేమిటి? ఎక్కడివాడు? అన్న ప్రశ్నలకు సమాధానం వెదకవలసి ఉంది. పూసపాటివారి పూర్వపురుషుల్లో ఒక డైన భీమరాజు ఏరువ దుర్గాన్ని సాధించి, పాలించి ఏరువ భీముడై

నట్లు, అతనికి చిన్నభీముడు పెద్దభీముడు, మైలమభీముడు అన్న నామాంతరాలు ఉన్నట్లు సాహిత్యంవల్ల తెలుస్తోంది. ఇతనిపై వేములవాడ భీమకవి చెప్పిన చాటువు "గుణకప్ప ముద్దలోపము... మైలమ భీముని ఖడ్గసృష్టికిన్" అన్న పద్యం ప్రసిద్ధమైంది. ఈ మైలమ భీముడు, వేములవాడ భీమకవి కూడా పదమూడవ శతాబ్దివారనే అనేక చారిత్రకుల అభిప్రాయము. కనుక ఈ గాథలో పుట్టిన ఘటికుడైన రాజు ఏఱువ భీమరాజని, డా. గోపాలరెడ్డి గారుదాహరించిన ఏఱువ భీమరాజు, ఇతడు ఒక్కరేనని నిర్ణయించ వీలౌతోంది. ఇతని చరిత్ర ఇంకను పరిశోధించవలసి ఉంది.

ఉప్పరపల్లి శాసనంలో చెప్పబడిన "పడిరాజు" ఎవరో సరిగా తెలియడంలేదు. కాని శ్రీ కూర్మక్షేత్రమందలి ఒక శాసనంవల్ల [S. I. I. vol V No. 1181] ఈ పడిరాజు ఇంటిపేరు అల్లాడి వారని, ఇతని కొడుకు నారాయణుడని, అతడు శ్రీ వీరనరసింహ దేవుని రాజ్యములో దళాధిపతి అని తెలుస్తోంది. చూడుడు :

"...శకవర్షంబులు 1263 గున్నేటి శ్రీ ప్రతాప వీరనరసింహ దేవవిజయరాజ్య సంవత్సరములు 18 శ్రావణ కుంభకృష్ణ దశమి శుక్రవారాన శ్రీ కూర్మనాథుని సన్నిధిని కొలువుమరత్కుల కూసప నాయకునికి అల్లాడ పడిరాజుని కొడుకు నారాయణగదాపతిం గారు తమకు ఆయుష్కామార్థ ఫలసిద్ధిగాను చేసిన దత్తము..."

—డా॥ గంటి. శ్రీరామమూర్తి

సందేహము–సమాధానము

మే నెల భారతిలో శ్రీ మాదిరాజు శ్రీరామమూర్తిగారు నన్నయగారి గరుడోపాఖ్యానమందలి "దానవ పరార్ధకాయ విహీనుఁడు (భార. ఆది. 2-6) అను పద్యములో "అపరార్ధ" శబ్దసాధుత్వ విషయమున తమ సందేహమును వెలిబుచ్చి యుందు వ్యాకరణ విషయకమైన గ్రంథ మేదైన నున్నచో తెలుపవలసినదిగా తమ లేఖాముఖమున కోరియున్నారు ఈ విషయమున నాకు తోచినరీతి వారి సందేహమును నివారించుటకు ప్రయత్నించెదను.

"పూర్వాపర ప్రథమ..."(అష్టా 21-58)అను సూత్రముచే అపర శబ్దమునకు పూర్వనిపాతము వచ్చుచుండగా 'అపరస్యార్ధే పశ్చ భావో వక్తవ్యః" అను వార్తికముచే అపర శబ్దమునకు అర్ధశబ్దము పరమగుటచే పశ్చాదేశమువచ్చి "పశ్చార్ధ" అను రూపమేర్పడవలసి యుండగా 'అపరార్ధకాయ' యను ప్రయోగమెట్లు సంగతమగునని శ్రీ శ్రీరామమూర్తిగారి సందేహము కాని యిట మొదట అపర శబ్దమునకు అర్ధశబ్దముతో కర్మధారయ సమాసము చెప్పక 'అర్ధం కాయస్య అర్ధకాయః' అనురీతి 'అర్ధం నపుంసకమ్' (అష్టా 2-2-2) అను సూత్రముచే అర్ధశబ్దమునకు కాయ శబ్దముతో తత్పురుష సమాసమును, ఆ పిమ్మట అపర శబ్దమునకు అర్ధకాయ శబ్దముతో కర్మధారయమును (అపరశ్చాసౌ అర్ధకాయశ్చ) చెప్పవలెను. ఇట్లు చెప్పినచో సామానాధికరణ్య మున్నపుడు మాత్రమే ప్రవర్తించు "అపరస్యార్ధే పశ్చభావో వక్తవ్యః" అను వార్తికమునకు సామానాధికరణ్యములేని 'అపరార్ధకాయ' యనుచోట (ఇట అపర శబ్దము అర్ధకాయః అను శబ్దమునకు విశేషణ మగుటచే పుంలింగమును, అర్ధశబ్దము నపుంసకలింగమును అగుటచే సామానాధికరణ్యములేదు) ప్రవృత్తి యుండదు. అపుడు పశ్చాదేశము రాక 'అపరార్ధకాయ' అను ప్రయోగము సంగతమే యగును ఇంతేకాక అపర శబ్దమునకు మొదట అర్ధశబ్దముతో కర్మధారయమును చెప్పిన పిదప అపరార్ధ శబ్దమునకు కాయశబ్దముతో సమాసము చెప్పుట దుష్టము. కావున పైన నేను తెలిపిన రీతిగా మొదట అర్ధకాయః (అర్ధపిప్పలీ అను రీతిగా) అను సమాసమును, పిదప అపరశబ్దమునకు అర్ధకాయశబ్దముతో కర్మధారయమును చెప్పినచో పై వారను శాసనుల ప్రయోగమున పశ్చాదేశమును నివారించవచ్చును.

—శ్రీ ఆర్. శ్రీహరి

* * *

జూలై 'భారతి'లో మా "సభ" "నాటి నాటా" సమీక్షలు వేసినందుకు సంతోషం.

ఈ సారి రివ్యూలు కాస్త ఆబ్జెక్టివ్‌గా వున్నాయి. అయినా సమీక్షలో ఇతర రచయితల పేర్లు ఉదహరించినప్పుడు, సోదాహరణగా "కోట్"చేసి, ఈ పుస్తక రచయిత/లు ఆ "ప్రఖ్యాత" రచయితలని ఈ విధంగా అనుసరించేరు వగైరా రాయాలిగాని, కేవలం వారి పేర్లు మాత్రం రాసి ఆ పేర్లకి అనవు ప్రచారం మా పుస్తకాల సమీక్షల ద్వారా రావడం ఆరోగ్యమైన పనికాదని, మొన్న 18-7-76 ఆదివారంనాడు సమావేశంలో మా కార్యవర్గం కామెంటు చేసింది.

కనుక ఈ లేఖని మీ "కబురుగంప"లో ప్రచురించడమో, లేదా సమీక్షకుని పొరపాటు 'భారతి' ద్వారానే సవరించుకోవడమో సముచితం అని మా కార్యవర్గ అభిప్రాయం. ఆపై మీ యిష్టం.

— శ్రీ నిష్టల వెంకటరావు
(ప్రెసిడెంట్, ట్వంటీఫస్ట్ సెంచరీ రైటర్స్, విజయనగరం)

గ్రంథ విమర్శలు

శ్రీ బండ్రుమూడి సత్యనారాయణ కృతులు

కులశధార

[డెమ్మీ 1/8; 65 పేజీలు; మూల్యం రు. 6/-]

ఈ కవితాసంపుటిలో "పదునెక్కిన పలుకులు" అన్న మున్నుడిలో పెద్దలు కుందుర్తిగారు కవిహృదయాన్ని పాఠకునికి పరిచయం చేస్తున్నారు. "కవి అనుభూతులు ఆ రచనలలో తొంగిచూస్తూనే ఉంటాయి" అన్న నిత్యసత్యం చెప్పినారుగాని, అవి అపోహ్యకరమైనవి అయితేనేమా లోకం బాగుపడేది. "వ్యావహారికభాషకు ప్రయోగాం కౌశలం వలన కవితకు ప్రాణం వస్తుంది" అని ఇంకొకమాట అంటారు. పద్య కవితకుగూడ ఇదే ప్రాణమన్నది అందరి అనుభవంలోని విషయం. తిక్కన, పోతన, శ్రీనాథ, ఆధునికులు—రాయప్రోలు, దువ్వూరు, జాషువాల కవితలకు ప్రాణం అందం ఈ వ్యావహారికభాష, లేకుంటే క్రియలేనివి; వారు తమతమ మాండలికాలనే ఎక్కువగా దొర్లించినారని తెలుసుకొని ఆనందిస్తున్నాము. ఆధునిక యువతరంలోగూడ చాలామంది యీ జాతీయ నుడికారాన్ని చేపట్టుతున్నారన్నదే ఈ విప్లవ యుగంలో తెలుగునుడి తల్లి భాగ్యం అనాలి. ఇక, లక్ష్మీ లలిసిన కుందుర్తివారే "స్వారడే తెలుగులో ఐలసూత్రం రుక్మిణీ నాథ శాస్త్రిగారే ప్రారంభించినా" అనడం సాహసం. వేదంవారి ప్రతాపరుద్రీయంలో పేరిగాడి రాచరికము, పానుగంటివారి కంఠాభరణం, చిలకమర్తి నారాయణరావుగారి అపూర్వ సంఘసంస్కరణం (తోక చెరువుసంస్కరణ, కట్టమంచివారి పీఠిక) మొదలైనవి వికటాలు కావా? జగ్గకవి చంద్రరేఖా విలాపానికి మించిన వికటాశ్లీలత ఉందా? 50 ఏండ్లనాడు మాప్రాంతంలో "కుంటిమేకు"—నిందాకావ్యం అని ఒక కవి వ్రాస్తే, ఇంకొక పండితుడు "చింతమేకు" అన్న ప్యారడీ వ్రాసినాడు. ఇవి కుందుర్తివారి మనసుకు రావేమో-అంతే.

ఇక కవితా సంపద :

'ఉప్పులో రంపపోత రానీయకు; నీస్థానం నీకేఉన్నది' (ప్రస్థానం) అని అన్నాయుడేని విశ్వాసాన్ని చూపుతున్నారు, అంటే అన్నలకు తగిన ఫలం దొరుకుతుందంటారు. 'ఏ అమ్మ కన్నదో ఏ అయ్య పాపమో ఈ మృత్యు వసంతం, తమ్మిరేటి పీట తనువు చాలించింది' అని అనుకంప రసాన్ని పోషించి, పాపం అనేవాడుంటే — అని అన్న తలిదండ్రులుకూడని యిట్టి అనాథబతుకాదని వీరి అభాగ్య జీవితాలకు భాగ్యం కల్పిస్తున్నారు. 'వెలుగు నీడలు' లో మన పెద్దం కీర్తిని పొందినా సాగుతూ ఉన్నాలో [ఇవి ఇస్తే వస్తేనని ఎట్లా టికెట్] రాయప్రోలు వారిని జాషువాను పదవిపోడుగం పొంది అభిమతి లభింపకపోడు. 'మారణహోమం' 'భావమూర్తులు' 'వెన్నెలేటి'లో సంస్కృతి సభ్యత సంప్రదాయం కావాలని, నేటి అరాజక సమ్మర్దంలో ఒక రాగాళ్ధ్వనిని వినిపింప చేస్తున్నాడు-కవి. 'హోటలీ చరిత్ర'లో ఒక మామూలు పల్లెటూర్లో హోటలులోగూడ ఉండేదానికి వీలులేని నిర్బంధాన్ని కవి చెపుతాడు. హెల్తు డిపార్టుమెంటు నేటి ఎమర్జెన్సీలోగూడ నిమురపోతున్నట్లున్నది. అయినా, ఒక సుక్కోడు కాపీకి నిలువున 150 పైసలు వసూలుగొట్టే మరికొన్ని హోటళ్లను చూపి, యీ బజారు గుంటలకు కృతజ్ఞత చేస్కోమని కవి చెప్పి ఉంటే బాగుండేది. 'కల్పన'లో వివిధ నేత్రాల వర్ణన బాగున్నది. చంద్రమండలంలో మనిషికాలుపెట్టిన తర్వాత ఇక (కొత్త పుంత) ఇక కవులకు ఉపమానాలు, విరహిణులకు ఉపాలంభనాలకు చోటుండ దేమో అని దాని కోసం వాపోయినారు. 'మండ్లగొంత'లో కృషికుని భావాలలో సహజమైన నుడికారం బాగున్నది. భావానికి తగిన భాష యీ కవిది.

కాకుస్వరాలు

[డెమ్మీ 1/8; 82 పేజీలు, ధర రు 6/-]

ఇది సాంప్రదాయిక కవితాసంపుటి. రచయిత తమ సవ్యసాచిత్వమును చూపుతున్నారు. ఇందు సత్యనారాయణగారి అంతర్గత సహజ ప్రతిభకు (ఎలిమెంటుకు) తగిన పనిముట్లుగా ఉన్నాయి—పద్యాలు, భావ, ధర. డాక్టర్ సంపత్రీ రామారావు అన్నట్లు యీ పుస్తకం "రంగురంగుల పూలతో గ్రుచ్చిన పూలమాల". వివేకానంద దివ్యవాణి కీర్తిలో విషయం ఉత్తేజకరంగా ఉన్నది "ఆయుత్తియు వ్రాలు మీ చరణసీమ" అని ఆ హిందూమత మత పునర్వైభవ వసంతుని కొనియాడుచున్నారు. (కాలం) "వెలుగు నీడలు అవని కలకాలముండును. నీడలు లేక వెలుగు కలుగదోదు" అని పాటితత్వాన్ని కొత్త మాటలలో చెప్పినారు." "చేదు సత్యాలు పదునగా తిరుగు లేదు". (భాగ్యనగర పరిభ్రమణాలు) అన్నదీ యిదే ఫక్కికిరాదు.

'బల్బు'ను గూర్చి, దాని నిర్మాత ఎడిసన్‌ను గూర్చి చెప్పినది, ఆ బల్బు మాదిరే కొత్త తెన్నులో ఇంపుగా ఉన్నది. తిక్కన కాలంలో ఇవి ఉండి ఉంటే ఆయన ఇంకా ఎన్నో వ్రాసిఉండేవాడుగదా అని అంటారు కవి. జాతీయ నాయకులు దేశభక్తినిగూర్చి వ్రాసిన పద్యాలు

చవిలేకుండా బిగువంతపు వ్రాతగా కవిపిస్తున్నవి 'కపోత మిథునం' అని తిక్కన కపోతోపాఖ్యానాన్ని యీయన తిరిగి ఎందుకు వ్రాయ వలసి వచ్చిందో! దానికి మెరుగుపెట్టగలనని అనుకొన్నారు కాబోలు; పోల్చకపోయినా సారస్యంగా లేదు. ఇక 'కాకస్వరాలు' మంచి అపహాస్య రచన. భావం-ఎత్తుగడ-ఎత్తిపొడుపు కొత్తచూపుతో పల్లెల నుడి కారంతో హృద్యంగా ఉన్నది. దేవతల వాహనాల సంగతి చెపుతూ- "నేపద్మలో రెక్కన్" అని కాకిచేత వాపోవచేస్తున్నారు; కాని, అంద రినీ పట్టి ఏడ్పించే శని గారికి వాహనం కాకి అన్నది వీరికి తట్ట నట్లు లేదు. "చచ్చినవారి యోగ్యత బయటపెట్టను వారి పిండ ములు పెట్టన్" అని వేమనవలె దెబ్బదీసినారు; పితరులమీద ప్రేమ లోతుల ఇంగితజ్ఞానంతో నిండిఉన్నది-యీ ఖండిక.

మాళవమాల

[క్రౌన్ 1/16-40 పేజీలు; వెల రు. 2-50 చక్కటి ముద్రణం.]

చాటువులు సామెతలు భాషకు చైతన్య భూషణాలు. మన శతకాలవలె కవి వ్యక్తిత్వము స్వాతంత్ర్యము మొదలగు వాటికి ఇవి నిలువుటద్దాలు. చిన్న పెద్ద అనక యీ పద్యాలు ఒక్కొక్కటి వల్లించాలి. లోకరీతిని, మానవ స్వభావాన్ని-వనదలలో చెప్పగలిగిన ప్రత్యేక సాహిత్య ప్రక్రియలు. చేవ గలిగి ఉన్నందున అవి ప్రతివారి నోట నాని, సంభాషణలలో ఉదాహృతాలై రాణిస్తున్నవి.

ఇది తెలిసే, అర్షసంప్రదాయ లోలమైన బండ్లమూడివారి మనకు సంస్కృత చాటువులు లోకోక్తులపై వారి కొన్నింటిని తెనుగు చేయుచున్నది. మూలభావాన్ని తగిన భాషతో పొదివి, కుదింపు చేత భాషకు చిక్కదనం కూర్చి కుదురైన నడకతో విషయానికి ప్రాణంపోసి పద్యంలో నిలుపుతున్నారు చెవికి ఇంపైన నుడికారం పల్లెటూరువారు కాబట్టి కృత్రిమం లేకుండా అబ్బిఉన్నది. వీరు పదములలో జాతి సామ్యతపొందు పాటిస్తారు; తెనుగు పదాల నడుమ సంస్కృతం చొప్పించడం ఇదే చిన్నయసూరి భాషను వశ్య దర్చినది.

తెనుగునాట ఇంతకుముందే వాసుదేవుడు దట్టంగా అలముకొని పోయి ఉన్నవాటిని ఈయన చేపట్టకుండా ఉంటే బాగుండేది. పోల్చి చదువుకొని తన్ను మెచ్చులు తెచ్చుకొనేటట్లు చేయవలసిన అగత్యం ఏమివచ్చినది. 7. ప. చిన్నయసూరిది; 12. వ్యాఘ్రుడి; 28 (పని చేయునెడల దాసియు) 62. (తలమండు విషము ఫణికిని) సుమతిని; 10. (తమ ఉదకంబు వాహినులు ద్రావవిభంగి) భర్తృహరిని, "కవిత వరసికులకు చెప్పకుమ్మ మొకటి తలను వ్రాయుంగ వలదోయి. వలదు, వలదు" అన్న తెనుగు బాగున్నా. వేదం వేంకటరాయశాస్త్రి "అరసికాళి మోల సరసవాక్యముచెప్ప వదుట వ్రాయకలదు, వ దు" అన్నదానికి వన్నె ఎక్కువగదా.

ఇక సమానంగా ఉన్నవి :-72-

"గతము గూర్చిన తలపు వంగతయునాదు భావి గూర్చిన చింతయు ఫలము నీదు వయువేళాలదు వర్తమానమ్మే వచ్చి..." అన్న ఒమర్ ఖయ్యాం ధోరణి, దువ్వూరి వారిది చూడండి:- "గతము గతంబె యెన్నటికి కన్నులగట్టదు. సంశయాంధ సంవృతము భవిష్య దర్థము, వివేకవతీ, యొసవర్తమానమే సతత మనవ్య భోగ్యమగు సంపద..." రెండూ సరితూగుచు ఉన్నీగా వడుచున్నవి.

కవి ప్రస్తారంపుడు-ముందున్న కవితా జీవితం శోభావంతం. ఈ మూడు పుస్తకాల ప్రాప్తిస్థానం:-ఇందుమతీ ప్రచురణలు; సూర్యారావుపేట; ఏలూరు-2-534002.

త్రిలింగానాదము

[వానమామలై వరదాచారి, దాశరథి నారాయణరెడ్డిగారల కవితా సంకలనము. డెమ్మీ 1/8-62 పేజీలు; వెల రు 3/- ప్రచురణ : భారతీ సాహిత్య సమితి; కోరుట్ల; కరీంనగర్ జిల్లా.]

ఈ సంకలనం పేరుతోనే డాక్టర్ జి. వి. సుబ్రహ్మణ్యం గారు 'స్వరమేళ'లో అన్నట్లు, మూడు వేదాలను స్మృతికిదెచ్చి, పాఠ కుని ఒక అలౌకిక స్థాయికి తీసుకొనిపోతున్నది తెలంగాణా కవి త్రయం కళాప్రపూర్ణ వానమామలై వరదాచారి, కళాప్రపూర్ణ దాశరథి (కృష్ణమాచారి) డాక్టర్ పి. నారాయణరెడ్డి వారికి అస్థానకవులు, యీ స్థానానికి ప్రజాకవులు. సుకవి పోతన వారసు-వానమామలై (పోతానాగ్రణి) ప్రాచీన ఆర్యసం ప్రదాయానికి ప్రతినిధి; దాశరథి నైజాము రాకుమారిని ఎదిరించిన స్వాతంత్ర్యవీరుడు, పారసీ తెనుగు కలగలుపు రసాన్ని ఆవి ర్భావించే సాహిత్య తపస్వి డాక్టర్ నారా యణరెడ్డి నవ కవితాధురీణులు తోవచూపే సాహిత్య కళా రసి కుడు. వీరి ముగ్గురి కవితాప్రవంతులు ఆ వయాగలోవలె యీ సంపుటంలో సంగమించినవి.

ఆచారిగారి ప్రబంధ గౌరవము, దాశరథి అధునాతన రీతులు, నారాయణరెడ్డి కొత్త పాతల కలయిక ఒక ఓజస్సుతో రాయప్రోలు వారు అన్నట్లు "త్రివేణి దేవపాటల"తో తమ రసానుభూతులను చేర్చి అనుభవింపచేయగలిగిన మహాకవులు.

అన్నమంతా మాంచి గడ్డ పెరుగుతో ఇష్టభోజనం చేసి త్రేపగలిగిన ఓపికపోయింది-నేటి జనానికి అందువల్ల నాలుగు కూర లతో వివిధ రుచులతో మిష్టాన్నం తినడమే ఈనాటి చదువరులవిందు. ఈ అలవాటుకు అభిరుచికి అనుగుణంగా ఇప్పుడు సంకలనాలు వెలు వడుతున్నవి. పెద్ద పుస్తకాల చదువు పాతబడినది. ఈ సంపుటం ఆ తెలివో, వ్యక్తిగౌరవం విషయగౌరవంతో అలరారుచున్నది. ఎవరికి రుచించినదాన్ని వారు అనుభవించవచ్చు.

ఈ ముగ్గురు ప్రజ్ఞావంతుల పాకాల రుచిచూపి, నోరూరించే ఖండిక సంకలనాలు ఏరికూర్చి పాఠకులకు ఉపాహారం పెట్టుతున్నారు.

అడుగుజాడలు

[కుందుర్తి ప్రభృతులపై విమర్శ వ్యాససంకలనము : డెమ్మీ 1/8 120 పేజీలు; రు 3/-దొరకుచోటు : శ్రీనివాస సాహితీ సమితి; 1-1-336/38; వివేకనగర్; హైదరాబాద్-500020.]

సాహితీ సంస్థలు ఏర్పడి, తమ సభ్యుల రచనలు-నేను వేసినా-అలగా లవుగా అచ్చువేసి వెలువరించడం యీ యుగధర్మంగా ఉన్నది. ఇవి ఆత్మాంతర్యాలు; ఇవి పాఠకునికి భిన్నరుచులను భిన్న

శీర్షికలను రుచి చూపుతున్నవి. ఇట్టి ప్రశంసనీయ ప్రయత్న ఫలితమే ఈ సమీక్షా వ్యాససంకలనం. ఈ శ్రీనివాస సాహిత్య సమితి మంచి పలుకుబడి గౌరవ గలిగిన సాహిత్యపరుల చేతిలో ఉన్నది; ఎగుడు దిగుడులు లేకుండా సాగిపోగలదని విశ్వాసం.

కుందుర్తివారు వచన రచనలో అన్నిటా చాలిన మొనగాడు. కొత్తపోకడలను ఒక స్వకీయ వైచిత్ర్యంతో చెప్తారు. మొగమాటంతో మాటలు మింగరు. వీరు తమ వ్రాతలన్నిటిని కలిపి 950 పేరటల పెద్ద పుస్తకాన్ని వెలువరించినారు. దానిని గరుడ దృష్టిగా—18 మంది నిష్ణాతులు, తమ తమ దృక్పథాలతో కుందుర్తివారి రచనలను ఇందు వ్యాఖ్యానించినారు. ఈ రచయితల విభిన్న అభిరుచులను వారి కీర్తికలే ప్రకటిస్తున్నవి. ఈ వ్రాతలు కుందుర్తి వ్యక్తిత్వాన్ని కవితావేశాన్ని రచనా వైఖరిని సందేశ ఆదర్శాలను సభలిభ పర్యంతం వివరించి చెప్తున్నవి. ఒక్కకవి వ్యాసంగంపై ఇంత పెద్ద సమాలోచన జరపడం. ఆ యోచనలను ఒక గ్రంథ రూపం దాల్చింపడం ఈ ప్రచురణ ప్రత్యేకత.

రచయిత సరుకునుబట్టి లభించవలసిన సాహిత్య ప్రక్రియ గానే ఉన్నవి ఇవి. కీర్తిని వ్రాసేదానికి ఇదొక రూపాంతరం.

అశోకధర్మచక్రము

[ఛందోబద్ధమైన ఖండకావ్యం; కర్త: భాషా ప్రవీణ మన్నె నాగేశ్వరరావు; క్రౌన్ 1/16 52 పేరులు; వెల రు 2/–; ప్రతులకు: గ్రంథకర్త; నెహ్రూ జిల్లాపరిషత్ హైస్కూల్; అప్పికట్ల; గుంటూరు జిల్లా.]

ఈ ధర్మచక్రం బుద్ధునిదా? అశోకునిదా? (ఇది ఈ గ్రంథ కర్తకు సంబంధించినదికాదు మన సంవిధానకర్తలు లభించినారు, గ్రంథకర్త అనుసరించినారు.) సిద్ధార్థుడుకదా—బుద్ధుడైన తర్వాత మొట్టమొదటిసారిగా సారనాథలో (సారంగనాథవనం) ధర్మచక్రాన్ని ప్రవర్తింప చేస్తాననడి? అది మొదలు బుద్ధవిగ్రహానికి క్రింద చక్రం మలచబడుతూ వచ్చినది. అశోకుడు బౌద్ధాన్ని స్వీకరించి నప్పుడు దీనిని చేపట్టినాడు. ఇది నా ఊహ, పెద్దలు ఏమంటారో!

మన్నె నాగేశ్వరరావుగారి కవిత్వం అన్నిటా ఆంధ్ర ప్రబంధ సంప్రదాయబద్ధము. వసంతము—హంసలు—జలక్రీడలు — విరహాలు— శైత్యోపచారాలు—చనిపమయాలు—ఇవి ఈయన కవితా సామగ్రి. కళా పూర్వంగా ఉపయోగిస్తే అన్ని ప్రక్రియలూ సరస్వతికి సొమ్ములేగదా. వీటిని గ్రంథకర్త భాషలో భావంలో పాటిగా వాడినారు. శైలిలో మంచి వడిఉన్నది; సుడివారపు సొంపూ ఉన్నది. కాని, కథను అల్లిన తీరులో ముందువెనుకలు మారినవి. ఉన్నట్లుండి సందర్భశుద్ధి లేకుండా పాత్రల ప్రవేశపెట్టడం జరుగుతున్నది. అశోకుని భార్య కరువాకి అమె మెలులు ఇక్కడ అశోకుని యుద్ధానికి అంతగా అవసరం లేదు; అంటే కథను చాతుర కొంత లోపించిన దనాలి.

కృతి-పూర్వప్రబంధరీతిలో చక్కగా ఉన్నది.

జవాబులేని ప్రశ్న

[గద్యకవిత. కర్త: రావేపల్లి యోగేశ్వరరావు; క్రౌన్ 1/16 55 పేజీలు; వెల రు 2/ ప్రతులకు స్పందన సాహితీ సమాఖ్య— మ్యూ మునిసిపల్ క్వార్టర్సు—మచిలీపట్నం–521001.]

ఈనాటి అలవాటు చొప్పున వచనాన్ని పద్యంపాదిరి అచ్చు వేసిన కవితా సంపుటి—ఇది. కవికి కాలగతి తలపోతలవల్ల కలిగిన ఆవేశం ఉన్నదిగాని, ఒక్కొక్కచోట వచనంలో మాట చెప్పలేక మర్మ కవిత్వంలో పడుతున్నారు. "వెలుగు వెలుగు"లో శ్రీనాథుని కవి సమ్రాట్టు అంటారు; ఇప్పుడు ఈ మాట ఇంకొకరికివాడినా తగుయి కానేది? ఈ ఖండికలో కొందరు తెలుగు కవులపేర్లు ఇచ్చినారు. తనకు నచ్చిన వారినేగదా పేర్కొంటారు అనేమాట న్యాయమైనది కాదు. పేరుమోగిన రాయప్రోలు సుబ్బారావు, దువ్వూరు రామిరెడ్డి, జాషువాలను దిగవేయుడం సరసతకాదు. మొదలు లిస్టు ఇచ్చేటప్పుడు కొంచెం వస్తే కొనవడే ఇది.

"ఇంద్రధనుస్సు"లో (పవిత్రమన్న అంటారు) నల్లరంగుఉన్న దనడం ఊహాస్వాతంత్ర్యమే! "ఆకాంక్ష"లో జీవితానికి ఈతి బాధ అంటారు ఈ ఆరుబాధలు దేనికే గదా? కాడి ఒరిసికిసి కలిగేది అగ్రుపుండు—నెప్పుపుండు కాదు. కవి కృషికుడైనట్లు కనుపించదు.

ఇంగ్లీషు పదాలను వరుస ఇరికించడం (చాలా కవితలలో) గిరీశంశాస్త్రి అయినా, తెలుగులో ఆ పదాలకు తగినవి దొరకలేదు ఏ విధానంలోనైనా తెలుగుదనం పోకుండా ఉండటం మంచిది.

కవి మంచి పదికారం చవి చూడండి:— "అలసిపోయిన కను రెప్పలు నిద్రదేవతలను రప్పిస్తొన్నాయి"; "మాటలు మెలుగును కుమ్మ రిస్తుంటే మనసు చీకటి మసిని పూసుకుంటోంది" ఈ "టోంది" వర్తమానమో భవిష్యత్తో తెలియకుండా ఉంటున్నవి. ఈ కవి "మహాన్ని పంపాలి విజ్ఞానం రావాలి" అనడం సమిష్టిన యోచనాపరం. లేకుంటే—అణువిజ్ఞానం పుట్టించిన బాంబువలె, భస్మాసురుని లాగ శక్తివలె మానవాళినే తుదముట్టించదా?

"సమాజం"లో సంఘంపై మంచి విసురులే ఉన్నవి. "సమస్య ఏమిటో మీకూ నాకు తెలుసు" (ప్రత్యేకరణం సంపుగడా)లో కవి హృదయావేదన తెలుస్తున్నది. "మేధస్సులో చైతన్యపు పాదదాలు

పూయించే విహారసంధుల్ని వ్యాపరాదు" అన్న ధర్మాదేశం రచయిత సంస్కారాన్ని సూచిస్తున్నది.

తరతరాల తెలుగువెలుగు

[డాక్టర్ సి. నారాయణరెడ్డి; క్రౌన్ 1/16; 43 పేజీలు; (వ్యాఖ్యావాది విషయం ముందుపేజీలలో పరికొన్ని పేజీలు); వెల: రు 3/-; ప్రచురణ: స్పందన సాహితీ సమాఖ్య; 23/182E; న్యూ మునిసిపల్ క్వార్టర్సు, మచిలీపట్నం - 521001.]

ఈ చిన్న పుస్తకము రూపకాన్ని-ఆంధ్ర కవితాశిల్ప తపస్వి-డా. సి. నారాయణరెడ్డిగారు, ప్రపంచ తెలుగుమహాసభలలో ప్రదర్శింపచేసే దానికి వ్రాసినారు. దీనిని రసవత రంగా ప్రదర్శించి ఆ తెలుగు పండుగలో కనులకు వీనులకు విందుగూర్చినారు.

యక్ష కన్యలు కథాగానంగా-ఆంధ్రుల సమగ్ర చరిత్ర గీతంగా, పద్యంగా, జంగం కథగా — జనమేజయ బ్రాహ్మణం మొదలు ఆ నవీన లోకభవనము పాడి, ప్రసంగింపజేసినారు. "లటు పాట్ల తీవ్ర తమిలు ద్రావ్య కటకమ్ము కర రణమువంగ బిట్టి రతొరలల్" అంటూ ఆ సభా వేదికపై ఆంధ్ర కీర్తి నాటకం ఆడించినారు.

పదబంధ చతుర కళా రసికుడు — నారాయణరెడ్డి "ఆంధ్ర సంస్కృతిమణి గన కాంతులు అంబరాల వర్ధింప" జేసినారు. "ఇట్టి ఆంధ్ర చరిత్ర సంస్కృతి సాహిత్యవీధులు" నవ కాంతుల వెలుగుల్లో దీపమాలిక" చివరన ఆంధ్రమాతకు హారతి ఎత్తించినారు.

తెలుగు బిడ్డ కండలు కదిలించి రంజిల్ల చేయించే వీర రసము, ఇపుడు కరిగిపోయేటట్లుచేసే సాహిత్య సంపదలు, దాల రంజించే గేయకారుల సంగీత వారాశి అలవంటు తన్మయుల చేసిన కీర్తి, పులకెత్తె తీరున వ్రాసినారు-రెడ్డిగారు. వ్రాతకు జీవం పోసినట్లు ఆ పఠనలో ఆడించినారు.

ఇది ఆంధ్ర సంగ్రహకీర్తి గీతిక.

— శ్రీ మదుపూరు కోదండరామరెడ్డి

రెండు లఘుకృతులు

[1. సప్తదినాధిపస్తవము — నవగ్రహమంగళ స్తోత్ర సహితము. రచయిత విద్వాన్ శ్రీ బులుసు-వెంకటేశ్వరులు, ఎం. ఏ. వెల 1 రూ. పుటలు 15. ప్రాప్తిస్థానం తెలియదు.]

[2. తేనె సోనలు — (జానపదగేయ సంకలనం) సంకలన కర్త — శ్రీ బొల్లపు-నారాయణస్వామి, గాయత్రి ప్రచురణలు, ఉ. కొత్తపల్లి, డోన్ తాలూకా, కర్నూలు జిల్లా, క్రౌను 49 పుటలు, వెల సాధారణ ప్రతి రూ. 3 లు. లైబ్రరీ ఎడిషన్ రూ. 5 లు. ప్రచురణ ప్రకాశకులకు వ్రాయవలెను.]

1. ఆదివారం మొదలు ఏడు వారాలకూ సూర్యాది సప్త గ్రహాలు అధిపతులు, రాహు, కేతువులతో కలిసి నవ గ్రహాలు. ఇవి పేరుకు సప్త దినాధి పస్తవమైనా రాహుకేతువుల ప్రార్థనలుకూడా ఇందులో చేర్చబడినవి. చివర నవగ్రహమంగళాష్టకం చేర్చబడింది. ఇది అనువాదమో స్వతంత్ర రచనయో తెలియదు. బహు గ్రంథకర్తలై మంచి కవులుగా ప్రఖ్యాతి గడించిన వేంకటేశ్వర్లు గారి కవితాధార యిందులో ధారాళంగా ప్రవహించింది. అందరికీ సులభగ్రాహ్యమై ఉన్నది. నవ గ్రహమంగళాష్టకం చివర సంస్కృత శ్లోకమూ, దాని అనువాదమూ ఉన్నవి. తెలిగింపు మూలానికి అనువాదానికి సిద్ధంగా సాగింది —

మూల శ్లోకం —

"ఆరోగ్యం సవితా తనోతు భవతా మిందుర్యశో నిర్మలం
భూతిం భూమిసుతస్సుధాంశు తనయః ప్రజ్ఞాం గురుర్గౌరవమ్
కావ్యః కోమల వాగ్విలాసమతులాం మందో ముదం సర్వదా
రాహుర్బాహుబలం విరోధిశమనం కేతుః కులస్యోన్నతిమ్."

ఆంధ్రానువాదం —

రవి యారోగ్యము దివ్యకీర్తి శశి యు
ర్వ్యంబుల్ ధరిత్రీజుఁ డిం
దు ప్రజ్ఞన్ గురుఁడున్ సురారిగురుఁ డ
త్యంతంబు సంప్రీతి గా
రవమున్ గోమల వాగ్విలాసమును శ
ఖ్యాయుః దానందన
శ్రీని పంచోన్నతి సుందరాహువులు ప్రీ
తిన్ గేతువుల్ గూర్పుతన్.

2. సహజంగా కవులై, రచయితలైన బొల్లపు నారాయణ స్వామిగారు ఎన్నో గేయాలు, వ్యాసాలు, నాటికలు, కథలు వ్రాశారు. ప్రాచీన వచన వాఙ్మయంపైని, జానపదగేయాలపైని ఆసక్తి ఎక్కువ. ఆయన ఎంతో శ్రమపడి సంపాదించి సంస్కరించి 'గ్రామీణగేయ'నాన్ని ఇదివరకే ప్రకటించారు. ఇపుడు ఇరవై మూడు జానపద గేయాలను సంకలనంచేసి 'తేనె సోనలు' అనే పేరుతో ప్రకటిస్తున్నారు. జానపదగేయాలు చాలావరకూ ఎంతో మధురంగా ఉంటాయి. వాటికి ఈ పేరు తగి ఉన్నది.

జానపద గేయాలనుగురించి పరిశోధనచేసి ఉస్మానియా విశ్వవిద్యాలయాంధ్ర శాఖాధ్యక్షులు బి. రామరాజుగారు డాక్టరేటు

పొందారు. హరి ఆదిశేషువుగారు తెలుగు భాషాసమితి బహుమతిని పొందారు. ఆచార్య శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు పరిశోధనలు జరిపారు. ఏ ఆత్మీయులైన కర్తలుకూడా ఈ విషయమై ఎంతో ఆసక్తిచూపి వీటిని ప్రచురించడం సంతోషించదగినది. జానపద గేయాలపై ఉత్సాహాన్ని వృద్ధిచేసిన ఆచార్య గోపాలకృష్ణమూర్తి గారికి ఇది అంకితం కావడమున్నూ మెచ్చదగినది.

'ఈ సంపుటిలోని జానపదగేయాలు అనంతపురం, కర్నూలు, మహబూబునగరము మండలములలోని' అని నారాయణస్వామిగా రంటున్నారు. ఇందులోని 'పుట్టింటికి' అనే శీర్షిక ఉన్న గేయం అర్ధశతాబ్ది క్రిందటే కోస్తాజిల్లాలలో ప్రసిద్ధంగా ఉంది. 'వెంకటసుబ్బి' శీర్షికలోని గేయం 'మోహనరంగ' పదంగా తెలుగునాట అంతటా వ్యాప్తమై ఎప్పుడో గ్రామఫోన్ రికార్డులకు ఎక్కింది. నేను చిన్నప్పుడు విన్న పాటలివి. మరికొన్ని గేయాలుకూడా దేశవ్యాప్తమైనవి ఇందులో ఇక్కడివని ఉంటే ఉండవచ్చును కూడా. ఈ సంకలనంలోని గేయాలన్నీ కొత్తవి అని శ్రీ శ్రీపాదవారి అభిప్రాయం. (ము. అం:) ప్రసిద్ధమైన గేయాలు రెండింటినిగూర్చి తెలిసినది చెప్తాను. అందువల్ల 'అన్నీ కొత్త' అనుకోవడం సరికాదేమో అని నాకు తోస్తున్నది. ఈ పుస్తకంలో ముద్రితాలైన గేయాలకంటె వాటి వాడుక రూపాలే ఇంపుగా కానవస్తున్నవి.

'పుట్టింటికి' (పుట 31) గేయానికి అవతరణికలో అత్తవారింటినుంచి పుట్టింటికి వెళ్ళడానికి భర్త అనుమతి కావాలన్నారు. కాని, మన సంప్రదాయాలనుబట్టి అత్తమామల అనుమతి అంతకంటె ముఖ్యం. ఇంత అధికారాన్నిబట్టిచూస్తే ఆడబడుచు అనుమతి అన్నిటికంటె ముఖ్యమైనది. వాడుకలో ఉన్న గేయంలో ఆడబడుచే అనుమతి విధిస్తున్నది. ఆ గేయం ఇంతవరకు ఏకసంతతంగా ఉంది. ముద్రితగేయంలో కొంతభాగం లోపించింది. అత్తింటి కోడలు ఉదయాన్నే పళ్ళు తోముతూ ఉంటే అన్నలొచ్చిన వార్త తెలిసింది.

'పళ్ళు తోమే పాప చన్నీళ్ళ పాప
మీ అన్న లొచ్చేరు పళ్ళ చాలించు'

ఈమాట వినగానే ఆ ముద్దు

'ఏదేవి అన్నల్లు ఎంతదూరాన ?'

అని అంటూ పోయి

'ఏడుగురు బండ్లను కాలించుకొని
ఏమిరా అన్నయ్య యిన్నాళ్ళకని'

ఆతిథ్యం చేసేవేమని ప్రశ్నగా చూస్తే, ఈ

'చేసుకోతలవుంది చెప్పించలేదు'

అని సమాధానమిచ్చి, అనుమతి తీసుకుని తనతో పుట్టింటికి రమ్మని ఆహ్వానంతో పిలుస్తాడు. ఆమె మామగారి దగ్గరకు వెళ్ళి

'పచ్చకుంకుమపీట ఓ మామగారా !
మా అన్న లొచ్చారు పంపుతారా ?

అని అడిగితే ఆ మామగారు

'అడిగేమి నేనెరుగ మీ అత్త నడుగు'

అని అంటారు. అత్తగార్నడిగితే బావగార్నడగమంటుంది. అతని దగ్గరకు పోయి

'పెద్దిల్లు దిద్దేటి పెదబావగారా !
మా అన్న లొచ్చారు పంపుతారా ?'

అని అడిగితే అతడు

'అడిగేమి నేనెరుగ మా చెల్లినడుగు'

అని అంటాడు. ఆడబడుచు నడిగితే

'ఎత్తుకో బాలుణ్ణి ఎక్కు సవారీ'

అని ఆమె అనుమతి నిస్తుంది. మధ్య మధ్య ఎందరెన్ని అనుమతులు అడిగి పొందవచ్చు. చివరి నిర్ణయం ఆడబడుచుదే! ఇతరులను అడిగే టప్పుడు ఆ తిప్పలో మరిది, చెల్లెలుకూడా ముద్రితగేయంలో చేర్చబడ్డారు. కాని, వాళ్ళు వాడుకలో ఉన్న గేయంలో లేరు. వాళ్ళ అనుమతి అనవసరం. 'వెళ్ళివస్తాను' అని వాళ్ళతో చెప్పడమే సముచితమూ, సంప్రదాయమున్నూ.

మోహనరంగ పదానికి 'వెంకటసుబ్బి' శీర్షిక ఎలావచ్చిందో తెలియదు. గేయంలో ఆ పేరు కానరాదు. వాడుకలో ఉన్నదే ఎంతో రమ్యంగా ఉన్నది. ముద్రితప్రతి—

'కోట దాటి పేట దాటి
ఘనమైన అడవి దాటి
పెద్దరాళ్ళ గోయిమీద
ఎక్కి వచ్చి సెంప తగిలెనే గదరా' (పుట. 34)

వాడుకలో ఉన్నవి —

'గట దాటి పుట్ట దాటి
ఘనమైన వనముదాటి
అవి దాటి అడవి దడితమిగదరా !
ఓరో మోహనరంగా'

వాడుకలో ఉన్నదే సరళంగాను, ఇంపుగాను ఉన్నది. ముద్రితగేయంలో మధ్యలో పదములూడా మారిపోతున్నవి. ఎంతో మధురంగా ఉంది

'ఏకు నాకూ బోడు అయితే
మల్లె పూలా తెప్పకట్టి
తెప్పమీద తేలిపోదాం గడరా !
ఓలే మోహనరంగ'

వంటి చరణాలు ముద్రిత ప్రతిలో కనబడవు పుస్తకంలోఉన్న గేయంలో కొన్ని చరణాలలోఉన్న భాషకూ, ఇతర చరణాలలోని భాషకూ చాలా వ్యత్యాసం కానవస్తున్నది.

నారాయణస్వామిగారు తమకు లభించిన రీతిని వీటిని పరిష్కరించి వుండవచ్చును. కాని జానపద వాఙ్మయంలో ఎంతో కృషిచేసి, దీన్ని ప్రకటించిన పరిశోధకులయినా, తమ ప్రస్తావనాదుల్లో వీటిని గురించి కొంత చెప్పివుంటే బాగుండేది. ఇంతకూ సంకలన కర్తల ప్రయత్నం ప్రశంసించదగింది.

ఇది అందరూ చదువుకొని ఆనందించదగిన పుస్తకం. కాబట్టి ముద్రణ స్పష్టంగా ఉంటే ఇంకా ఎంతో బాగుండేది

— "ఆంగీరస"

సాహిత్యవ్యాసమాలు

[రచన : శ్రీ వై. వి. యస్. యస్. యన్ మూర్తి ఎం.ఎ. పుటలు : 59 ప్రతులకు : ఆంధ్ర ప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు రాష్ట్రపతిరోడ్డు సికిందరాబాదు. వెల : రు 3-00.]

వినరా సుమతీ

[(సుమతీ శతకానికి సుజనరంజనీ వ్యాఖ్య) రచయిత : డా. వి. వి. యల్. నరసింహారావు. ప్రతులకు : స్పందన సాహితీ సమాఖ్య. 23-182-ఇ. మ్యాచువ్యవల్ క్వార్టర్సు, మచిలీపట్నం. పుటలు : 60 వెల : రు 2-00.]

సాహిత్యంయొక్క స్వరూప స్వభావాలను ఆవిష్కరించి చెప్పే గ్రంథాలు సాహిత్యవ్యాసాలు. ప్రాచీనాధునిక కవుల కావ్యాలు విశ్లేషించే గ్రంథాలనుగూడ సాహిత్య వ్యాసాలనే అంటాం. అయితే యీ పుస్తకంలో రెండింటికీ సంబంధించినదికాదు అలా అని పూర్తిగా భిన్నమూ కాదు. ఇందులో సాహితీపరుల వ్యాసాలున్నాయి. ప్రక్రియాపరమైన వ్యాసాలుకూడ వున్నాయి. కాబట్టి యీ గ్రంథంపై రెండు నిర్వచనాల సమాహారం.

ఇందులో ఆరువ్యాసాలున్నాయి. రచయిత హిందీభాషలో గూడ విశిష్టులవడంచేత తనకున్న తెలుగు సాహిత్యాభిమానంతో పోల్చి కబీరుల ప్రజాకవితలోని సామ్యవైషమ్యాలను మొదటి వ్యాసంలో వివరించారు. రాజుల మెప్పుకోసం రచన చేసేవారు రాజకవులవుతే, ప్రజాభ్యున్నతికి కవనంచెప్పే కవులు ప్రజాకవులని భావం. ఉత్తర హిందూస్థానంలో కబీరు, ఆంధ్రదేశంలో వేమన సంస్కరణ శీలురు. వారి జీవిత సాహిత్యాలను రచయిత తౌలనాత్మకంగా సముచిత లక్ష్యాలతో చూపించారు అయితే భాష విషయంలో రచయితే చెప్పుకున్నట్లుగా వ్యావహారికాన్నే స్వీకరించినా దానికైనా నియతి వుండాలికదా! జీవితంను, వాదంను, బ్రహ్మంను - ఇత్యాది పదాలు 'ఇతో భ్రష్టస్తతో భ్రష్ట' అన్నట్లున్నాయి. విశ్వజనీనత కొరకు కృషిచేసిన ఈ మహనీయుల వ్యాసం గ్రంథంలో మొదటగా చెప్పటం మనోహరం. శతక సాహిత్యంలో పౌరాణికాఖ్యానాలు అనే రెండోవ్యాసం రచయిత పరిశోధనా పటిమకు ప్రతీకగా వుంది. అసలు శీర్షికలోనే నవ్యత వున్నది. తెలుగు శతకాలు సంస్కృత ప్రాకృత శతకాలకు భిన్నమైనవి అన్న భావాన్ని విస్తరిస్తే బాగుండేది అలాగే వేమనగారి సేతునిర్మాణానికి సంబంధించిన పద్యాన్ని కూడ వ్యాఖ్యానిస్తే అపోహలకు తావుండదు. ఈ వ్యాసంలో బహుళ ముద్రణల దోషంవల్ల కావచ్చు. చివరి మూడు పేరాలు పునరుక్తి దోషానికి గురి అయ్యాయి.

మూడవవ్యాసం అయిన వీరేశలింగం పంతులుగారిని గూర్చిన వ్యాసంలో చారిత్రకత్వం సంపూర్ణంగా వెల్లడికాలేదు. శీర్షికలోవున్న గాంభీర్యం వ్యాసంలోలేదు. తొందరలోచేసిన రచన. ఆధునికాంధ్ర సాహిత్యంలో దేశభక్తి కవిత అనే వ్యాసంలో శీర్షికలో నూతనత్వం లేకపోయినా విధానంలో విశిష్టతవుంది. చిలకమర్తివారి ప్రసిద్ధమైన "భరతఖండంబు చక్కని పాడియావు" పద్యం, రాష్ట్రాభిమాన కవితలో "మా తెలుగుతల్లికీ మల్లెపూదండ" వంటి గేయాలు వదలివేయ దగ్గవికావు. రచయిత విస్మరించారు. ఈ వ్యాసంలో యిచ్చిన ఆంగ్లకవుల సూక్తులు చాల సందర్భోచితంగా వున్నాయి. ఆధునిక తెలుగు సాహిత్యంలోని నవ జీవిత దర్శనం గూడ ముచ్చటగా వున్నది. తిరుపతివెంకటకవులనుగూర్చి చెప్పిన ఆఖరు వ్యాసంకూడ దాదాపు పోషకంగా వున్నది. నాటినుండి నేటివరకు తిరుపతివెంకటకవులుగారి కవుల విద్వత్ప్రతిభను పంచి లక్ష్యాలుగ యిచ్చారు. భారతాంధ్రీకరణమే పెద్ద తిరుపతివెంకటు అన్నవారి భావంలోని భావం స్ఫూర్తి దృష్టికి గోచరించదు. పూర్వకవుల కవితలో వున్నంత ఉదాత్తత ఈ కవులలో లేదని చివరగా మీరు పలికిన విసురు సహృదయులలో ఆలోచన రేకెత్తించకపోదు. ఇంతవరకు చిత్తశుద్ధి, పాండితీ పటిమగల యిలాంటి రచయితలు తమ కృతులతో ఆంధ్రభాషామతల్లిని సంపన్నం చేస్తున్నందుకు అభినందనీయులు.

★

"శతశ్లోకేన పండితః" అన్నది సంస్కృతసూక్తి. దీన్ని ఆంధ్రీకరించుకుంటే నూరు శ్లోకాలు చెప్పినవాడు పండితుడనవచ్చు.

ఆ మూడు పద్యాలను మాడుకోవాలంటే పండిత పామర జనరంజకమైన శతకాలను చేపట్టాలి. కుమతులను సుమతులను చేసేది, తెలుగునాట అత్యంత ప్రజాదరణ గలది సుమతీ శతకం. ఆ శతకమే నిదర్శనం. వేరే భాష్యాలక్కరలేదు. కాని డాక్టరుగారివంటి పరిశోధనా జిజ్ఞాసువులు యింకా సుమతీ శతకంలోని సారభూతము ధర్మమర్మాలను విప్పి చెబుతుంటే మనకింకా ఆనందదాయకమేగదా! వీరు సుమతీ శతకంలోని మధుర శబ్దాలను సర్వజన మనోరంజకంగా వివరణాత్మకంగా 'ఆంధ్రభాషా మోదమును గూర్చు' అందించారిటీవల. రసరాజమైన శృంగారానికి కొంచెం ముసుగు వేయటం "కామి గానివాడు మోక్షకామి గాడు" అన్న మాటకుపబలకంగా వున్నది. సుమతీ శతకకర్త చెయ్యని శీర్షికల విభజన వీరు చేసుకోటం చాల క్రమబద్ధంగా వున్నది. విధి నిషేధాలు, సుజన దుర్జన లక్షణాలు, విద్యాప్రశస్తి, అధికారుల మదాంధత, విత్తం ప్రభావం, కాముక ప్రవృత్తి, స్త్రీతత్త్వం, శృంగార రసజ్ఞత, పురుషార్థ ప్రాధాన్యం జనిపిల్లవాడికి కూడ అర్థమయ్యే కమ్మని తేటతెలుగు సమీకారంతో వివరించారు. ఉపరగా సుమతీ శతకకారుని అభ్యుదయ దృక్పథాన్ని ప్రశంసిస్తూ నేటి సామాజిక రీతినీతులను విశ్లేషించి చూపారు. స్త్రీ జన ప్రవృత్తిని వివరించడంలో రాస్తుగారు సుమతీ శతకకర్తకన్న మిన్నగ ప్రతిభావంతంగా తన పాత్రను నిర్వహించారు.

సుమతీ శతకంలో ఒకచోట "అక్కరకురాని చుట్టము" అని మరోచోట "కలిమైనను బంధుజనుల కడకేగకుమీ" అన్నాడు అందులోవున్న వ్యవహార వ్యాసాత్మ్యాన్ని వీరు గమనించి వివరించింది. బద్దెనకవి తెల్పిన హితులకు లౌకిక పారలౌకిక సేతువు నిర్మించి వీరు పరోన్ముఖులైనారు. బద్దెన "కరణము సాధై యున్నను" అన్న పద్యంలో కరణాలను ధ్వన్యంతరంగా దుష్టులని చెప్పిన దానిని వీరు ఆత్మరక్షణకోసం అని సమన్వయించడం సహేతుకంగా తోచదు. బద్దెన 'కోమలి'ని తెగడి కులకాంతను పొగిడాడు. ఆ రెండు పదాలను వ్యత్యాసంలేదు. కోమలి శబ్దమన్న 'వేశ్య' పర్యాయ వాచకం ఎక్కడైనా ప్రయోగిస్తే బాగుండేదేమో! "పరుసము వినుముకొరకే" అన్న పద్యంలోని చివరి రెండు పాదాలకు వ్యాఖ్యాత చేసిన జాతికము సుజనంగా వెలిభావిస్తే యింకా బాగుండేది. భోగలక్షణంలో "జని పెగ్గయ్య" అన్న పదంపట్ల వీరిచ్చిన వివరణ చాల ఆహ్లాదకరంగా వుంది. ఒక మాటలో చెప్పాలంటే మని ప్రాశస్త్యం వారి గ్రంథం చదువుతున్నట్లు అనుభూతిని అందించారు సుజనరంజనీ వ్యాఖ్యాత.

"వినదగు నెవ్వరు చెప్పిన" అన్న సుమతీ శతక కర్త పలుకు ఈ వ్యాఖ్యానానికి వర్తించదు. పండిత ప్రకాండులైన వీరి వాణి 'వినదగు నెంతయు జెప్పిన' అన్న రీతిలో సహృదయులకు అప్పు తార్పవలసి వున్నది. రసజ్ఞ శేఖరులైన వీరింతటితో ఆగక మన శతక వాఙ్మయంలోని మరికొన్ని ఆణిముత్యాలవంటి గ్రంథాలని అందిస్తారని ఆశిద్దాం.

"విద్వానేవ విజానాతి విద్వజ్జన పరిశ్రమమ్" యన్నట్లుగ 'యువభారతి' కోవలో ఇట్టి గ్రంథాలను వెలువరిస్తున్న స్పందన సాహితీ సమాఖ్య వారినిగూడ యీ సందర్భంగా అభినందించాలి.

వి మ ర్శి ని

[(వరంగల్లు స్నాతకోత్తర విద్యాకేంద్ర తెలుగు విభాగపు పరిశోధన పత్రిక) పుటలు: 134 మూల్యం : రు. 10 00 సంపాదకులు : శ్రీ కేతవరపు రామకోటిశాస్త్రిగారు, తెలుగు శాఖాధ్యక్షులు, ప్రచురణ: తెలుగుశాఖ, పి. జి. సెంటరు, వరంగల్లు (ఆం. ప్ర.)]

నాటినుండి నేటివరకు మనకు అనంతమైన గ్రంథ సాహిత్య మున్నదిగాని, దాని గుణదోషాలను విప్పిచూపే విమర్శనా గ్రంథాలు విరళం అనే చెప్పవచ్చు. ఆ వున్నవైనా "పదచ్ఛేదః పదార్థోక్తిః విగ్రహో వాక్యయోజనా ఆక్షేపస్య సమాధానమ్ వ్యాఖ్యానం షడ్విధం మతమ్" అన్నట్టి వ్యాఖ్యాన ప్రాయమైనవి, విమర్శకులనే వారి పాక్షిక ప్రవృత్తులకు ప్రతిబింబంగా నున్నటివీ. ఉన్నత పరిశోధనా ముముక్షులకుత్తమ సాహితీ సౌరభాలనందించే యీ 'విమర్శిని' ప్రాదుర్భావం ఆ లోటు పాట్లను తొలగించేదిగా గోచరించడం ఆనందదాయకం; అందరికీ అమోదయోగ్యంకూడ. వరంగల్లు నగర స్నాతకోత్తర విద్యాకేంద్రపు తెలుగు శాఖవారు వెలువరించిన యీ పత్రిక 'లోపారసి' చూడగా "వాణీ వాయింప మొగిన వీణ మీద" పాడిన సరస స్వరాలిందులో రసజ్ఞులకు విందుగా వున్నవని నిస్సందేహంగా అనవచ్చు.

"విరచించినత్రి పుట్టని పురుషుని నడుపులు ప్రకాశములు గావు" అనే యుక్తిభాషణము లక్ష్యంగా చేసుకుని సాహిత్య నిత్య సత్య ప్రతిష్టిత ఆచార్యవర్యులు రూపొందించిన ఆయుదు ప్రామాణిక వ్యాసాలిందులో "సాహిత్య ప్రక్రియలలో ప్రయోగాలు చేసినంత మాత్రాన ప్రయోగ విజ్ఞానం కాదనటంలేదు" అని సందేశం అందించిన వైస్‌-ఛాన్సెలర్‌గారి భావాలు ప్రభావంగా భాసిస్తున్నాయి. ఉత్కృష్టమైన పరిశోధనాత్మక వ్యాసాలు మాత్రమే ప్రచురించినప్పటి సమాలోచనాలు వెంకొన్నిటిపై ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షుల ఆకాంక్షకు అక్షరరూపాన్నిచ్చేవిగా వున్నాయి.

ఆధునికాంధ్ర కవితా స్వరూపాన్ని వీక్షించిమాపే వ్యాసాలవి విహంగవీక్షణంతో దివ్యవాణితో ఆరంభించబడ్డ మొదటి వ్యాసంలో ప్రశస్త్య

కవితాతత్వాన్నెక్కువగా వునికి పుచ్చుకున్న తెలుగు సాహిత్యంలోని నవ్యతను సుప్రసన్నాచార్యులవారు సునిశిత ప్రజ్ఞాపాటవంలో ఆవిష్కరించారు. పాశ్చాత్య సంస్కారము, స్వాతంత్ర్యోద్యమం, క్షీణప్రబంధ యుగ శైథిల్య కవనానికి జవనాన్ని కూర్చటం, పతితజాతియాత్మ పునరుద్ధరణ. ఈ నాలుగు లక్షణాలు నవ్యకవితకు బహిరంతర కారణాలు, ప్రేరకాలు అని వీరిభావన. నవ్య కవితానాటకానికి నాందీగీత మాలపించిన గురజాడ, రాయప్రోలు వారల బహిరంతర వ్యక్తులను వీరు బహిర్గత మొనర్చిన తీరు ఎంతో మతి ప్రతిభా సమన్వితంగా వున్నది. చక్కని తార్కికశక్తి, సాంప్రదాయలక్ష్య స్వీకారం, చిక్కని పాండితీ ప్రకర్షతో గూడిన వీరి వ్యాసం సహృదయ నైవేద్యంగా వున్నది. జ్ఞాన విజ్ఞాన జిజ్ఞాసకోసం విస్తరింపబడ్డ రాయప్రోలు వారి కావ్యతాత్వికతను మధుర మనోజ్ఞంగా దర్శింపచేశారు. నవ్య కవితలో సంగీత సాంగత్య లక్షణాల నిక్షేపించిన బసవరాజు, పండూరి, విశ్వనాథవారి రచనలను రసహారమ్యంగా అభివర్ణింపబడ్డాయి. గురజాడలో వ్యక్తిదగ్గర ప్రారంభమై, రాయప్రోలువద్ద దేశానికి విస్తరించి, అబ్బూరి రచనలలో విశ్వ జనీనత నందుకొన్నది నవ్యకవితా వస్తువన్న వీరి వ్యాఖ్య సముచితంగావున్నది. దువ్వూరివారి స్వాతంత్ర్య రథానికి వీరొసగిన వ్యాఖ్యానం వీరి పరిశోధనా పటిమకు ప్రతిబింబం.

నవ్య కవితలో స్పష్టాస్పష్టంగావున్న భావరేఖల స్వరూప స్వభావాలను అత్యుత్తమ భావ బంధురంగా వివరించారు రెండవ వ్యాసకర్త శ్రీ చేతవరపు రామకోటిశాస్త్రిగారు. ఎంతో సూక్ష్మేక్షికతో సందర్శింపబడిన యీ వ్యాసంలో ఖండ కావ్యాలు, భావకావ్యాలతోలనాత్మక సమీక్ష గావింపబడి రసకావ్యస్వరూపం చూపింపబడ్డది. ఖండ కావ్యము భావకావ్యముకాదు. రసకావ్యం భావకవిత్వం కావచ్చు. కాని భావ కవిత్వము రసకావ్యము మాత్రం కాదు. అన్న వీరి భావం ఆసక్తిదాయకంగా, పరిశీలనాత్మకంగావున్నది. ఈ వ్యాసంలోగూడ రాయప్రోలువారి భావకవితా దర్శనం స్పష్టరేఖలతో చిత్రించబడ్డది. పాశ్చాత్య భావనమైన 'రొమాంటిసిజమ్' లక్షణాలను వివరించి దాని పౌరస్త్యత కృష్ణశాస్త్రివంటి అనంతర భావకులలో విస్తారం అంటారువీరు. భావకవిత్వాన్ని భావ వాద మార్గానికి మరలించిన విశ్వనాథ, భౌతిక మార్గానికి మరలించిన శ్రీశ్రీ గారిలోని అంతరాలనేకంచేసే ప్రయత్నంలో యీ వ్యాసకర్త సఫలీకృతులైనారనే చెప్పవచ్చు. కమ్యూనిజం లక్ష్యం అభ్యుదయమేనని సంప్రదాయం, అభ్యుదయం అన్యోన్యసంబంధములని వీరుచూపిన ఉపపత్తులు వీరి యువలోకనా ప్రదర్శనకు చక్కని నిదర్శనంగా వున్నాయి. ఆధునికాంధ్ర సాహిత్యంలో వారివురూ వ్యాస, జైమినులన్నమాట పదుగురుకీ నచ్చేదే. గురజాడవారి ముత్యాల సరాలలో యిమిడిన మార్దవం సౌందర్యం గోచరించవన్నమాట అంత సమంజసంగా లేదు. సాహిత్యంలోగూడ ప్రాముఖ్యం పొందవలసినవే అవి. విశ్వనాథవారి గిరికుమారుని ప్రేమ గీతాలలోని భావవైశిష్ట్యాన్ని అన్నిటికన్న మిన్నగ సమగ్ర స్ఫూర్తితో యిచ్చారు రచయిత. తెలుగు సాహిత్యంలోని భావ కవిత్వం విశుద్ధ భారతీయ తత్త్వ విజ్ఞానం ద్యోతక మవుతుందనే వీరి వక్కాణ అర్థవంతంగా వున్నది. ఆత్మాశ్రయ కవిత్వాన్ని నవ్య భావకవితగా అభివర్ణించి అందులో వైయక్తిక ప్రతిభ, ఆత్మీయతా ముద్ర కారణంగా సామాజిక నీతి స్వల్పమంటారు. అందుకే "కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికే బాధ" అన్న మాట పుట్టిందేమో!

భావ కవిత్వానికి మలిదశ అయిన అభ్యుదయ కవిత్వపు తీరు తెన్నులను శ్రీశ్రీగారి అంతర్ముఖీన స్వరూపంతో జోడించి, తమ వతి వ్యాసంలో సహృదయహృద్యంగా చెప్పారు ఈ రచయిత. ప్రపంచ చరిత్రలోని వస్తు వైలక్షణ్యాలు అభ్యుదయ కవితకు సృజన హేతువు లంటారు వీరు. నవ్యాంధ్ర కవితలో భావ కవిత్వాన్ని అంతర్ముఖీనాను, అభ్యుదయ కవితను బహిర్ముఖీనాను భావించారు. వ్యక్తి వైలక్షణ్యానికి తార్కాణమైన సంప్రదాయకవితకు, సంఘజీవిత రీతికి ప్రాధాన్యమైన అభ్యుదయ కవితకు వీరు చూపిన సామ్యవైషమ్యాలు యెంతో మేధోద్దీపకంగా వున్నాయి. ఆదర్శ దర్పణంలో రెండూ వొకటే గనుక నేటి అభ్యుదయ కవులు చారిత్రికావగాహనతో మానవతా వాదాన్ని నాటక రూపంలో నిర్మాణంచెయ్యటానికి సిద్ధపడితే అభ్యుదయ సాహిత్యానికి మహోన్నతదశ అనే వీరి యాకాంక్ష పదేపదే కుళ్ళిన సమాజాన్ని పరిశీలించే నేటి అభ్యుదయ కవులకు కనువిప్పు కలిగించవచ్చు.

ఈ గ్రంథంలోని నాలుగోవ్యాసంలో మాదిరాజు రంగారావుగారు శ్రీశ్రీగారి మహాప్రస్థానానికి ప్రేరక శక్తులను ఆనాటి ప్రపంచ పరిస్థితుల నాధారంగా చేసుకొని సమీక్షించారు. రాయప్రోలు వారు సంప్రదాయ జగత్తులో అభినవులు, గురజాడ ఆధునిక జగత్తులో అభ్యుదయ కవియనీ వీరి ప్రభావం సర్వసమగ్రత శ్రీశ్రీగారితో వుండటం సహృదయహృద్యంగావుంది. శ్రీశ్రీగారి అపూర్వ వ్యక్తిత్వంలోని ఒక ముఖాన్ని మాత్రమే చూపిన వీరు తక్కిన ముఖాలనుగూడ త్వరలో సహృదయులకు దర్శింపజేస్తారని చిన్నదైన యీ వ్యాసాన్నిబట్టి అనుకోవాలి. చివరి వ్యాసంలో డాక్టరు జి. వి. సుబ్రహ్మణ్యంగారు స్వీకరించిన వస్తువులో నవ్యతవున్నది. ఛందోబంధాలు తెంచుకొని, భావనాస్వేచ్ఛను పెంచుకున్న శ్రీశ్రీగారి కవితలోని పురాణ ప్రతీకలను సంక్షిప్తంగానైనా, అందంగా అందించారు. అవతారం గేయంలోని శ్రీశ్రీ వాణికి మాతృకగా భావింపబడే తిక్కన బాణిని, మంత్రం, భావివేదముల, ఇది సమానం-ఇత్యాది పదాలలోని సంప్రదాయార్థ ప్రక్షాళనంచేసి అభ్యుదయ కవితా సామగ్రిగా

ఉపయోగించిన శ్రీశ్రీగారి మరో ప్రపంచం విదేశీయంగా స్ఫురించదని విశిష్టంగా వివరించారు. ఈ సంప్రదాయ సంస్కారం శ్రీశ్రీలో అనంతం అనే పరిమాట శ్రీశ్రీగారి అభిమానులు ఎంతవరకు సార్థిస్తారో? వాటికే పోవక వ్యాఖ్యలు యున్నవన్నీ. మొత్తంమీద సుబ్రహ్మణ్యంగారి ఆలోచనా రీతి చాల లోతైనదిగా యుంగా, ఆమోదయోగ్యంగానే వున్నది.

ఆధునికాంధ్ర కవితా స్వరూపాన్ని సమగ్ర పర్యంతం సూక్ష్మమైన రీతిలో విశ్లేషించి, రసజ్ఞులకు హాయిగా యిచ్చిన యీ రచయితలు తమ నిర్మాణాత్మక ప్రతిభను ప్రదర్శించారు. వారికి మన్నా సర్వదా కృతజ్ఞులు. ఇలాంటి విమర్శలు ఉన్నత విద్యాలయ తెలుగు శాఖలవారు కూడ వెలుగులోకి తీసుకు రావటానికి గ్రంథం అందవన్న ప్రాతిపదిక ఉపకరిస్తుందని ఆశించవచ్చు. ఇది తెలుగు సాహిత్యంలో నవీన ప్రక్రియాపాట వాలుగల పరిశోధకులకు ఆత్మవిశ్వాసాన్ని అనంతంగా అందిస్తుంది. ముద్రణ నిర్దుష్టంగా, ముచ్చటగావుంది కాని మూల్యం ఎక్కువైపోయింది. సామాన్యుని కందుబాటులోవుండే రీతిగా యిలాంటి గ్రంథాలు వుండటం అవశ్యకం.

—"సువంద్ర"

గ్రంథము: "శ్యామశాస్త్రి కీర్తనలు"

[ప్రథమ ముద్రణ: 1976—త్రివేణి ప్రెస్, మచిలీపట్టణం మూల్యం: నాలుగురూపాయలు. సంకలన పరిశోధన కర్తలు: టి. ఎస్. పార్థసారథి, భావరాజు నరసింహారావు]

1. ఈ గ్రంథమునకు "శ్యామశాస్త్రి కీర్తనలు" అని పేరు ఇవ్వబడియున్నది. శాస్త్రులవారి పేరును వారిని గురించిన, ఇదివరకు వెలువడిన అన్ని గ్రంథములలోను "శ్యామాశాస్త్రి" అనియే వ్రాయబడి యున్నది. అట్లు వ్రాసినదే వినుటకు బాగున్నది. గ్రంథకర్త తన పేరును కూడా "నరసింహరావు" అనక "నరసింహారావు" అనియే వ్రాసియున్నారుగదా.

2. ఈ గ్రంథమున ముఖ్యభాగమైన శాస్త్రులవారి కీర్తనల ముద్రణకు ముందుగా ఒక పీఠిక రూపమున ప్రత్యేకముగా 35 పుటలలో 1975లో తుమ్మలపల్లి రామలింగేశ్వరరావుగారిచే వ్రాయబడిన శ్యామాశాస్త్రులవారి జీవిత చరిత్రము ప్రచురింపబడి యున్నది.

ఈ చరిత్రపు మొదటి కొన్ని పుటలలో ఎవరో ఒక "బ్రహ్మ"చే చేయబడి కంచిలో స్థాపింపబడిన బంగారు కామాక్షి విగ్రహముతో, ఆ కాలపు చరిత్ర కలవరములకు భయపడి ఆ విగ్రహమును కాపాడుకొనుటకునూ, 1566లో శాస్త్రులవారి 7-8 తరముల పూర్వీకులు ఇతర కొన్ని కుటుంబములతోపాటు కంచినుండి వదలి సుమారు 220 సంవత్సరములకు పిమ్మట 1781లో, తుళజాజి రాజకాలమున, తంజావూరిని చేరి అక్కడనొక ప్రత్యేక దేవాలయమున ఆ విగ్రహమును స్థాపించిరని అనేక రుచికర వివరములతో శ్రీ రావుగారు తెలిపియున్నారు. ఇంతవరకు వ్రాసినది బంగారు కామాక్షమ్మ చరిత్రము మాత్రమే కదా.

శాస్త్రిగారు తిరువారూరిలో 1762లో జన్మించిరి. వారి తలిదండ్రులు తిరువారూరిలో దాదాపు 45 సంవత్సరములుండి పిమ్మట తంజావూరి చేరిరని తెలియుటచే శాస్త్రులవారి జీవిత చరిత్రము వారి పెద్దతనము తిరువారూరిలో గడిపియుండిన కాలమునుండియే నిజముగా ఆరంభమగును. శాస్త్రుల పెద్దలకు కొంతవరకు సంగీతము వచ్చుననియు, శాస్త్రుల సంగీతమును అభ్యసించుట వారికి అయిష్టము మరియు తెలియుచున్నది.

శాస్త్రులవారి జీవిత చరిత్రమునకు సంబంధమైన అన్ని విషయములను—అదియప్పయ్యగారు చాలా అభిమానముతో శాస్త్రులను "కామాక్షి" అని పిలుచుట; మహాగర్వితులైన బొబ్బిలి కేశవయ్యను, నాగపట్టణ అప్పుకుట్టిని యుద్ధమున పరాజితులుగా ఓడించుట— సవిస్తారముగాను రుచికరముగాను రావుగారు వ్రాసియుండుట ముఖ్యముగా గమనింపవలెను.

మరియు శాస్త్రులవారి సాహిత్యశైలిని రావుగారు చక్కగా వర్ణించియున్నారు. 'ఏపాటి కఠిన పదములు లేని వారి సాహిత్యములను కదలిపోక రీతి శైలిలోనని చెప్పవచ్చు. ఎక్కువ భక్తిరస పూరితములైన తమ సాహిత్యములకు శాస్త్రులు తామే ఆ భక్తిరసమును ఇంకను ఎక్కువ పరచునట్లుగా తగిన రాగరస పూరితములైన ధాతువులను రచియించిరి. అట్టి ధాతువుల ప్రాముఖ్యత చక్కగా గమనించి వర్ణింప ఆ కీర్తనలను ఏ విద్వాంసులును అంతగా పాడగలరు. కొందరు శాస్త్రుల కీర్తనల ధాతువులు చాల గడుసని చెప్పుట కలదు. అట్టి గడుసు నాలుగు కీర్తనలలో మాత్రము కొంత కనబడుచున్నవి—

అవి—

(1) ధన్యాసి రాగమున "మీనలోచని", (2) లలితరాగమున "నన్ను బ్రోవు లలిత"	ఇవి రెండును 2 అక్షర అతీత గ్రహచాపు తాళమున నున్నవి;
(3) పూర్వి కల్యాణి రాగమున "నిన్ను వినాగమరి", (4) కల్యాణి రాగమున "తల్లి నిను నెర".	ఇవి రెండును విలోమ చాపు (4+3) తాళమున నున్నవి.

3 ఈ గ్రంథమున నరసింహారావుగారు శాస్త్రులవారి రచనలలో ఇంతవరకు వారికి దొరికిన 3 స్వరజతులును, 2 తాన వర్ణములును, 38 కీర్తనలును ప్రకటించి యున్నారు. అయితే వారు గ్రంథమున మొదట యిచ్చియుండు సూచిక పట్టికలో ఒక కృతిని చేర్చక 37 కీర్తనలని మాత్రము తెలిపియున్నారు. మొత్తపు రచనలు 43 అని యుండుటకు బదులు 42 అని వ్రాసియున్నారు. పట్టికలో చేర్చక విడిచిపోయిన కృతి శంకరాభరణ రాగమునందు "దేవీమీన నేత్రి".

రావుగారికి లభించని ఇంకను రెండు రచనలున్నవి, అవి —

(1) బేగడరాగమున "సామి నిన్నే నమ్మితిరా" అని వైద్దీశ్వరన్ గుడి ముత్తు కుమారస్వామి మీద నొక కృతి. ఒక చరణము అంకితము లేక యున్నది;

(2) పరజు రాగమున కామాక్షి స్తుతిగా అరవములో "పంతలం ఎన్ని రక్షిప్పాయ్" అనియు సంస్కృతమున "కామాక్షి లోక సాక్షిణి"-రెండు సాహిత్యములును ఒకే ధాతువుననే పాడబడునవి, శాస్త్రులవారి అంకితము కలది.

శాస్త్రులవారు తమ ఇష్టదైవమైన కామాక్షి స్తుతిగా వ్రాసిన 3 స్వరజతులును, 15 కృతులును ఈ గ్రంథమున ఇవ్వబడియున్నవి. వేరు దైవముల మీద నుండునవి —

మధురమీనాక్షి 7; తంజపురి బంగారు కామాక్షి 1; తంజపురి బృహన్నాయకి 3; రాజరాజేశ్వరి 3 (1 వర్ణము, 2 కృతులు); ధర్మసంవర్ధని 2; పుదుకోట బృహదంబ 2; అఖిలాండేశ్వరి 1; నీలాయతాక్షి 1; కంచి వరదరాజ శృంగార రసస్తుతిగా తానవర్ణము 1.

గ్రంథమున ఇవ్వబడిన 38 కృతులలో 5 కృతులలో అంకిత చరణములు లేవు. బహుశ అవి దొరకలేదేమో. అవి —

(1) ధన్యాసిలో "బాలాలోచన"; (2) పున్నాగవరాళిలో "బ్రోవసమయము"; (3) అహిరిలో "మాయమ్మయని"; (4) సావేరిలో "జననీనతజన"; (5) ముఖారిలో "పాలింపవమ్మ వరద".

తోడిరాగమున "నిన్నే నమ్మినాను" అను కృతి సాహిత్యమున అంకిత చరణము మాత్రము ఇవ్వబడియున్నది. ఇంకను రెండు చరణములు గలవు. వాటిని చేర్చి యుండవలెనుగదా.

గ్రంథమున కొన్ని కృతులకు తాళములను మార్చియున్నవని యెంచెద, అవి —

(1) మూడు రచనలకు త్రిపుట తాళమని యున్నది-అవి చాపు తాళములోనివే;

(2) తోడిరాగమున "కరుణానిధి" రూపకతాళములోనిదే-తిస్రగతి అని ఏల;

(3) పరజురాగమున "త్రిలోకమాత" కృతికి సంగీత సంప్రదాయ ప్రదర్శినిలో చతుశ్ర ఏకతాళమని యున్నది. ఈ కాలమున చాపుతాళపు కృతియనియే చెప్పుచున్నారు;

(4) భైరవి రాగమున "సరిఎవరమ్మా" కృతికి ఆదితాళమే సరిపోవును. ఖండజంపతాళమనుట ఎవరి ఊహయో;

(5) ఆనందభైరవి రాగమున "హిమాచలతనయ" కృతికి చాపుతాళమని వ్రాసియున్నను దానిని ఆదితాళమున పాడుటయే నా అనుభవము.

రావుగారు ముద్రించియుండు 38 కీర్తనల సాహిత్యములలో 3 కీర్తనలు శాస్త్రులు రచించినవి కావని నా అభిప్రాయము, అవి—

(1) ముఖారి రాగమున "పాలింపవమ్మ"-శాస్త్రుల అంకితము లేని ఒక చరణము మాత్రము ఇవ్వబడియున్నది. సాహిత్యమున శాస్త్రులు ఈ కృతిని ఏ దైవముమీద పాడినారని సరిగా తెలియలేదు. సాహిత్యపు చివర "ఎంతో భక్తితో నీపద" అను పదములున్నవి. వాటి అర్థము సరిగా స్ఫురించలేదు;

(2) కేదారగౌళ రాగమున "పరాకేలనను పరిపాలింప"— ఈ కృతి ఏ దైవముమీదయని సరిగా యివ్వబడలేదు. ఒక అంకిత చరణము ఇచ్చియుండినను ఈ కృతి వేరు రెండు అంకితములు గల విధా చూచియున్నాను, అవి "కృష్ణ" అంకితమును; పిదప "శ్యామకృష్ణ" అంకితమును;

(3) జనరంజని రాగమున "నన్ను బ్రోవరాదా" అను కృతికి శాస్త్రుల అంకితముగల యొక చరణ సాహిత్యము ఇచ్చియుండినను సాహిత్యమునకును దానికిగల ధాతువునకు సరిగా పొందిక కనబడలేదు. దాని ధాతువును గమనించి యున్నాను. రాగము బహుశా పూర్ణచంద్రికగా నుండవచ్చునని తోచుచున్నది. మరియు పై రెండు కృతులలోవలెనే ఈ కృతియందును శాస్త్రిగారు స్తుతించిన దైవము యొక్కపేరు స్పష్టముగాలేదు.

4. గ్రంథమున సాహిత్యముల ముద్రణకు వెనుక కడపటి భాగమున శాస్త్రులవారు వాడిన రాగములకు లక్షణములు ఇవ్వబడి యున్నవి. వాటిలో—

(1) కన్నడ-సంగ్రహచూడామణి గ్రంథపు అనుబంధమున గల ఈ రాగపు లక్షణగీత సాహిత్యమున ఈ రాగముపేరు "కన్నడ" యని ఇవ్వబడియున్నది;

(2) లహరి-20వ మేళపు లేక 8వ మేళపు జన్యమని తలపబడిన ఈ రాగము అంతరగాంధారము అన్యస్వరముగా వచ్చు కారణమున 14వ మేళమైన వకుళాభరణ జన్యమని చెప్పట ఉచితముకాదు. ఈ రాగము చతుశ్శ్రుతి ధైవత యుక్తముగను, కాకలి నిషాదము కూడా అన్య స్వరములుగా కొన్ని సంచారములలో గలవు;

(3) లలిత-శుద్ధధైవతము మాత్రమేగల ఈ రాగము అన్ని లక్షణ గ్రంథములలోను 15వ మేళమైన మాయామాళవగౌళ ఉపాంగ జన్యముగానే తెలుపబడియున్నది. అట్లుండినను కొందరు గాయకులు పొరబాటుగా ఈ కాలమున బహుళ వివరము తెలియక ఈ రాగమును చతుశ్శ్రుతి ధైవతము గలదిగా పాడు కారణమున ఈ రాగము 17వ మేళమైన సూర్యకాంత జన్యమని యెంచవలెనా;

(4) గౌళిపంతు-15వ మేళ మాయామాళవగౌళ జన్యమైన ఈ రాగమును కొందరు నవీన గాయకులు దాని సరియైన లక్షణరూపము తెలియక శుద్ధ మధ్యమమునకు బదులు పొరబాటుగా ప్రతిమధ్యమము గలదిగా పాడుచున్నారు;

(5) 20వ మేళమైన నటభైరవి జన్యములైన ఆనంద భైరవి, ముఖారి, ఆభేరి రాగములను 22వ మేళ ఖరహరప్రియ జన్యములుగా ఇచ్చియుండుట ఏల. ఇట్లు మార్చుటవల్ల కనుక 20వ మేళమునకు జన్యముగా ఏక రాగమైన యుండుట లేదే. ఈ నటభైరవి మేళరాగము ఏ రాగరూపము లేకయున్నదనుట తెలియదే;

(6) ఆభేరి-ఈ రాగము 3 విధములుగా నున్నది.

i వెంకటమఖి ఆభేరి-దీనిలో దీక్షితులవారి కృతి "వీణాభేరి" యున్నది;

ii సంగ్రహచూడామణి ఆభేరి—

ఇవి రెండును శుద్ధధైవతము గలవి;

iii త్యాగయ్యగారి "నగుమోము గనలేని" అను కృతికి చెప్పబడు ఆభేరి చతుశ్శ్రుతి ధైవతము గలదిగా వినుచున్నాము. అయ్యగారు ఈ కృతిని పాడిన రాగమును చెప్పలేము. బహుళ అప్పాలు రంగాచార్యులు అయ్యగారి కృతులకు రాగములను వ్రాయునప్పుడు ఈ కృతికి ఆభేరి రాగమని వ్రాసియుండవచ్చును.

లక్ష్యమునందు వేరు వినియు, ఏరీతియు రీతిగౌళరాగమున నుండవలసిన "నిన్ను వినామరిగలదా" అను శాస్త్రులవారి కృతిని-నవీన కాలమున (ఈ కృతి) ఆభేరి రాగములోవినబడినను, దానిని ఆభేరి రాగమున (శుద్ధధైవతము గలదిగ) ముడి కొండాజీ వెంకటరామయ్యర్ వారు స్వరపరచి ఒక పాఠమును ఇచ్చియున్నారు. అయితే ఈ కృతిని గాయకులెవరును ఈ ఆభేరి పాఠమునపాడి నేంత వరకు వినలేము.

(7) చింతామణి-లక్షణ గ్రంథములలో 3 వేరు వేరు చింతామణి రాగములను 3 వేరు వేరు మేళకర్తల జన్యములుగా జూపబడియున్నవి. అయితే 56వ మేళమైన షణ్ముఖప్రియ జన్యముగా ఒక చింతామణియు కనబడలేదు. ఈ నూతన చింతామణి ఏ సరస్వతీదేవి కల్పనయో! శాస్త్రులవారి కాలమున ప్రచారములోలేని, వినని యెరుగని, ఈ నూతన రాగమున ఈ కృతిని రచింపలేరు. దానిని వేరొక రాగమున రచించిరో తెలియదు. నవీనమునను ఈ రాగము "చింతామణి"యను క్రొత్తపేరు గలదిగా 56వ మేళ జన్యమని Prof. సాంబమూర్తిగారి ప్రచురము నొకదానిలో జూచితి. గనుక ఈ క్రొత్తరాగము బహుళ Prof. సాంబమూర్తిగారి కల్పనగానే యుండునేమో!

5 సాహిత్యములను చక్కగాను వివరముగాను నెరుంగుటకై వాటి పాఠములను వేరువేరు బండులుగా వ్రాసి యుంచియుండిన మిక్కిలి ఉపయోగముగ నుండును. ఇది ముఖ్యమైన విషయము.

ఇట్టి సాహిత్య రచన (మాతువుల) పాఠములకు వేరు వేరుగా నెరుంగుటక్కై రచన వినుబడుగలవు. వాటి ప్రకారము యీ ప్రాచీనములను పాటముల మొదటి అక్షరములుగా రచనచేసి అను

ఉపయోగకరమైన
సరిక్రొత్త గ్రంథములు
వ్యవసాయము-పశువులు-కోళ్ల పెంపకం-అడవులు-తోట
ఇంజినీరింగ్-వైద్యము-వివిధ సాంకేతిక విషయములపై
గ్రంథములుగలవు. కేటలాగుఉచితం. ఇంగ్లీషులో వ్రాయండి
N. K. PAUL & SONS.
P. B. No. 12282, Calcutta—5

యుండునవి. మరియు ప్రాసాక్షరము. అంత్య ప్రాసాక్షరములుకూడ ఈ విషయమున అతిముఖ్యమునై తోడుపడును. సంగీత త్రిమూర్తులలో నొకరును ఉత్తమ వాగ్గేయ కారులునైన శ్యామాశాస్త్రులు ఈ రచన విధులను తమ సాహిత్యరచనలలో అతిశ్రద్ధగా అనుసరించి యుండుట విస్మయము కదా.

6. గ్రంథమునగల 3 స్వరజతులును, 2 తానవర్ణములును మాత్రము వాటి ధాతువులను స్వరసహిత నొటేషనులతో ఇవ్వబడి యున్నవి. ఈ కాలమున స్వరజతులని చెప్పబడు ఈ మూడును కృతి రచనలే యని ఎరుగవలెను. స్వరసహిత 3 స్వరజతులకును వాటి సాహిత్యములను ముందుగా ముద్రించి యుండునట్లు వాటి వెనుకగల 2 తానవర్ణములకు మాత్రము వాటి సాహిత్యములను ప్రత్యేకముగా ఇవ్వలేదు. అట్లు ఇచ్చియుండిన ముఖ్యముగా అట తాళవర్ణమున నుండు స్వరసాహిత్యములు విశదముగా తెలుసుకొనుటకు తోడ్పడి యుండునుకదా.

స్వరసహిత ఇవ్వబడిన నొటేషనుల లెక్కలలో అనేక తప్పులు కనబడుచున్నవి. మరియు ఆవర్తపు లఘు-ద్రుత అంగములను సరిగా తెలుపలేదు. మంద్రస్థాయి స్వరములను తెలుపు వాటిక్రింద వేయ వలసిన చుక్కలు కనబడలేదు.

స్వరజతులు తానవర్ణములకు వెనుక 38 కృతులకు వాటి ధాతువులను తెలుపుటకు స్వరనొటేషను రహిత సాహిత్యములు మాత్రము ఇవ్వబడియున్నవి. రాగముల ఆరోహణావరోహణములను గ్రంథము చివర ప్రత్యేకముగ ఇవ్వబడిన రాగలక్షణములను ఇవ్వబడి యున్నను వాటిమూలముగా కృతుల ధాతువులను ఎవరు తెలియలేరు, చెప్పలేరు. గాయకుడుగాని, విద్యార్థిగాని ముందుగనే ఈ కీర్తనలను నేర్చియుండి వాటికిని సాహిత్యములను మరచియుండినవారికి ఈ గ్రంథము చూచి జ్ఞప్తికి తెచ్చుకొనుటకు వీలగును. అంతే. ఈ కాలమున వాద్యకారులు కృతుల సాహిత్యమునకు కొంచె మైనను ముఖ్యతను ఇచ్చుటలేదని తెలిసినదే. వారికి ఈ గ్రంథము వల్ల ఏమియు ఉపయోగముండదుగదా.

7. గ్రంథమున ఇవ్వబడిన సాహిత్యముల ముద్రణలలో అనేక అక్షరలోపములును, అర్థమును మార్చు అక్షర భేదములును, ఉండ రాని అక్షరములను పదములును కూడా కొన్నిచోట్ల చేర్చబడియు కనబడుచున్నవి. కొన్నిచోట్ల అవశ్యమైన అక్షరములును పదములును కూడా ముద్రింపబడక విడిచిపోయి యున్నవి.

ఉదా : (1) తోడిరాగమున "కరుణానిధి" కృతిలో నొక పాదము

"మహిమాతి శయంబుల...నెంతటివాడను" అని ఉన్నది ఈ పాదము "మహిమాతిశయంబుల" గానె "నెంతటివాడను" అని యుండవలెను;

(2) మధ్యమావతి రాగమున "పాలించు కామాక్షి" కృతి యొక్క అనుపల్లవి రెండవపాదము "తాళాను...జేసేవు-" అను పాదమున "జాగు" అను పదమును చేర్చి "తాళాను జాగు జేసేవు" అని యుండవలెను.

ఇట్లు ఈ గ్రంథమునగల ముద్రణపు తప్పులను గమనించి యొక తప్పొప్పుల పట్టిక ఇచ్చియుండిన బాగుండును. అది అవశ్యము ఈ గ్రంథపు మరొక ప్రచురమునందైన తప్పులను సవరించి యుత్తు రని నా ప్రార్థన.

—శ్రీ సరస్వతి రామకృష్ణయ్య

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

BCI

KLVA 104M 134

BCQ

అమృతాంజన్ లిమిటెడ్
75 సంవత్సరాల పైగా గృహౌషధములు తయారుచేస్తున్నవారు!

- అమృతాంజనం బాధానివారిణి
  తలనొప్పి, ఒళ్ళునొప్పులు, బెణుకులు, జలుబు, దగ్గు, కండరాల నొప్పులకు.
- అమృతాంజన్ గ్రైప్ మిక్స్చర్
  పసిబిడ్డల అజీర్ణానికి పళ్ళు వచ్చేటప్పుడు కలిగే బాధలకు.
- అమృతాంజన్ డెర్మల్ ఆయింట్‌మెంట్
  తామర, తీట, గజ్జి వగైరాలకు.
- అమృతాంజన్ ఇన్‌హేలర్
  జలుబుచేసి ముక్కుదిబ్బడ, తుమ్ములు వగైరాలకు.
- అనోలియమ్-కోల్డ్ రబ్
  దగ్గు జలుబులను పారద్రోలే అమోఘమైన ఒక కొత్త శక్తి.
- శాలోఫెన్ -బాధానివారిణి మాత్రలు
  తలనొప్పి, ఫ్లూ, ఒళ్ళు నొప్పులకు.

...ఇండియాలోను, ఇతర దేశాలలోను పేరు పొందినవి.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు-4

FDS/AM-1759 TEL

మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA104M134
పుస్తకం పేరు	భారతి
తారీఖు	07 February 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	89
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	[illegible]
లేని పేజీలు	NO
తయారు చేసినది	gureshaya
పేజీలు విడదీసినది	navya
స్కాన్ చేసినది	naveena
పరీక్ష చేసినది	HEMA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good